సూర్య 18 వ వసంతంలోకి ...

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com

శనివారం | 22 ఫిబ్రవరి 2025 | హైదరాబాద్

సంపుటి 18 | సంచిక 122

| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...




APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్

నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్

కరెంట్ అఫైర్స్

నమూనా ప్రశ్నాపత్రాలు

విద్యా ఉద్యోగ సమాచారం

'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.


అనుగ్రహం

శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయణం - హేమంత ఋతువు, మాఘమాసం బ.నవమి ఉ.9.38, జ్యేష్ఠ మ.2.30, వర్జ్యం రా.10.55 నుంచి 12.36 వరకు
రాహుకాలం ఉ.9.00 నుంచి 10.30 వరకు దుర్ముహూర్తం ఉ.6.35 నుంచి 8.05 వరకు

## నష్టాల్లో స్టాక్ మార్కెట్‌లు



5 లో

● భారీగా పతనమైన ఆటో స్టాక్స్ ● 424 పాయింట్లు నష్టపోయిన సెన్సెక్స్ ● 117 పాయింట్లు కోల్పోయిన నిఫ్టీ ● 6 శాతానికి పైగా నష్టపోయిన మహీంద్రా అండ్ మహీంద్రా షేర్లు

## భారత ప్రధాని నాకు పెద్దన్న



● ప్రపంచంలోనే గొప్ప నేత మోడీ ● నరేంద్ర మోడీ నుంచి నాయకత్వ పాఠాలు నేర్చుకునే అవకాశం దొరికింది ● 'సోల్' లీడర్షిప్ కాన్క్లేవ్‌లో భూటాన్ ప్రధాని షెరింగ్ తోబ్గే

వివరాలు-6లో

## ఇకపై మన భారతావని
# గ్లోబల్ పవర్‌హౌస్

● వికసిత భారత్' మిషన్‌లో మరో ముందడుగు సోల్ ● దేశ సామాజిక జీవితానికి ఆత్మగా మార్చబోతున్న సోల్ ● గొప్ప లక్ష్యాలు సాధించడానికి ఇలాంటి సంస్థలు కావాలి ● ప్రతి రంగంలో ఈ వేగాన్ని అందుకనేంత వేగవంతం ● సోల్ నాయకత్వ సదస్సును ప్రారంభించిన ప్రధాని నరేంద్ర మోడీ



6 లో


సోల్ నాయకత్వ సదస్సు తొలి ఎడిషన్‌ను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఢిల్లీలో ప్రారంభించారు. ఈ సంస్థ భారత దేశ సామాజిక జీవితానికి ఆత్మగా మారుతుంది అని మోదీ అన్నారు. ఢిల్లీలోని భారత మండపంలో ఈ కార్యక్రమాన్ని మోదీ ప్రారంభించారు. సోల్.. అంటే.. స్కూల్ ఆఫ్ అల్టిమేట్ లీడర్‌షిప్ అని అర్థం. దీన్ని భారత దేశ సామాజిక జీవితానికి ఆత్మగా మార్చాలని ప్రధాని మోదీ కలలు కంటున్నారు.ఈ కార్యక్రమంలో మాట్లాడిన మోదీ.. కొన్ని వేడుకలు మన హృదయానికి దగ్గరగా ఉంటాయి. ఇవాల్టి కార్యక్రమం అలాంటి వాటిలో ఒకటి. దేశాన్ని నిర్మించడానికి.. పౌరులు మరింత బెటర్‌గా అభివృద్ధి చెందడం అత్యవసరం. ఏవైనా గొప్ప లక్ష్యాలు సాధించడానికీ, విస్తారంగాచెయ్యడానికీ, ఇలాంటి సంస్థను తప్పని సరిగా ఏర్పాటు చేసుకోవాలి అని అన్నారు.

## ఎల్‌ఆర్‌ఎస్ పేరుతో దోపిడీకి స్కెచ్

● ఉచితంగా ఎల్‌ఆర్‌ఎస్ చేస్తామని డబ్బులు వసూలు చేస్తారా? ● కేంద్ర బడ్జెట్ పై దమ్ముంటే బహిరంగ చర్చకు రండి ● కాంగ్రెస్ నమ్మక ద్రోహానికి, బీజేపీ పోరాటాలకు మధ్య జరుగుతున్న ఎన్నికలివి ● రాష్ట్ర ప్రభుత్వంపై నిప్పులు చెరిగిన కేంద్ర మంత్రి బండి సంజయ్



3 లో



3 లో

## మా హయాంలో మహిళలు
# కోటీశ్వరులే

● ఆర్థికాభివృద్ధే మహిళా సమాఖ్య లక్ష్యం ● పాఠశాలలపై ప్రత్యేక దృష్టి ● పట్టణ గ్రామీణ అనే తేడా లేకుండా నిధులు కేటా ఇస్తాం ● సీఎం రేవంత్ రెడ్డి హామీ

ఆర్థికాభివృద్ధే మహిళా సమాఖ్య లక్ష్యమని సీఎం రేవంతడ్డి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి మహిళల అభివృద్ధికి ఎలాంటి సహకారం కావాలన్నా అందించడానికి సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. అన్నిరంగాల్లో మహిళలను ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంతడ్డి అన్నారు. నారాయణపేటలో ఇవాళ(శుక్రవారం) మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో పెట్రోల్ బంక్ను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీడియాతో మాట్లాడారు.

## ఇలా అయితే హైడ్రా రద్దు




7 లో



సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్


## మిర్చి ధరలు, రైతుల కష్టాలపై
# సీఎం బాబు ఫోకస్

● నేడు మిర్చి యార్డ్ అధికారులు, ట్రేడర్స్‌తో సీఎం ప్రత్యేక సమావేశం ● టమాటాను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని నిర్ణయం ● రాష్ట్రవ్యాప్తంగా రైతు బజార్లలో నేరుగా విక్రయించాలని అధికారులకు అచ్చెన్న ఆదేశం ● ధరల పతనంపై ప్రభుత్వం తక్షణ చర్యలు

మిర్చి ధరలు పడిపోవడంతో రైతులు గగ్గోలు పెడుతున్నారు.. ఇక, పాలక, ప్రతిపక్ష నేతల ఎంట్రీతో.. మిర్చి ధరలకు రాజకీయరంగు పులిమినట్టు అయ్యింది.. ఇప్పటికే మిర్చి రైతుల దుస్థితిని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.. రేపు మిర్చి యార్డ్ అధికారులతో, ట్రేడర్స్ తో ప్రత్యేకంగా సమావేశం కానున్నారు.. ఈ ఏడాది మిర్చి ధరల పతనంతో తీసుకోవాల్సిన చర్యలపై సమావేశం నిర్వహించనుంది.



2 లో

## జగన్ హయాంలో పంచాయితీరాజ్ నిర్వీర్యం



● వైసీపీ నేతలు పంచాయతీరాజ్ నిధులను పక్కదారి పట్టించారు ● అద్దంకి నియోజకవర్గం వైదెనలో రూ.50 లక్షలతో ముస్లిం కళ్యాణ మండపం ● రాజకీయాలకు అతీతంగా వైసీపీ సర్పంచ్‌ల గ్రామాలకూ నిధులు ● ఆంధ్రప్రదేశ్ గ్రామాలను పట్టణాలకు ధీటుగా అభివృద్ధి చేస్తాం ● రూ.20 లక్షలతో సీసీ రోడ్లు, డ్రైనేజ్ కాలువలు ప్రారంభం ● విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్

వివరాలు-7లో

## ఏపీని కేంద్రం
# ఆదుకుంటుంది
## కేంద్రమంత్రి హరదీప్ సింగ్ పూరి



3 లో

ప్రధానమంత్రి నరేంద్రమోదీ సారధ్యంలో భారతదేశ వైభవం విశ్వవ్యాప్తం అయ్యిందని కేంద్ర పెట్రోలియం, సహజ వాయువు శాఖ మంత్రి హరదీప్ సింగ్ పూరి వ్యాఖ్యానించారు. ప్రపంచ దేశాలు ఇప్పుడు భారతదేశం వైపు చూస్తున్నాయని అన్నారు. దేశ ప్రజల కోసం పలు సంక్షేమ పథకాలతో పాటు, ఉచితంగా బియ్యం ఇస్తున్నామని తెలిపారు. ఇవాళ(శుక్రవారం) విజయవాడలో కేంద్రమంత్రి హరదీప్ సింగ్ పూరి పర్యటించారు. ఈ సందర్భంగా మీడియాతో హరదీప్ సింగ్ పూరి మాట్లాడారు. ఏపీని అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు కేంద్ర ప్రభుత్వం సహకారం అందిస్తుందని చెప్పారు. ఇరిగేషన్ ప్రాజెక్టులు, రాజధాని, పోర్టుల నిర్మాణం కోసం నిధులు కేటాయించిందని గుర్తుచేశారు. ఏపీకి డైనమిక్ సీఎం చంద్రబాబు ఉన్నారని ఉద్ఘాటించారు.

## అంతా ఇంతే!




బట్టలిప్పిస్తాడనే భయం సార్ లేదంటే రక్షణకు వెళ్లేవాడిని

## ఏపీ హోమ్‌మంత్రితో
# డీజీపీ భేటీ



2 లో

● మహిళల రక్షణకు స్పెషల్ వింగ్, ప్రత్యేక యాప్ ఏర్పాటు చేయాలని ఆదేశం ● మహిళలు, చిన్నారులపై జరిగే నేరాల్లో కఠిన వైఖరి అవలంబించాలని ఆదేశం ● బడ్జెట్ కేటాయింపుల అంచనాపై సమీక్ష

## చట్టసభలలో బీసీలకు
# రిజర్వేషన్లు 50%

● ఓబీసీలకు కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలి ● మార్చ్ 12, 13 తేదీల్లో చలో ఢిల్లీ ● బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య



7 లో

## ఎన్టీఆర్ వైద్య సేవ స్థానంలో ఇన్సూరెన్స్

● ఒక్కో కుటుంబానికి రూ.25 లక్షల వరకు వైద్య సేవలు ● ఆరు గంటల్లోనే చికిత్సకు అనుమతిచ్చేలా ఏర్పాట్లు ● అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో స్పెషాలిటీ ఆస్పత్రులు ● పీపీపీ పద్ధతిలో మెడికల్ కాలేజీల నిర్వహణ ● కసరత్తు చేస్తున్న కూటమి సర్కార్ : సత్యకుమార్

7 లో

## మన నేతన్నకు
# భరోసా



2 లో

● ఆప్కో, కోఆప్టెక్స్ మధ్య కుదిరిన ఒప్పందం ● ఏపీ, తమిళనాడు మంత్రులు సవిత, గాంధీ సమక్షంలో ఎంవోయూ ● ఒప్పంద పత్రాలు మార్చుకున్న ఎండీలు ● పెరిగిన మార్కెట్‌తో ఏపీ చేనేత కార్మికులకు మేలు



# ఆలపాటి రాజాను అత్యధిక మెజారిటీతో గెలిపించాలి

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : కృష్ణా గుంటూరు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించి చరిత్ర సృష్టించాలని పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే యలమంచిలి సత్యనారాయణ (సుజనా చౌదరి) పిలుపునిచ్చారు. ఆలపాటి విజయాన్ని కాంక్షిస్తూ వన్ టౌన్ లోని పొట్టి శ్రీరాములు ఇంజనీరింగ్ కళాశాల ఆవరణలో శుక్రవారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే సుజనా చౌదరి పాల్గొని మాట్లాడుతూ సేవా గుణం, సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న వ్యక్తి ఆలపాటి అని అన్నారు. ఆయనను శాసన మండలికి పంపిస్తే ఉపాధ్యాయుల, ఉద్యోగ సంఘాలు, పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని తెలిపారు. సార్వత్రిక ఎన్నికల్లో తనను ఆశీర్వదించినట్లే ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రులు ఆలపాటికి మద్దతుగా నిలిచి అఖండ విజయం చేకూర్చాలని కోరారు. ఎమ్మెల్యేగా గెలిచిన నాటి నుంచి పశ్చిమలోని మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయంగా నిరంతరం కృషి చేస్తున్నామన్నారు. ఎవరికి ఏ సమస్య వచ్చినా ఎమ్మెల్యే కార్యాలయం నిరంతరం అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ తనను శాసన మండలికి పంపిస్తే ఉపాధ్యాయులు, ప్రైవేటు ఉపాధ్యాయులు, పట్టభద్రుల పరిష్కారానికి పనిచేస్తానన్నారు. మొదటి ప్రాధాన్యత ఓటు వేసి తన గెలుపుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కూటమి నేతలు టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహ కార్యదర్శి ఎమ్ ఎస్ బెగ్, పైలా సోమి నాయుడు, కె బీ ఎన్ కళాశాల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ నారాయణ రావు, సెక్రటరీ శ్రీనివాస్, పొట్టి శ్రీరాములు కళాశాల ప్రిన్సిపల్ శరవణ కుమార్, సెక్రటరీ అమర్ సుధీర్, ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షులు కొత్తపల్లి సుబ్బారాయుడు అధ్యాపకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మిర్చి ధరలు, రైతుల కష్టాలపై

# సీఎం బాబు ఫోకస్

- నేడు మిర్చి యార్డ్ అధికారులు, ట్రేడర్స్‌తో సిఎం ప్రత్యేక సమావేశం
- టమాటాను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని నిర్ణయం
- రాష్ట్రవ్యాప్తంగా రైతు బజార్లలో నేరుగా విక్రయించాలని అధికారులకు అచ్చెన్న ఆదేశం
- ధరల పతనంపై ప్రభుత్వం తక్షణ చర్యలు



అమరావతి: మిర్చి ధరలు పడిపోవడంతో రైతులు గగ్గోలు పెడుతున్నారు.. ఇక, పాలక, ప్రతిపక్ష నేతల ఎంట్రీతో.. మిర్చి ధరలకు రాజకీయరంగు పులిమినట్టు అయ్యింది.. ఇప్పటికే మిర్చి రైతుల దుస్థితిని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.. రేపు మిర్చి యార్డ్ అధికారులతో, ట్రేడర్స్ తో ప్రత్యేకంగా సమావేశం కానున్నారు.. ఈ ఏడాది మిర్చి ధరల పతనంతో తీసుకోవాల్సిన చర్యలపై సమావేశం నిర్వహించనుంది రాష్ట్ర ప్రభుత్వం ఐదు లక్షల ఎకరాల్లో ఈ ఏడాది మిర్చి సాగైనట్టు అంచనాలు ఉండగా.. 12 లక్షల మెట్రిక్ టన్నుల్లో.. ఇప్పటికే నాలుగు లక్షల మెట్రిక్ టన్నులను వ్యాపార వర్గాలు కొనుగోలు చేశాయి.. ఇక, మిగిలిన 8 లక్షల మెట్రిక్ టన్నుల మిర్చి పంటకు గిట్టుబాటు ధర కల్పించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోనుంది.. ఎప్పుడూ లేనంతగా రేట్లు పడిపోవడం.. దీనిపై రాజకీయంగా విమర్శలు.. రైతుల నుంచి విజ్ఞప్తులు వస్తున్న తరుణంలో రంగంలోకి దిగింది ఏపీ ప్రభుత్వం.. రేపు వ్యాపారులు, మార్కెట్ కమిటీ ప్రతినిధులతో మాట్లాడి ధరల పతనానికి కారణాలను తెలుసుకోనుంది సర్కార్.. అయితే, రాష్ట్ర ప్రభుత్వం తీసుకోనున్న నిర్ణయాలపై మిర్చి రైతుల్లో సర్వత్ర ఉత్కంఠ నెలకొంది. మరోవైపు టమాటా ధరల పతనంపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వర్రీ అవుతోంది. రైతులు పూర్తి స్థాయిలో నష్టపోకుండా చర్యలు ప్రారంభించింది. మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో టమాటా కొనుగోళ్లకు ఆదేశాలు జారీ చేసింది. రాష్ట్రంలో టమాటా ధరల పతనంపై ప్రభుత్వం తక్షణ చర్యలకు ఉపక్రమించింది. రాష్ట్రంలో టమాటాను రైతుల నుంచి ప్రభుత్వమే మార్కెటింగ్ శాఖ ద్వారా కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకున్నట్లు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. ఈ నేపథ్యంలో గురువారం సాయంత్రం మంత్రి అచ్చెన్నాయుడు మార్కెటింగ్ డైరెక్టర్ విజయ సునీత, సంబంధిత జిల్లాల జాయింట్ కలెక్టర్లతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. టమాటా రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా మార్కెటింగ్ శాఖ.. ఫిబ్రవరి 21 నుంచి రైతుల దగ్గర టమాటలను కొనుగోలు చేయనుంది. రాష్ట్రవ్యాప్తంగా రైతు బజార్లలో నేరుగా విక్రయించాలని, పొరుగు రాష్ట్రాలకు అవసరం మేరకు ఎగుమతి చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వంలో పథకాలు సద్వినియోగం చేసుకోవాలని, అందులో భాగంగా కేంద్ర ప్రభుత్వం అందించే రవాణా సబ్సిడీ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆయా జిల్లాల మార్కెటింగ్ అధికారులు, జిల్లా జాయింట్ కలెక్టర్లు, రైతు బజార్ల అధికారులు, ఉద్యాన శాఖ అధికారులు సమన్వయంతో ప్రత్యేకంగా కృషి చేయాలని ఆదేశించారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా సాగు దశ నుంచి మార్కెటింగ్ దశ వరకు ప్రభుత్వం పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని వెల్లడించారు. టమాటా కొనుగోళ్లకు అధికారులు తక్షణమే చర్యలు ప్రారంభించాలని, పరిస్థితి తనకు నేరుగా ఎప్పటికప్పుడు తెలియచేయాలని మంత్రి ఆదేశించారు.

# డీజీపీ, పోలీస్ ఉన్నతాధికారులతో హోమ్‌మంత్రి అనిత సమీక్ష

- మహిళల రక్షణకు స్పెషల్ వింగ్, ప్రత్యేక యాప్ ఏర్పాటు చేయాలని ఆదేశం
- హెల్ప్ డెస్కుల బలోపేతం, మౌలిక వసతులపై చర్చ
- మహిళలు, చిన్నారులపై జరిగే నేరాల్లో కఠిన వైఖరి అవలంబించాలని ఆదేశం
- పోలీస్ శాఖలో బడ్జెట్ కేటాయింపులు, ప్రతిపాదనలపై చర్చ
- మహిళల రక్షణ, బడ్జెట్ కేటాయింపుల అంచనాపై సమీక్ష



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : మహిళల రక్షణ విషయంలో పోలీసులు కఠిన వైఖరి అవలంబించాలని హోంమంత్రి అనిత ఆదేశించారు. రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, ఇతర పోలీస్ ఉన్నతాధికారులతో హోంమంత్రి సమీక్ష నిర్వహించారు. మహిళల రక్షణ విషయంలో కూటమి ప్రభుత్వం స్పష్టమైన వైఖరి కలిగి ఉందని.. విద్య, సాధికారత, భద్రత విషయంలో రాజీ ఉండదన్నారు. మహిళల రక్షణ కోసం హెల్ప్ డెస్కుల ఏర్పాటు, అవసరమైన సిబ్బంది ఏర్పాటుపై చర్చించారు. 'సురక్ష' పేరుతో ప్రత్యేక యాప్ రూపకల్పనపై కీలక సూచనలు ఇచ్చారు. మహిళల రక్షణ కోసం స్పెషల్ వింగ్ ఏర్పాటు చేసి.. అవసరమైన సిబ్బంది ఏర్పాటు, వారికి ట్రైనింగ్ ఇవ్వాలని ఆదేశించారు. యాప్ రూపకల్పన మహిళా దినోత్సవమైన మార్చి 8 నాటికి పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మహిళలు, చిన్నారుల రక్షణ కోసం అందరూ కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. పోక్సో కేసుల్లో నిందితులకు త్వరితగతిన శిక్షలు పడేలా ఛార్జ్ షీట్ లు పకడ్బందీగా తయారు చేయాలని సూచించారు. ప్రతి జిల్లాలో సురక్ష టీమ్ లు పెంచి 24 గంటలు నిఘా పెట్టాలని ఆదేశించారు. 112, 181, 1098 వంటి హెల్ప్ లైన్లపై ప్రజల్లో అవగాహన పెంచేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ తో ప్రజలకు దగ్గరై.. నేరాలు తగ్గించాలని ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా నేరాలు జరిగే ఆస్కారమున్న ప్రతి ప్రాంతంలో సీసీ కెమెరాలు ఏర్పాటు, నిఘా పెంపు వంటి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అదే సమయంలో టెక్నాలజీని ఉపయోగించుకొని డ్రోన్ల వినియోగం కూడా పెంచాలన్నారు. సోషల్ మీడియాలో అసభ్య పదజాలంతో మహిళలను దూషిస్తే కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. దానిపై యువతో అవగాహన పెంచే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మహిళల రక్షణ కోసం పోలీస్ కాల్ సెంటర్ ఏర్పాటు చేసి 24 గంటలు డీఎస్పీ స్థాయి అధికారులు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. వీటితోపాటు మార్చి 8న మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని వారోత్సవాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. మార్చి 1 నుంచి 7వ తేదీ వరకు వివిధ కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని సూచించారు.

# మన నేతన్నకు భరోసా

- ఆప్కో, కోఆప్టెక్స్ మధ్య కుదిరిన ఒప్పందం
- ఏపీ, తమిళనాడు మంత్రులు సవిత, గాంధీ సమక్షంలో ఎంవోయూ
- ఒప్పంద పత్రాలు మార్చుకున్న ఎండీలు
- ఆప్కో, కోఆప్టెక్ట్ షోరూమ్‌లో ఇరు రాష్ట్రాల చేనేత వస్త్రాల విక్రయాలు
- పెరిగిన మార్కెట్‌తో ఏపీ చేనేత కార్మికులకు మేలు
- ఉత్పత్తులను ఎప్పటికప్పుడు విక్రయించుకునే అవకాశం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రంలోని చేనేత కార్మికులకు 365 రోజులు పని కల్పించే లక్ష్యంలో భాగంగా మరో కీలక ముందడుగు పడింది. ఆంధ్రప్రదేశ్, తమిళనాడుకు చెందిన ఆప్కో, కో ఆప్టెక్స్ ఏజెన్సీలు తమ షోరూమ్ ల్లో రెండు రాష్ట్రాల చేనేత వస్త్రాలు విక్రయించుకునేలా ఒప్పందం కుదురింది. ఈ ఏడాది రూ.9.20 కోట్ల మేర వస్త్రాలు విక్రయాలు చేయాలని ఆప్కో, కో ఆప్టెక్స్ నిర్ణయించాయి. ఈ మేరకు విజయవాడలోని ఓ ప్రైవేటు హోటల్ లో శుక్రవారం జరిగిన బయ్యర్, సెల్లార్ మీట్ లో రెండు రాష్ట్రాల చేనేత, జౌళి శాఖల మంత్రులు ఎస్.సవిత, ఆర్.గాంధీ సమక్షంలో ఆప్కో, కో ఆప్టెక్స్ మధ్య ఒప్పందం కుదుర్చుకున్నాయి. రాష్ట్రంలోని చేనేత కార్మికుల ఆర్థికాభివృద్ధితో పాటు చేనేత ఉత్పత్తులకు విస్తృతమైన మార్కెట్ సదుపాయం కల్పించడానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోంది. దీనిలో భాగంగా ఇప్పటికే రాష్ట్ర, జాతీయ స్థాయిలో వివిధ నగరాల్లో ఆప్కో ఆధ్వర్యంలో చేనేత ఎక్స్ పోలు, ఎగ్జిబిషన్లు నిర్వహిస్తూ వస్తోంది. చేనేత కార్మికులకు నేటి తరం అభిరుచులకు అనుగుణంగా డిజైన్లు, దుస్తుల తయారీపై శిక్షణ ఇస్తూ, తయారైన చేనేత వస్త్రాలకు మరింత మార్కెట్ సదుపాయం కల్పించాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతోంది. ఈ నేపథ్యంలో ఇతర రాష్ట్రాల చేనేత సంస్థలతో కూడా ఒప్పందాలు కుదుర్చుకోవాలని నిర్ణయించింది.

కో ఆప్టెక్స్ తో ఆప్కో ఒప్పందం : రాష్ట్రంలోని చేనేత వస్త్రాలకు మార్కెట్ విస్తరణలో భాగంగా తమిళనాడుకు చెందిన కో ఆప్టెక్స్ తో ఆప్కో ఒప్పందం చేసుకుంది. ఏపీ, తమిళనాడుకు చెందిన చేనేత,జౌళిశాఖ మంత్రులు సవిత, గాంధీ సమక్షంలో ఆప్కో ఎండీ పావనమూర్తి, కో ఆప్టెక్స్ ఎండీ దీపక్ జాకబ్ ఒప్పంద పత్రాలను పరస్పరం మార్చుకున్నారు. ఇరు రాష్ట్రాలకు చేనేత సంస్థలు రూ.9.20 కోట్ల మేర ఒప్పందాలు చేసుకున్నాయి. ఈ ఒప్పందంతో తమిళనాడుకు చెందిన చేనేత వస్త్రాలను ఆప్కో సహా ఇతర వ్యాపార సంస్థల్లో విక్రయిస్తారు. ఏపీకి చెందిన చేనేత వస్త్రాలను కో ఆప్టెక్స్ షోరూమ్ లతో పాటు తమిళనాడు వ్యాప్తంగా ఉన్న పలు వస్త్ర దుకాణాల్లో విక్రయించనున్నారు. కో ఆప్టెక్స్, ఆప్కో మధ్య రూ.20 లక్షలు, ట్రిచీ, మదురై, తిరుచెన్ గోడ్ సర్కిల్, అరబిందో టైక్స్ టైల్స్ మధ్య రూ.1.25కోట్లు, సాలెమ్ సర్కిల్, శ్రీ సుదర్శన్ సిల్క్ మధ్య రూ.కోటి, ఈరోడ్ సర్కిల్, బళభద్ర నర్సింహామూర్తి సంస్థ మధ్య రూ.50 లక్షల మేర ఒప్పందం కుదిరాయి. వాటితో మరిన్ని ఏపీ, తమిళనాడుకు చెందిన సంస్థల మధ్య ఒప్పందాలు కుదిరియి. త్వరలో మిగిలిన రాష్ట్రాలకు చెందిన చేనేత సంస్థలతోనూ ఒప్పందం చేసుకోడానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.

**చేనేత కార్మికులకు ఎంతో లబ్ధి...**


ఆప్కో, కో ఆప్టెక్స్ ఒప్పందంతో ఏపీకి చెందిన చేనేత కార్మికులకు ఎంతో లబ్ధి కలుగనుంది. నేతన్నల దగ్గర తయారవుతున్న ఉత్పత్తులకు మార్కెటింగ్ సదుపాయం లభిస్తోంది. కో ఆప్టెక్స్ కు చెందిన చేనేత వస్త్రాలు డబుల్ క్లాత్ బెడ్‌షీట్‌లు (కింగ్ సైజు), టర్కీ టవల్స్ (బ్లీచ్డ్ మరియు డైడ్), డోర్‌మ్యాట్‌లు, ఆరని సిల్క్ చీరలు, పళని టై, డై చీరలను ఆప్కో షో రూమ్ ల్లో విక్రయిస్తారు. ఏపీకి చెందిన మంగళగిరి కాటన్, జరీ చీరలు, రాజమండ్ర కాటన్ చీరలు, బందర్ కాటన్ చీరలు, వెంకటగిరి కాటన్ చీరలు, మాధవరం కాటన్ చీరలు, సిల్క్ చీరతో పాటు ఇతర చేనేత వస్త్రాలను కో ఆప్టెక్స్ షోరూమ్ ల్లో విక్రయిస్తారు. ఏపీతో పాటు తమిళనాడు, ఇతర రాష్ట్రాల్లో ఉన్న కో ఆప్టెక్స్ షో రూమ్ లో రాష్ట్రానికి చేనేత వస్త్రాలను విక్రయించుకునే సౌలభ్యం కలుగుతుంది. దీనివల్ల ఉత్పత్తవుతున్న సరకును ఎప్పటికప్పుడు అమ్మకం కావడం వల్ల నేతన్నలకు ఆర్థికంగా ఎంతో లబ్ధి కలుగుతుంది. చేనేతలకు 365 రోజుల పాటు పని కల్పించాలన్న లక్ష్యంగా కూడా నెరవేరబోతోంది.

**తమిళనాడు బయ్యర్-సెల్లార్ మీట్ ను ప్రారంభించిన మంత్రి సవిత**

విజయవాడలోని ఓ ప్రైవేటు హోటల్ లో తమిళనాడు ప్రభుత్వం నిర్వహించిన బయ్యర్, సెల్లార్ మీట్ ను మంత్రి సవిత ప్రారంభించారు. ఈ సందర్భంగా హోటల్ లో తమిళనాడు ప్రభుత్వం కో ఆప్టెక్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను ఆ రాష్ట్ర మంత్రి ఆర్.గాంధీతో కలిసి పరిశీలించారు. చీరలు, ఇతర చేనేత వస్త్రాలను నాణ్యతను, ధరలను మంత్రి సవిత అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తమిళనాడుకు చెందిన చేనేత, జౌళి శాఖ కార్యదర్శి వి.అమృతవల్లి, డైరెక్టర్ మేఘాశ్వేరి రవికుమార్, ఏపీ చేనేత, జౌళిశాఖ కమిషనర్ రేఖారాణి, ఇతర అధికారులు, చేనేత సొసైటీలు, పలు వాణిజ్య సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఏపీనీ అన్ని విధాలుగా కేంద్రం ఆదుకుంటుంది

## కేంద్రమంత్రి హరదీప్ సింగ్ పూరి



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ప్రధానమంత్రి నరేంద్రమోదీ సారథ్యంలో భారతదేశ వైభవం విశ్వవ్యాప్తం అయ్యిందని కేంద్ర పెట్రోలియం, సహజ వాయువు శాఖ మంత్రి హరదీప్ సింగ్ పూరి వ్యాఖ్యానించారు. ప్రపంచ దేశాలు ఇప్పుడు భారతదేశం వైపు చూస్తున్నాయని అన్నారు. దేశ ప్రజల కోసం పలు సంక్షేమ పథకాలతో పాటు, ఉచితంగా బియ్యం ఇస్తున్నామని తెలిపారు. ఇవాళ(శుక్రవారం) విజయవాడలో కేంద్రమంత్రి హరదీప్ సింగ్ పూరి పర్యటించారు. ఈ సందర్భంగా మీడియాతో హరదీప్ సింగ్ పూరి మాట్లాడారు. ఏపీని అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు కేంద్ర ప్రభుత్వం సహకారం అందిస్తుందని చెప్పారు. ఇరిగేషన్ ప్రాజెక్టులు, రాజధాని, పోర్టుల నిర్మాణం కోసం నిధులు కేటాయించిందని గుర్తుచేశారు. ఏపీకి డైనమిక్ సీఎం చంద్రబాబు ఉన్నారని ఉద్ఘాటించారు. ఆయన దూరదృష్టి, ముందుచూపుతో ఏపీని అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు.

**ఇండస్ట్రీయల్ కారిడార్లు..**

ఢిల్లీలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌లను కలిశానని చెప్పారు. రాష్ట్ర ప్రజల క్షేమం, అభివృద్ధి కోసం వారు ఎంతో కష్ట పడుతున్నారని తెలిపారు. కేంద్ర మంత్రులను కలిసి అనేక ప్రాజెక్టులకు ఆమోదం ఇవ్వాలని కోరుతున్నారని అన్నారు. ఏపీ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అన్ని విధాలా సహకారం అందిస్తుందని తెలిపారు. టూరిజం టెంపుల్ ద్వారా ప్రజలకు ఆధ్యాత్మికం, ఆహ్లాదం కల్పిస్తామని చెప్పుకొచ్చారు. ప్రధానమంత్రి మోదీ ఆంధ్రప్రదేశ్‌లోని ఏయిమ్స్ మంగళగిరిని జాతికి అంకితం చేశారని అన్నారు. స్మార్ట్ సిటీస్ మిషన్ కింద అమరావతి, కాకినాడ, తిరుపతి, విశాఖపట్నం నగరాలను ఎంపిక చేశారని చెప్పారు. ఇండస్ట్రీయల్ కారిడార్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ కింద 3 ఇండస్ట్రీయల్ కారిడార్లను అభివృద్ధి చేస్తున్నారన్నారు. పోలవరం నీటిపారుదల ప్రాజెక్టుకు నిధులు సమకూర్చి, త్వరితగతిన పూర్తి చేస్తామని తెలిపారు. దేశవ్యాప్తంగా పౌర/రక్షణ రంగంలో 85 కొత్త కేంద్రీయ విద్యాలయాల్లో 8 ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నాయని చెప్పుకొచ్చారు. తిరుపతి, విజయవాడలోని విమానాశ్రయాలను అంతర్జాతీయ విమానాశ్రయాలుగా అభివృద్ధి చేస్తున్నామని ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్‌లో 4,741 కి.మీ.కు పైగా జాతీయ రహదారులు నిర్మాణం చేశామన్నారు. భారతమాల ప్రాజెక్ట్ కింద 5 గ్రీన్ ఫీల్డ్ కారిడార్లు నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. భారతామాల పరియోజన దశ -1 కింద ఆంధ్రప్రదేశ్‌లో 2,525 కి.మీ. జాతీయ రహదారి కారిడార్ల అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. ఏపీలో రూ. 14,000 కోట్ల విలువైన బెంగళూరు - కడప - విజయవాడ ఎక్స్ ప్రెస్ హైవేలకు 14 ప్యాకేజీలకు శంకుస్థాపన చేశారని గుర్తుచేశారు.

**ఏపీలో వందశాతం విద్యుదీకరణ**

2009-2014 నుంచి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రెండు రాష్ట్రాలకు రూ.886 కోట్లు కేటాయించినట్లు స్పష్టం చేశారు. 2024-25లో ఆంధ్రప్రదేశ్‌కు 11రెట్లు అదనంగా రూ.9,417 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. ఎర్రుపాలెం- అమరావతి మీదుగా నంబూరు మధ్య 57 కి.మీ.ల కొత్త లైన్ నిర్మాణం 5 సంవత్సరాల్లో పూర్తి అవుతుందని అన్నారు. ఆంధ్రప్రదేశ్ వందశాతం విద్యుదీకరణ చేయబడిందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో 6 వందే భారత్ రైళ్లు నడుస్తున్నాయన్నారు. అంతర్జాతీయ ధరలను బట్టి చమురు ధరలు ఉంటాయని తెలిపారు. అవకాశం ఉన్నంతవరకు తగ్గించాలనే తమ భావన కూడా ఉందన్నారు. గత మూడేళ్లలో పెట్రోల్, డీజిల్ ధరలు అదుపులో ఉన్నాయని.. తగ్గించామని తెలిపారు. ఉజ్వల కింద గ్యాస్ సిలిండర్‌లను ఉచితంగా ఇస్తున్నామని చెప్పారు. గ్యాస్ పైపు లైన్ వేసేందుకు కోట్ల రూపాయలు కేటాయించామని కేంద్రమంత్రి హరదీప్ సింగ్ పూరి పేర్కొన్నారు. భారత పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్‌సింగ్ పూరీని ఆంధ్రప్రదేశ్ ఫెడరేషన్ ఆఫ్ పెట్రోలియం ట్రేడర్స్ () ప్రతినిధులు ఈరోజు కలిశారు. లీగల్ మెట్రాలజీ సమ్మతి డీలర్ మార్జిన్ ఆందోళనలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ఫెడరేషన్ ఆఫ్ పెట్రోలియం ట్రేడర్స్ ప్రతినిధులు మీడియాతో మాట్లాడారు. లీగల్ మెట్రాలజీ విధానాలకు సంబంధించిన కొన్ని కార్యాచరణ సవాళ్లు డీలర్‌లపై ప్రభావం చూపుతూనే ఉన్నాయన్నారు. ఆయిల్ మార్కెటింగ్ కంపెనీల () ల పేరుతో ధ్రువీకరణ సర్టిఫికెట్ల జారీలో ఇబ్బందులు ఉన్నాయని చెప్పారు. డిస్పెన్సింగ్ యూనిట్లు ల యాజమాన్యంలో ఉన్నాయని తెలిపారు. లీగల్ మెట్రాలజీ జనరల్ రూల్స్‌లోని నిబంధనలకు అనుగుణంగా సంబంధిత ల పేరుతో ధ్రువీకరణ పత్రాలను జారీ చేయాలని, మార్గదర్శకత్వాన్ని కోరుతున్నామని అన్నారు. ఇంధన నిర్వహణ, పంపిణీ, ప్రామాణిక ఆపరేటింగ్ విధానాలు ()లు సరఫరా ప్రదేశాల్లో కఠినంగా అమలు చేయడం అత్యవసరమని తెలిపారు. ఉత్పత్తి మార్పిడి తర్వాత పదేపదే ధ్రువీకరణల నుంచి డిస్పెన్సింగ్ యూనిట్‌లను మినహాయించేలా చూడాలని అన్నారు. 'ఒక దేశం, ఒకే ధర' విధానం అమలు చేయాలని కోరారు. దేశవ్యాప్తంగా ఒకే విధమైన ధరల విధానం కార్యకలాపాలను సులభతరం చేస్తుందని తెలిపారు. ఇంధన ధరల విషయంలో న్యాయమైన పారదర్శకత ఉంటుందని అన్నారు.

## మిర్చి రైతులను అదుకుంటాం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీమ్ ద్వారా మిర్చి రైతులను ఆదుకునే ప్రయత్నం చేస్తున్నాం అని కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు తెలిపారు. ఏపీలోని మిర్చి రైతులను ఆదుకోవాలని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌ను కోరామమన్నారు. ఢిల్లీలో కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌తో రామ్మోహన్ నాయుడు,కేంద్ర వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు నేడు భేటి అయ్యారు. మంత్రి అచ్చం నాయుడు, ఏపీ వ్యవసాయ శాఖ అధికారులు వర్చువల్‌గా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎపిలో మిర్చి ధరలు పడిపోవడాన్ని ప్రస్తావించారు.. రైతులు మద్దతు ధర లేక తీవ్రంగా నష్టపోతున్నారని, వారిని ఆదుకోవాలని రామ్మోహన్ నాయుడు, అచ్చెన్నాయుడు కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ న కోరారు. ఈ స్మావేశం అనంత్రం రామ్మోహ్నా నాయుడు మీడియాతో మాట్లాడుతూ, మిర్చికి రూ.11,600 పైగా మద్దతు ధర ఇవ్వాలని కేంద్రాన్ని విజ్ఞప్తి చేశామన్నారు. మార్కెట్ రేటుకు, రైతుల పెట్టుబడి వ్యయానికి మధ్య ఉన్న గ్యాప్‌ను కేంద్రం నుంచి నిధులు తెచ్చి ఆదుకోవాలని చూస్తున్నాం అని పేర్కొన్నారు.. మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీమ్ ద్వారా రైతులను ఆదుకునే ప్రయత్నం చేస్తున్నాం. మిర్చి ఉత్పత్తి వ్యయాన్ని రాష్ట్రం రూ.11,600 రూపాయలుగా నిర్ణయించింది. అంతకంటే ఎక్కువ మొత్తంలో రైతులకు మేలు జరిగేలా చర్యలు తీసుకుంటున్నారు. గతంలో మాదిరిగా ఇప్పుడు మిర్చి ఎగుమతులు జరగడం లేదు. మిర్చి ఎగుమతులు పెంచడం గురించి కూడా ఇవాళ్టి సమావేశంలో చర్చించాం. రాష్ట్రంలో మిర్చి రైతులు, ఎగుమతిదారులతో సదస్సు పెట్టాలని నిర్ణయించాం. సదస్సు ద్వారా వచ్చిన సలహాలు, సూచనల ఆధారంగా మిర్చి ఎగుమతులు పెంచడంపై దృష్టి పెడతాం అని చెప్పారు.

## జగన్‌రెడ్డి డ్రామాలను ప్రజలు నమ్మరు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : అధికారంలో ఉండగా చేసిన తప్పులను ప్రశ్నిస్తామనే భయంతోనే జగన్ అసెంబ్లీకి రావడం లేదని మంత్రి కొల్లు రవీంద్ర విమర్శించారు. శుక్రవారం గుడివాడలో మీడియాతో మాట్లాడారు. పోలీసులను బెదిరించే నీచ రాజకీయాలకు జగన్ తెర లేపారని మండిపడ్డారు. దళిత సోదరుని కిడ్నాప్ చేస్తే కేసులు పెట్టరా? అని ప్రశ్నించారు. ప్రజలు గుడ్డలూడదీసి రోడ్డుమీద నిల్చోపెట్టిన... జగన్ ప్రవర్తనలో మార్పు రావడం లేదని ఆక్షేపించారు. జగన్ ఏం మాట్లాడుతున్నాడో ఎవరికి అర్థం కావడం లేదని ఎద్దేవా చేశారు. మిర్చి రైతుల సమస్యలపై కేంద్ర మంత్రితో సీఎం చంద్రబాబు మాట్లాడారని తెలిపారు. ఎన్నికల కోడ్ ఉందని అధికారులు చెప్పిన... రాజకీయ స్వార్థానికే జగన్ మిర్చి యార్డ్‌కు వెళ్లారని అన్నారు. పెయిడ్ ఆర్టిస్టులను రైతులుగా నిలబెట్టి... ఐ ప్యాక్ చేత జగన్ చేస్తున్న డ్రామాలను ప్రజలు ఛీ కొడుతున్నారని విమర్శించారు. మాజీ మంత్రి కొడాలి నాని వ్యాఖ్యలకు మంత్రి రవీంద్ర కౌంటర్ ఇచ్చారు. బూతులు మాట్లాడటానికైతే ఉద్యోగం అవసరం.. ప్రజాసేవ చేయడానికి ఉద్యోగం కావాలా? అని ప్రశ్నించారు. ప్రతిపక్షం, అధికారంలో ఉన్న... ప్రజలకు జవాబుదారీగానే తాము పని చేశామని స్పష్టం చేశారు. అవినీతి, అరాచకాలు, విధ్వంసంతో నాశనమైన కృష్ణాజిల్లా... ఖ్యాతిని తిరిగి తీసుకువచ్చేందుకు కూటమి నేతలంతా కలిసి కష్టపడుతున్నామని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.

### మాతృభాష పరిరక్షణకు

## కూటమి ప్రభుత్వం కృషి



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : తెలుగు భాష కోసం కృషి చేసిన గొప్ప సాహితీ వేత్తల శ్రమను నేటి తరానికి తెలిపే బాధ్యతను తీసుకోవాలని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ ఉపాధ్యాయులను కోరారు. శుక్రవారం నిడదవోలు పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలకు వెళ్లిన మంత్రి కందుల దుర్గేష్ అంతర్జాతీయ మాతృభాష దినోత్సవం సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగువారందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ తెలుగు భాష గొప్పతనాన్ని వివరించారు. శ్రీకృష్ణదేవరాయలుతో సహా తెలుగు భాష గొప్పతనాన్ని విశ్వవినువీధుల్లో విహరింపజేసిన అనేక మంది మహానుభావులను మంత్రి దుర్గేష్ స్మరించుకున్నారు. ఈ క్రమంలో వారి స్ఫూర్తిని కొనసాగిస్తూ మాతృభాషపై విద్యార్థుల్లో అనురక్తిని పెంపొందించేందుకు ఉపాధ్యాయ వృత్తిలో ఉన్న ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఆంగ్లంతో పాటు మాతృభాష అవసరాన్ని విద్యార్థులకు తెలపాలని సూచించారు. తమిళనాడు తరహాలో తెలుగువారు సైతం మాతృభాష కోసం దోహదపడాలన్నారు. మాతృభాష పరిరక్షణ కోసం , తెలుగు భాష వ్యాప్తికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. తెలుగు భాషా సాంస్కృతిక వికాసం కోసం సహకరించేందుకు సాంస్కృతిక శాఖ మంత్రిగా తానున్నానని తెలిపారు.

## జగన్ భద్రతాలోపంపై పీఎంకు ఫిర్యాదు చేసిన వైసీపీ

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : వైఎస్ఆర్ కాంగ్రెస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గుంటూరు జిల్లా పర్యటన సందర్భంగా ఆయన భద్రతలో కనిపించిన లోపాలను ఆ పార్టీ తీవ్రంగా పరిగణనలోకి తీసుకుంది. జెడ్ ప్లస్ కేటగిరీలో ఉన్న నాయకుడికి సరైన భద్రత కల్పించడంలో విఫలమైన తీరును ఎండగడుతోంది. దీనిపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షాకు వైఎస్ఆర్సీపీ లోక్‌సభ పక్ష నేత మిథున్ రెడ్డి లేఖ రాశారు. వైఎస్ జగన్‌కు కేంద్ర బలగాలతో రక్షణ కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఆయనకు రక్షణ కల్పించడంలో ఏపీలో అధికారంలో ఉన్న చంద్రబాబు- పవన్ కల్యాణ్ ప్రభుత్వం పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఫిర్యాదు చేశారు. తాజాగా ఇదే విషయంపై మాజీ ఎమ్మెల్యే, అనంతపురం జల్లా వైఎస్ఆర్సీపీ అధ్యక్షుడు అనంత వెంకట్రామిరెడ్డి ఘాటు విమర్శలు చేశారు. నష్టాల్లో ఉన్న మిర్చి రైతులను జగన్ పరామర్శించడాన్ని చంద్రబాబు ఇల్లీగల్ యాక్టివిటీగా అభివర్ణించడం పట్ల అభ్యంతరం వ్యక్తం చేశారు. తమ నాయకుడికి ప్రజల్లో ఉన్న ఆదరణను ఓర్వలేక చంద్రబాబు ప్రభుత్వం కుట్రలకు దిగిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

### ఒక మాస్టర్ ప్లాన్ ప్రకారం

## పెంచలకోన క్షేత్రం అభివృద్ధి



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : : ఒక మాస్టర్ ప్లాన్ ప్రకారం పెంచలకోన శ్రీ పెనుశిల లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయ అభివృద్ధికి చర్యలు చేపట్టనున్నట్లు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి చెప్పారు. శుక్రవారం ఉదయం పెంచలకోన క్షేత్రాన్ని వెంకటగిరి శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ తో కలిసి మంత్రి సందర్శించారు. వేద పండితులు, ఆలయ అధికారులు మంత్రి, ఎమ్మెల్యేకు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం లక్ష్మీనరసింహస్వామి, ఆదిలక్ష్మి అమ్మవారు, ఆంజనేయ స్వామిని మంత్రి, ఎమ్మెల్యే దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పాత్రికేయులతో మాట్లాడుతూ : పెంచలకోన క్షేత్రం అభివృద్ధికి ఒక మాస్టర్ ప్లాన్ రూపొందించామని, త్వరలోనే ఆమోదింప చేసి ఆలయ అభివృద్ధికి చర్యలు చేపట్టనున్నట్లు చెప్పారు. తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో చేపట్టిన అనేక అభివృద్ధి పనులు నిలిచిపోయి ఉన్నాయని, త్వరలోనే టీటీడీ వారితో సంప్రదించి ఈ పనులను కూడా మొదలు పెడతామని చెప్పారు. మే నెలలో జరగనున్న పెంచలకోన బ్రహ్మోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. భక్తులందరికీ కూడా ఎటువంటి ఇబ్బందులు లేకుండా వసతి గదులు, దర్శన ఏర్పాట్లు చేస్తామన్నారు. ప్రభుత్వం, దాతలు, భక్తుల సహాయ సహకారాలతో పెంచలకోన క్షేత్రం అభివృద్ధికి పెద్దపేట వేస్తామని ఈ సందర్భంగా మంత్రి చెప్పారు. రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత అన్ని ఆలయాల్లో ఆధ్యాత్మిక శోభ కనిపిస్తుందన్నారు. అన్ని ఆలయాల్లో కూడా ఆగమ శాస్త్రాల మేరకు వేద పండితుల సూచనల మేరకు భగవంతుని కైంకర్యాలు, పూజా కార్యక్రమాలు, ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

# సంపాదకీయం

suryaeditpage@gmail.com

ఈ మధ్యకాలంలో ఎక్కువ చూసిన ఉమ్మడి కుటుంబాల ఆస్తుల విషయంలో అన్నదమ్ముల మధ్య వచ్చే పొరపొచ్చాలు, ఘర్షణ వాతావరణం,బహిరంగ పోట్లాటలు, ఒకరిపై ఒకరు దుమ్మెత్తి పోసుకుంటూ, పరస్పర దాడులు చేసుకుంటూ తమది న్యాయం అంటే తమది న్యాయం అంటూ చివరకు పోలీస్ స్టేషన్ కు,కోర్టుకు వెళ్లడం వంటివి సంభవించడం ఒక సర్వ సాధారణ విషయంగా మారిపోవడం ఈ సమాజానికి సంబంధించి ఏ మాత్రం ఆరోగ్యకరమైన పరిణామం కాదు.ముఖ్యంగా ఈ ఉమ్మడి ఆస్తుల విషయంలో ఎవరికి చెందాల్సిన ఆస్తులు వారికే చెందకుండా అంతా ఆస్తిని తాము ఒక్కరమే అనుభవించాలనే దురాశ తో,దుర్బుద్ధితో తమకు వచ్చే ఆస్తులు చాలక తన సొంత అన్నదమ్ముల, తోబుట్టువుల ఆస్తులను కూడా దొడ్డి దారిలో కాజేయాలని చూస్తుండటం, హస్తగతం చేసుకోవాలని ప్రయత్నం చేయడం అందుకోసం ఎలాంటి నీతిమాలిన చర్యలకు పాల్పడటానికి కూడా వెనుకంజ వేయకపోవడం వంటి అనైతిక పోకడల మూలాన ఆస్తుల వ్యవహారాలు ముదిరి పాకాన పడి ఒకరిపై ఒకరు కత్తులు దూసుకుంటూ,దుమ్మెత్తి పోసుకుంటూ అంతిమంగా న్యాయం కోసం ఏ పోలీస్ స్టేషన్ లేదా న్యాయ వ్యవస్థ గడపనో తొక్కడం వంటి చర్యలు అనేకం ప్రస్తుతం మన కళ్ళ ముందు సాక్షాత్కరిస్తున్నాయి అనే మాట పచ్చి

## న్యాయస్థానాలలో ఎడతెగని జాప్యాలు


యధార్థం.అయితే ఎక్కువ భాగం ఇలాంటి కేసులలో తమ తల్లిదండ్రులను నయానో భయానో లొంగదీసుకొని లేదా వారిని పక్క ద్రోవ పట్టించి మరీ ఉమ్మడి కుటుంబంలోని కొంతమంది నయవంచకుల వంటి అన్నదమ్ములు తమ సొంత అన్న లేదా తమ్ముడి ఆస్తులను చట్టంలోని లొసుగులను ఆధారంగా చేసుకొని ఆస్తులను అప్పనంగా కొట్టేసేందుకు ఎన్నో కుట్రలు,కుతంత్రాలు పన్నుతుండటం, అందుకోసం నీతి,నియమాలకు సైతం తిలోదకాలు ఇచ్చి,నానాగడ్డి తినే డబ్బు వ్యామోహం మెండుగా గల కొంతమంది లాయర్లను ఆసరాగా పెట్టుకొని మరీ అందరికీ చెందాల్సిన ఆస్తులు తమకే చెందేలా ఆస్తులను తమ పేరిట దొంగ రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు కూడా ఏ మాత్రం వెనుకంజ వేయడం లేదు అంటే నేటి సమాజంలో ఎలాంటి అత్యంత దురదృష్టకరమైన,ఆందోళనకరమైన పరిస్థితులు పొడచూపుతున్నాయో మనకు బాగా విశదమవుతున్నది, తేటతెల్లమవుతున్నది అనే మాట అక్షర సత్యం.అందుకోసం మోసపూరితమైన,దగాకోర పంథాలో తల్లిదండ్రుల నుంచి ఆస్తుల రిజిస్ట్రేషన్ పత్రాల పై సంతకాలు తీసుకొని తమకు చెందని ఆస్తులను కూడా కొంతమంది రిజిస్ట్రేషన్ ఆఫీసు అధికారులకు,అక్కడ పనిచేసే సిబ్బందిని మభ్యపెట్టి వారికి కాసుల ఆశ చూపి తమ పేర లిఖించుకుని అన్ లైన్ చేసుకుంటున్నారు అంటే మన వ్యవస్థ ఎంతగా భ్రష్టు పట్టిందో,ఏ స్థాయిలో దిగజారిపోయిందో మనం ఇట్టే ఊహించవచ్చు.

ఏదిఏమైన ఇప్పటికయినా ఉమ్మడి కుటుంబంలోని సభ్యులు తమ ఆస్తుల విషయంలో నిద్రాణావస్థ నుంచి మేల్కొని తమ ఆస్తులు మరొకరి పాలు కాకుండా, అనుక్షణం అప్రమత్తంగా వ్యవహరించడంతో పాటు,ఒకవేళ తమకు అన్యాయం జరిగిన త్వరితగతిన తమ తల్లిదండ్రులను సంప్రదించి జరిగిన దారుణ మోసాన్ని వారికి బట్టబయలు చేసి వారిని (ఎంఆర్ఓ) మండల రెవెన్యూ అధికారి,తహశీల్దార్ వంటి అధికారుల వద్దకు తీసుకెళ్లి తక్షణమే వారు దొడ్డి దారిన రిజిస్ట్రేషన్ చేసిన భూమిని బ్లాక్ చేయించే విషయంపై అవగాహన పెంచుకొని తమ విలువైన ఆస్తులను అత్యంత సురక్షితంగా కాపాడుకోవాలి.ఏమైనా నేటి సమాజంలో ఓకే కుటుంబంలోని అన్నదమ్ములలో ఎవరు మంచి బుద్ధి కలవారో,ఎవరు చెడు బుద్ధి కలవారో తెలుసుకోవడం చాలా దుర్లభంగా,సంక్లిష్టంగా మారిన ఈ దయనీయ పరిస్థితుల్లో నిరంతరం అప్రమత్తత అనే ఆయుధాన్ని మనమంతా కలిగి ఉండటం సర్వదా శ్రేయస్కరం. ఇందులో ఎలాంటి సందేహానికి తావు లేదు. కాబట్టి ఉమ్మడి ఆస్తుల పరిరక్షణే ప్రధాన ధ్యేయంగా ప్రతి ఒక్క ఉమ్మడి కుటుంబ సభ్యులు భావించి తదనుగుణంగా తమ గురుతర బాధ్యతను సక్రమంగా నిర్వర్తించకపోతే మాత్రం ' చేతులు కాలిన ఆకులు పట్టుకున్న చందాన' మీ అమూల్యమైన జీవితాలు అధోగతి పాలు కావడం తథ్యం.అలా ఎట్టి పరిస్థితుల్లో జరుగకుండా ముందే జ్ఞానోదయం పొందితే మీ విలువైన ఆస్తులు మీ సురక్షితమైన హస్తాలలోనే నిర్లిప్తమై వుంటాయి అనే మాట సత్య దూరం కాదు.

## ఉరుము ఉరిమి ఉక్రెయిన్ మీద పడింది

అమెరికా అధ్యక్షుడు గా ట్రంప్ రాకతో ప్రపంచ దేశాల భౌగోళిక రాజకీయ సంబంధాలు పెద్ద కుదుపు కి లోనవుతున్నాయి.ఒక్కో చోట పిడుగులు,ఒక్కో చోట కుంభవృష్టి.అమెరికా తన ప్రయోజనాల్ని సాధించుకోడానికి ఏ దిశగా,ఎంత వేగంగా ప్రయత్నిస్తుందో చెప్పడం కష్టమౌతుంది.తాజాగా ఆ దేశం వ్యూహం రష్యా ఉక్రెయిన్ యుద్ధాన్ని తీవ్రంగా ప్రభావితం చేయనుంది. అదీ తను ఇందాకా పక్షం వహించిన ఉక్రెయిన్ ఆశలకు విరుద్ధంగా.రష్యా,ఉక్రెయిన్ నడుమ యుద్ధం మూడేళ్లుగా కొనసాగుతోంది.బలమైన రష్యాతో,బలహీనమైన ఉక్రెయిన్ తలపడడానికి ముఖ్య కారణం తన వెనుక బలంగా నిలిచిన అమెరికా, యూరోప్ దన్ను చూసుకునే.వారి నుండి అందుతున్న ఆర్థిక,సైనిక, ఆయుధ సాయం తోనే.ఇప్పుడు అమెరికా కొత్త అధ్యక్షుడు వచ్చీ రాగానే తనని నమ్ముకుని ప్రత్యర్థి మీదకు ఎగిరెగిరి తొడగొడుతున్న పీలవాణ్ణి జెల్లకొట్టి ' తప్పు కదరా ' అని తిడుతున్నాడు.పైగా అటు వైపు చేరి 'ఈ యుద్ధం ముగించేద్దాం. ఏమంటావు ' అని బేరాలాడుతున్నాడు.కనీసం వీడిని గానీ,వీడి వెనక బలగాన్ని కానీ గుర్తించిందే లేదు.అమెరికా,రష్యా విదేశాంగ మంత్రులు కూర్చుని మాట్లాడుకున్నారు గానీ ఇటు వైపున్న ఉక్రెయిన్ ని, యూరోప్ ని పలకరించిదే లేదు.అమెరికా సాయం లేకుండా ఆ చిన్న దేశం చేసేదేమీ లేదు.ఆ లోటు మేం తీరుస్తాం అన్నంత సీను యూరోప్ దేశాలకు లేదు.కాబట్టి అమెరికా ఆంక్షలున్నప్పుడే తగ్గని రష్యా,ఇప్పుడు మరింత దూకుడు గా వెళ్తుంది. ఉక్రెయిన్ నాటో లో చేరడం మరిచిపోవడమే కాదు కొంత నేల ను కూడా రష్యాకు వదులుకోక తప్పదు.ఏదేమైనా యుద్ధం ఆగడం అందరికీ మంచిది.ఉరుము ఉరిమి ఉక్రెయిన్ మీద పడినా, యుద్ధానికి మంగళం పాడితే అంతకన్నా కావాల్సింది ఏముంది?

డా.డి.వి.జి. శంకరరావు,మాజీ ఎంపీ.
విజయనగరం,ఫోన్ : 9440836931.




# ఎనిమి ప్రాపర్టీల లెక్క తేలనుందా?

- సైఫ్ ఆలి ఖాన్‌పై దాడి తర్వాత తెరపైకి ఎనిమి ప్రాపర్టీ
- శత్రు ఆస్తులుగా గుర్తించబడిన ఆస్తులు కేంద్రం స్వాధీనం లోకి
- దేశవ్యాప్తంగా మొత్తం 12,000 పైగా ఎనిమీ ప్రాపర్టీ ఆస్తుల గుర్తింపు
- వీటి నిర్వహణ బాధ్యత కస్టోడియన్ ఆఫ్ ఎనిమీ ప్రాపర్టీ ఫర్ ఇండియా అథారిటీ దే
- ఎనిమి ప్రాపర్టీ యజమానుల వారసులు ఈ ఆస్తులపై హక్కు కూడా క్లెయిం చేయలేరు

తేజస్వి
హైదరాబాద్

తాజాగా కేంద్ర మంత్రి బండి సంజయ్ తెలంగాణలో కస్టోడియన్ ప్రాపర్టీ ఆఫ్ ఇండియా(సెఫీ) సంరక్షణలో ఉన్న శత్రు ఆస్తులకు సంబంధించి మార్చి నెలాఖరులోపు రికార్డుల పరిశీలన, గ్రౌండ్ సర్వే పూర్తి చేసి లెక్క తేల్చాలని ఆదేశించడంతో ఈ ఎనిమి ప్రాపర్టీ విషయం వార్తల్లో నిలిచింది.అలాగే సైఫ్ ఆలి ఖాన్ మీద దాడి జరిగిన తర్వాత ఈ ఎనిమి ప్రాపర్టీ వార్తలలో నిలిచింది. ఈ సందర్భంలో అసలు ఎనిమి ప్రాపర్టీ అంటే ఏమిటి? దాని ప్రాముఖ్యత ఏంటి? ఇప్పుడు దీని లెక్క ఏంటి? చూద్దాం.

భారతదేశం నుండి పాకిస్తాన్ కు దేశ విభజన సమయంలో వలస వెళ్ళి,ఇక్కడి పౌరసత్వాన్ని వదులుకున్న వారి ఆస్తులను ఎనిమి ప్రాపర్టీ అని పిలుస్తారు. పాకిస్తాన్ తో యుద్ధం జరిగిన తర్వాత 1965 లో భారతదేశం దీనికి సంబంధించిన చట్టాన్ని తీసుకువచ్చింది. ఈ ఎనిమి యాక్ట్ 1968 ను అనుసరించి ఇలా శత్రు ఆస్తులుగా గుర్తించబడిన ఆస్తులను స్వాధీనం చేసుకునే అధికారం కేంద్ర ప్రభుత్వానికి ఉంది. కాని వీటి నిర్వహణ మాత్రం కస్టోడియన్ ఆఫ్ ఎనిమీ ప్రాపర్టీ ఫర్ ఇండియా అథారిటీ చూసుకుంటుంది. దేశవ్యాప్తంగా మొత్తం 12,000 పైగా ఆస్తులను ఎనిమీ ప్రాపర్టీగా గుర్తించారు. వీటి పూర్తి విలువు లక్ష కోట్ల రూపాయలకు పైగానే ఉంటుంది. ఈ క్రమంలో, పాకిస్తాన్ మాజీ అధ్యక్షుడు జనరల్ పర్వేజ్ ముషారఫ్ కుటుంబానికి చెందిన కొన్ని ఆస్తులు కూడా ఈ జాబితాలో ఉన్నాయి. హైదరాబాద్ నగరంలో, ముఖ్యంగా పాత నగర ప్రాంతంలో, ముషారఫ్ కుటుంబానికి చెందిన కొన్ని ఆస్తులు ఉన్నట్లు సమాచారం.

ఈ శత్రు ఆస్తుల చట్టం 1947లో పాకిస్తాన్ వెళ్లిన వ్యక్తులు %ఽ% వారి కుటుంబాలపై, 1962లో చైనా యుద్ధం తరువాత చైనాకు వెళ్లిన వారిపై, 1965, 1971లో ఇండియా - పాకిస్తాన్ యుద్ధాల తరువాత పాకిస్తాన్కు వెళ్లినవారిపై ఈ చట్టం ప్రభావం చూపిస్తుంది. ఈ శత్రు ఆస్తులను శత్రు దేశాలకు వెళ్లిన వారి వారసులు విక్రయించలేరు. 2017లో చట్ట సవరణ తర్వాత, శత్రు దేశాలకు వలస వెళ్లిన వ్యక్తుల వారసులు కూడా ఆస్తిని తిరిగి పొందే హక్కు కోల్పోయారు.ప్రైవేట్ వ్యక్తులు లేదా సంస్థలు కూడా ఈ ఆస్తులను కొనలేరు. ఈ ఆస్తులను స్వయంగా ఉపయోగించడమో, ఇతరులకు విక్రయించడమో ఎవ్వరూ చేయలేరు. 2017 సవరణ చట్టం ప్రకారం, ఎనిమి ప్రాపర్టీ యజమానుల వారసులు ఈ ఆస్తులపై హక్కు కూడా క్లెయిం చేయలేరు.రాష్ట్ర ప్రభుత్వాలు కూడా స్వతంత్రంగా విక్రయించలేవు ఎందుకంటే ఈ ఆస్తుల నిర్వహణ కేంద్ర హోంశాఖ పరిధిలో ఉంది.

తెలంగాణలో ప్రధానంగా హైదరాబాద్, రంగారెడ్డి, వికారాబాద్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో ఎనిమి ప్రాపర్టీలు ఉన్నాయి. హైదరాబాద్ పాత నగరంలో ఎక్కువగా ఉన్నాయని సమాచారం. తెలంగాణలోని 234 ఎనిమి ప్రాపర్టీల విలువ సుమారు ₹10,000 కోట్లు గా అంచనా వేయబడింది. ముఖ్యంగా హైదరాబాద్, రంగారెడ్డి, వికారాబాద్, కొత్తగూడెం జిల్లాల్లో వీటిని గుర్తించారు.

భారత ప్రభుత్వం ఈ ఆస్తులను ప్రభుత్వ ప్రయోజనాలకు ఉపయోగించగలదు (స్కూల్, ఆసుపత్రి, ప్రభుత్వ కార్యాలయాలుగా మారుస్తారు). దేశ ప్రయోజనాల కోసం విక్రయించగలదు (ఉదాహరణకు, ఇటీవల ప్రభుత్వం కొన్ని ఎనిమి ప్రాపర్టీలు వేలం వేసింది).అలాగే భవిష్యత్తులో దేశం కోసం భద్రపరచగలదు (ఫ్యూచర్ గవర్నమెంట్ ప్లానింగ్ కోసం ఉంచుకోవచ్చు). ప్రభుత్వం ఈ శత్రు ఆస్తులను రక్షణ, పోలీస్, లేదా ఇతర ప్రభుత్వ శాఖలకు ఇవ్వవచ్చు,పబ్లిక్ ప్రాజెక్టుల కోసం ఉపయోగించగలదు,వేలం ద్వారా అమ్మవచ్చు (పూర్తి అధికారాలు ప్రభుత్వానికే ఉంటాయి).

ఇక దీనిని విక్రయించే తీరును గమనిస్తే శత్రు ఆస్తి విలువ కోటి రూపాయల నుంచి 100 కోట్ల రూపాయల వరకు ఉంటే దాన్ని ఈ వేలం విధానంలో సెపి విక్రయించాలి లేదంటే కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన విధంగా విక్రయించాల్సి ఉంటుంది. అయితే కమిటీ నిర్ణయించిన ధరకే వీటి అమ్మకాలు జరుగుతాయి. అలాగే కంపెనీల్లో షేర్లు, బంగారం వంటి శత్రు ఆస్తులకు అమ్మకాలకు సంబంధించి ఉన్నత స్థాయి కమిటీ సిఫార్సుల ఆధారంగా చర్యలు తీసుకుంటారు. అయితే ఇలా శత్రు ఆస్తులు అమ్మగా వచ్చిన ఆదాయన్ని కన్సాలిడేటెడ్ ఫండ్ ఆఫ్ ఇండియాకు చెల్లించాల్సి ఉంటుంది.

**సైఫ్ అలీ ఖాన్ 'ఎనిమి ప్రాపర్టీ' విషయం ఏంటి?**

ఇక సైఫ్ అలీ ఖాన్ విషయానికి వస్తే భోపాల్లో సైఫ్ కుటుంబానికి అతడి నాన్నమ్మ సాజిదా సుల్తాన్ నుంచి అనేక విలాసవంతమైన భవనాలు వారసత్వ ఆస్తులుగా లభించాయి. ముఖ్యంగా భోపాల్ చివరి నవాబు అయిన హమీదుల్లా ఖాన్ కుమార్తె సాజిదా. ఆయన పెద్ద ముకార్తు అబీదా సుల్తాన్.. దేశ విభజన సమయంలో పాకిస్థాన్కు వెళ్లిపోయింది. సాజిదా మాత్రం ఇక్కడే ఉండగా.. పటౌడీ నవాబు అయిన ఇఫ్తిఖర్ అలీఖాన్ను పెళ్లి చేసుకున్నారు. ఈ ఇఫ్తికర్ అలీఖాన్యే సైఫ్ అలీఖాన్ తాత. అయితే సాజిదాకు తండ్రి వారసత్వంగా వచ్చిన ఆస్తులు ఇలా సైఫ్ అలీఖాన్ కుటుంబానికి చెందాయి. కానీ హమీదుల్లాకు చట్టబద్ధ వారసురాలు అబీదా మాత్రమేనని.. ఆమె పాకిస్థాన్కు వలస వెళ్లినందున ఈ ఆస్తులన్నీ ఎనిమీ ప్రపార్టీ కిందకు వస్తాయంటూ... కస్టోడియన్ ఆఫ్ ఎనిమీ ప్రాపర్టీ కార్యాలటం 2015లో ప్రకటించింది. దీన్ని సవాల్ చేస్తూ సైఫ్ కుటుంబ సభ్యులు మధ్య ప్రదేశ్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈక్రమంలోనే 2019లో సాజిదాను కూడా వారసురాలిగా గుర్తిస్తున్నట్లు ఉత్తర్వులు రాగా.. సైఫ్ కుటుంబాని ఊరట లభించింది. కానీ తాజాగా వచ్చిన ఆదేశాలతో మళ్లీ చిక్కుల్లో పడిపోయాడు సైఫ్ అలీఖాన్. ఈ సందేహాస్పదమైన ఆస్తుల్లో.. 1796 కోట్ల రూపాయల విలువ చేసే 113.6 ఎకరాల భూమి ఉన్నట్లు ఆర్టీఐ తెలిపింది.

ముఖ్యంగా శత్రు ఆస్తిగా ఉన్న ఈ ఆస్తుల వివరాలు తెలుసుకోవాంటే హోం మంత్రిత్వ శాఖ అప్పీలేట్ అథారిటీని సంప్రదించాలంటూ సైఫ్ కుటుంబానికి తెలిపింది ఎంపీ హైకోర్టు. ఆ తర్వాత మూడు వారాలకే సెపి ఆస్తుల వివరాలను తెలిపింది. ముఖ్యంగా 1600 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న 133 ఆస్తుల జాబితాను దర్యాప్తు చేసేందుకు మధ్య ప్రదేశ్ సర్కారుకు ఆదేశాలు జారీ చేసింది. భోపాల్, సహెూర్, రైసెన్ జిల్లాల్లో ఉన్న ఈ ఆస్తుల్లో. విలాసవంతమైన భవనాలు, ప్యాలెస్లు, వ్యవసాయ భూములు ఉన్నట్లు సమాచారం.

**ఎనిమి ప్రాపర్టీ చట్ట బద్ధత - నిర్వహించే క్రమం ఏంటి ?**

ఎవరైనా ఎనిమి ప్రాపర్టీని అక్రమంగా విక్రయించినట్లయితే, వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటారు. ఈ ఆస్తులపై నకిలీ డాక్యుమెంట్లు సృష్టించినా, ఆక్రమించినా, దోచుకున్నా జైలు శిక్షపడే అవకాశం ఉంది. ఇటీవల కేంద్ర ప్రభుత్వం కొన్ని ఎనిమి ప్రాపర్టీలను వేలం వేసేందుకు ప్రణాళిక రూపొందిస్తోంది. తెలంగాణలో ఉన్న 234 ప్రాపర్టీలపై సర్వే పూర్తయ్యాక వాటి భవిష్యత్తు నిర్ణయించబడుతుంది. ఎనిమి ప్రాపర్టీ రికార్డులను "కస్టోడియన్ ఆఫ్ ఎనిమి ప్రాపర్టీ ఫర్ ఇండియా (%జజ్హూ×%)" వెబ్సైట్ లేదా కేంద్ర హోంశాఖ ద్వారా పొందవచ్చు.

నగరాల్లోని అత్యంత కీలకమైన ప్రాంతాల్లో ఎనిమీ ప్రాపర్టీస్ ఉండటం కారణంగా మార్కెట్ విలువ వేల కోట్లకు చేరుకుంది. దీంతో ప్రైవేటు వ్యక్తులు, కేంద్ర ప్రభుత్వం మధ్య వీటిపై కోర్టుల్లో వివాదాలు నడుస్తున్నాయి. మార్చి 15లోగా ఎనిమీ ప్రాపర్టీ లెక్కలు సమర్పించాలని కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఆదేశించిన క్రమంలో అధికారుల సర్వే కీలకం కానుంది. ముఖ్యంగా రంగారెడ్డి జిల్లా పరిధిలో వందల కోట్ల విలువైన భూములకు సంబంధించి లెక్కలు తేలాల్సి ఉంది.



# భారత ఆర్థిక అభివృద్ధికి-వ్యూహాలు

- ఈ ఆర్థిక ఏడాది వృద్ధి రేటు 6.4 శాతం గా అంచనా
- వివిధ రంగాల్లో సంస్కరణలు, సమర్థమైన విధానాలు కావాలి
- ఖర్చులను నియంత్రణ, రుణ భారం తగ్గింపే ప్రాధాన్యం
- వ్యవసాయ, పరిశ్రమ, సేవా రంగాల్లో సంస్కరణలు తప్పని సరి
- ప్రభుత్వ రంగ సంస్థల పునరుద్ధరణ, ప్రైవేట్ రంగంలో సమర్థత పెంచాలి

డాక్టర్.కోలాహలం రామ్ కిశోర్
9849328496

భారతదేశ ఆర్థిక వ్యవస్థ ప్రస్తుతం కీలకమైన మలుపు తీసుకుంటోంది. 2024-25 ఆర్థిక సంవత్సరానికి 6.4 శాతం వృద్ధి రేటును అంచనా వేయడం దేశ ఆర్థిక స్థిరత్వాన్ని సూచిస్తోంది. దీన్ని కొనసాగించడానికి ఇంకా వేగంగా అభివృద్ధి చేసేందుకు వివిధ రంగాల్లో సంస్కరణలు, సమర్థమైన విధానాలు, మౌలిక వసతుల ప్రణాళికలు అవసరం. దీని కోసం ఖర్చులను నియంత్రించడం, రుణ భారం తగ్గించడం, ప్రభుత్వ రంగ సంస్థల పునరుద్ధరణ, ప్రైవేట్ రంగంలో సమర్థత పెంపు, వ్యవసాయ, పరిశ్రమ, సేవా రంగాల్లో సంస్కరణలు తీసుకురావడం వంటి చర్యలు తీసుకోవాలి.

**ఆర్థిక స్థిరత్వం, అప్పను తగచటం:** ప్రస్తుతం భారతదేశ జి.డి.పీ (జాతీయ స్థూల ఉత్పత్తి)లో స్వదేశీ,విదేశీ రుణ భారం 83.9 శాతం గా ఉంది. ఇది ఆర్థిక స్థిరత్వానికి పెనుముప్పుగా మారే ప్రమాదం ఉంది. దీన్ని తగ్గించడానికి ఖర్చుల నియంత్రణ, ఆదాయ వనరుల విస్తరణ వంటి చర్యలు అవసరం. ముఖ్యంగా పన్నుల పరంగా కొత్త మార్గాలను అన్వేషించి, జి.ఎస్.టి (వస్తు సేవల పన్ను) వసూళ్లను మరింత సమర్థవంతంగా నిర్వహించాలి. అంతర్జాతీయ సేవల ఎగుమతుల వృద్ధిని వేగవంతం చేయడం ద్వారా విదేశీ మారక నిల్వలను పెంచుకోవచ్చు. ప్రభుత్వ వ్యయాలు నిఖార్సుగా అవసరమైన వాటిపైనేఉండేలా సున్నా-ఆధారిత బడ్జెట్ విధానాన్ని అనుసరించాలి.

**సార్వజనీనక రంగ సంస్థల పునరుద్ధరణ:** భారత ప్రభుత్వ రంగ సంస్థలు (పి.ఎస్.యు - పబ్లిక్ సెక్టర్ యూనిట్స్) దేశ ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ, కొన్ని సంస్థలు నష్టాల్లో ఉన్నాయి. సింగపూర్కు చెందిన తెమసెక్ హోల్డింగ్స్ మాదిరిగా సమర్థమైన కార్పొరేట్ పాలనను అమలు చేయడంవల్ల ఈ సంస్థల పనితీరు మెరుగుపడుతుంది. లాభాలు రానిరంగాలలో ప్రభుత్వ పెట్టుబడులను తగ్గించి, వ్యాపారపరంగా ప్రైవేట్ పెట్టుబడులను పెంచాలి.

**ప్రైవేట్ రంగాన్ని బలోపేతం :** చిన్న, మధ్య తరహా పరిశ్రమలు (ఎం.ఎస్.ఎం.ఇ - మైక్రో, స్మాల్ అండ్ మిడియం ఎంటర్ప్రైజెస్) భారతీయ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా ఉన్నప్పటికీ, తగినంత పెట్టుబడులు లేక అవి స్థిరంగా ఎదగలేక పోతున్నాయి. "ఆత్మనిర్భర్ భారత్ పథకం" కింద మైక్రో, చిన్న పరిశ్రమలకు రూ. 50,000 కోట్ల నిధిని కేటాయించడం ద్వారా మౌలికమైన పెట్టుబడిని పెంచినప్పటికీ, ఇంకా మరిన్ని ప్రోత్సాహకాలు అవసరం. అదే సమయంలో పెద్ద కార్పొరేట్ల దుర్వినియోగాన్ని నిరోధించేందుకు విలీనాలు, స్వాధీనం, పోటీ చట్టాలను బలోపేతం చేయాలి.

**వ్యవసాయ రంగ అభివృద్ధి:** వ్యవసాయ రంగం 2024-25లో 3.8 శాతం వృద్ధిని సాధిస్తుందని అంచనా. కానీ దీనిని ఇంకా మెరుగుపరచడం కోసం సమర్థవంతమైన నీటి నిర్వహణ, నాణ్యమైన సాగు పద్ధతులు, ఖరీఫ్, రబీ పంటల విస్తీర్ణంత పెంపు, ఆధునిక యాం త్రిక పద్ధతులు చేపట్టాలి. వ్యవసాయ మార్కెట్ సంస్కరణలు చేపట్టి, రైతులకు నేరుగా వినియోగదారులకు అమ్ముకునే అవకాశాలను కల్పించాలి. వ్యవసాయ రంగానికి క్లైమేట్ స్మార్ట్ టెక్నాలజీలను ప్రవేశపెట్టడం ద్వారా ఉత్పాదకత పెంచుకోవచ్చు.

**పారిశ్రామిక రంగాన్ని ముందుకు నడిపించే మార్గాలు:** భారత పారిశ్రామిక రంగం 2024-25లో 6.2 శాతం వృద్ధిని సాధిస్తుందని అంచనా వేశారు. 'మేక్ ఇన్ ఇండియా' కార్యక్రమాన్ని మరింత ప్రభావవంతంగా రూపొందించాలి. ప్రధానంగా ఇలెక్ట్రానిక్స్, ఔషధ ఉత్పత్తుల తయారీ పై ఎక్కువ దృష్టి పెట్టాలి. ఆటోమేషన్, బ్లాక్ చైన్,చిప్ డిజైన్, క్లౌడ్ కంప్యూటింగ్, రోబోటిక్స్, కృత్రిమ మేధస్సు, వంటి సాంకేతికతల వినియోగాన్ని ప్రోత్సహించడం ద్వారా ఉత్పాదకత పెంచి, నాణ్యమైన భారతీయ ఉత్పత్తులను అంతర్జాతీయంగా పోటీ చేయగలిగే స్థాయికి తీసుకెళ్లాలి.

**సేవల రంగాన్ని మరింత అభివృద్ధి చేయాలి:** సేవల రంగం జి.డి.పీ లో సుమారు 54.72 శాతం వాటా కలిగి ఉంది. కానీ ఇందులో మరిన్ని విస్తరణ అవకా శాలు ఉన్నాయి. ఫిన్టెక్, ఎడ్టెక్, హెల్త్కేర్ టూరిజం వంటి రం గాలను మరింత వేగంగా అభి వృద్ధి చేసేందుకు సరైన ప్రణా ళికలు అవసరం. ఐ.టీ (ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ), బి.పి.ఓ (బిజి నెస్ ప్రాసెస్ అవుట్సోర్సింగ్) రం గాలలో కొత్త పెట్టుబడులను ప్రోత్సహించడం ద్వారా ఉద్యో గావకాశాలు పెంచుకోవచ్చు.

**విద్య, వైద్య రంగాలలో సంస్కరణలు:** ప్రభుత్వ వైద్య ఖర్చులు గత సంవత్సరాల్లో పెరిగినప్పటికీ, ఇంకా ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ మెరుగుపరచాలి. గ్రామీణ ప్రాంతాల్లో అధునాతన వైద్య సదుపాయాలను విస్తరించి, ఏఐ (కృత్రిమ మేధస్సు) ఆధారిత వైద్య సేవలను ప్రోత్సహించాలి. విద్యారంగంలో స్కూల్, కాలేజీల వసతులను మెరుగుపరిచి, అత్యాధునిక సిలబస్, పరిశోధనకు పెద్దపీట వేయాలి.

**ఉద్యోగ, మౌలిక వసతుల అభివృద్ధి:** భారతదేశంలో నిరుద్యోగిత రేటు 2023-24లో 3.2 శాతానికి తగ్గింది. కానీ ఇప్పటికీ నైపుణ్యపు కొరత సమస్యగా ఉంది. ఇంజనీరింగ్, సాంకేతిక విద్యా కోర్సులను వాస్తవ అవసరాలకు అనుగుణంగా మార్చి, సరికొత్త రంగాల్లో నైపుణ్యాలను పెంచే విధానాలను అమలు చేయాలి. మౌలిక వసతుల ఖర్చులు 2024లో 8.2 శాతం పెరిగాయి. రోడ్లు, రైల్వేలు, విమాణ మార్గాల అభివృద్ధి ద్వారా వ్యాపార సౌకర్యాలను పెంచాలి. ఇలా సరైన విధానాలు, ధృడ సంకల్పంతో అమలు చేయాలి. వ్యవస్థల సమర్థతను పెంచే సంస్కరణలతో భారతదేశం గణనీయ-మైన ఆర్థిక వృద్ధిని సాధించగలదు. దీని కోసం ఆర్థిక క్రమశిక్షణ, సరైన పెట్టుబడులు, రంగాల వారీగా సమర్థత పెంపు వంటి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

# పవిత్రం అయ్యింది గంగనా ?

సాక్షాత్తు శివుని నెత్తి నుండి జాలువారే గంగలో పుష్కరాలపేరుతో ఈరోజువరకు సుమారు 57 కోట్లమంది భక్తులు స్నానాలు చేశారు .అన్నికోట్లమంది వదలిన మలమూత్రాలతో గంగానది పవిత్రం అయిందా !లేక పవిత్ర గంగానదిలో మలమూత్రాలువదలిన 57 కొట్లమంది పవిత్రులయ్యారా ! యూపీ ముఖ్యమంత్రి చెప్పాలి. ఎందుకంటె నిన్న అయన ఒకచోట ప్రసంగిస్తూ ఆనీరు బాగానే వుంది , తాగవచ్చు అనికూడా చెప్పాడు . మతఉన్మాదం తలకెక్కిన వాడు అంతకంటే ఏమి చెప్తాడు ? నీవుతాగు ..ఇపుడున్ననీటిని మీ ఇంటకి తెప్పించుకొని , నిలువచేసుకొని ప్రతి రోజూ అనీళ్ళే తాగు.

40 రోజులనుండి కోట్లాదిమంది సన్యాసులు , అఘోరీలు , భక్తులు స్నానాలపేరుతో అందులోవదలిన మలముత్రాలతో , చుట్టు రెండు వందల కిలోమీటర్లు గాలి , నీరు , నెల మొత్తం గబ్బుగబ్బు అయిపోయింది. మరలా సుద్ధిచెయ్యటానికి కూడా పనికిరానంతగా ఆనీరు చెడిపోయింది.అయితే మతిలేనివానిలాగా యూపీ ముఖ్యమంత్రి ఆనీళ్ళు తాగవచ్చు అని అన్నాడంటే ...కలుషిత నీరు తాగమన్నందుకు ఇతనిమీద కేసుపెట్టాలి. 2017 లో పండిట్ రవిశంకరః భక్తులు 15 లక్షలమంది యమునానదిని మూడురోజులపాటు అందులోని జలసంపదను , వృక్షసంపదను నాశనం చేసినందుకు పర్యావరణ పరిరక్షణ సంస్థవారు వందకోట్ల జరిమానావేసారు . అయితే ఈరోజువరకు జరిమానా చెలకించలేదు , చెల్లించనందుకు రవి శంకర్ ను అరెస్టు చెయ్యలేదు .అలాగె పుష్కరాలపేరుతొ పవిత్రగంగను గబ్బు గబ్బు చెసినందుకు , పుష్కరాలలలో మునిగితే పుణ్యమని ప్రచారంచేసినవారిపైన క్రిమినల్ కేసుపెట్టి శిక్షించాలి.ఎందుకంటె ఈపుణ్యం సంపాదించు కోటానికి ఢిల్లీ రైవే స్టేషన్లో జరిగిన తొక్కిసలాటలో కొంతమంధి చనిపోయారు .పుష్కరాలలో జరిగిన తొక్కిసలాటలో వందాలాదిమంది చనిపోయారు. తిరపతిలో జరిగిన తొక్కిసలాటలో ఐదుమంది చనిపొతే విచారణ కమిటీ వేశారు గదా ! మరి లెక్కలేనంతమంది చనిపొతే , పుష్కరాలమీద కమిటీవేసి విచారించరా !!!

నార్నెవెంకటసుబ్బయ్య
9290617819

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com
SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H.
NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society
Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

### ఎస్జీటీ ఉపాధ్యాయులకు

# పబ్లిక్ పరీక్షల విధులు వద్దు..

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రాథమిక పాఠశాల్లో అధిక భాగం స్కూళ్ళలో ఒకరు లేక ఇద్దరు ఎస్జీటీ ఉపాధ్యాయులు పనిచేస్తున్నారు. ఈ ఎస్జీటీ ఉపాధ్యాయులకు మార్చ్, ఏప్రిల్ నెలల్లో ఇంటర్మీడియట్ పరీక్షల ఇన్విజిలేషన్ డ్యూటీలు, పదవ తరగతి పరీక్షల ఇన్విజిలేటర్ మరియు స్పాట్ వాల్యూయేషన్ విధులు కేటాయిస్తున్నారు. అందువల్ల ప్రాథమిక పాఠశాలలు సింగిల్ టీచర్స్ స్కూల్స్ అవుతున్నాయి. దీంతో ఆయా ప్రాథమిక పాఠశాలల్లో విద్యా బోధనకు ఆటంకం కలుగుతున్నది. రాబోవు రోజుల్లో ఎస్జీటీ ఉపాధ్యాయులను పదవ తరగతి పబ్లిక్ పరీక్షల విధులుకు ఉపయోగించడం వల్ల ఆయా ప్రాథమిక పాఠశాలల్లో విద్యా బోధనకు ఆటంకం కలుగుతుంది. కాబట్టి పదవ తరగతి పరీక్షల ఇన్విజిలేటర్ డ్యూటీ, స్పాట్ వాల్యూయేషన్ డ్యూటీల నుంచి ఎస్జీటీ ఉపాధ్యాయులను మినహాయించాలి, ప్రభుత్వం ప్రాథమిక పాఠశాలల్లో విద్యా బోధనకు ఆటంకం లేకుండా చూడాలి. రాష్ట్ర ప్రభుత్వం స్కూల్ అసిస్టెంట్లను పదవ తరగతి పబ్లిక్ పరీక్షల ఇన్విజిలేటర్స్ గా నియమించాలంటూ ఆదేశాలు జారీచేసింది. పదవ తరగతి పబ్లిక్ పరీక్షల కోసం 3450 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసింది. ప్రతి 20 మందికి ఒక ఇన్విజిలేటర్ ఉండాలని, అదనంగా అవసరం ఉంటేనే ఎస్జీటీలను నియమించుకోవాలని ప్రభుత్వం ఉత్తర్వులలో పేర్కొన్నది. కాబట్టి పదవ తరగతి పరీక్షల ఇన్విజిలేటర్ డ్యూటీ, స్పాట్ వాల్యూయేషన్ డ్యూటీల నుంచి ఎస్జీటీ ఉపాధ్యాయులను మినహాయించాలి, ప్రాథమిక పాఠశాలల్లో విద్యా బోధనకు ఆటంకం కలుగకుండా చూడాలి.

- - వాసిలి సురేష్, 9494615360.

# బిజినెస్

## గోద్రేజ్ ఎంటర్ ప్రైజ్ గ్రూప్ 'హ్యాపీనెస్ సర్వే'

భద్రత అనేది కేవలం రక్షణ యొక్క కొలత కంటే ఎక్కువ ఇది మనశ్శాంతి మరియు శాశ్వత ఆనందానికి పునాది. గోద్రేజ్ ఎంటర్ప్రైజ్ గ్రూప్ యొక్క సెక్యూరిటీ సొల్యూషన్స్ బిజినెస్ నిర్వహించిన తాజా 'హ్యాపీనెస్ సర్వే', వారి ఇళ్లలో భద్రతా ఉల్లంఘనను అనుభవించిన 98% మంది వ్యక్తులు వారి మొత్తం భద్రత మరియు ఆనందంపై ప్రత్యక్ష ప్రభావాన్ని నివేదించారని వెల్లడించింది. మరింత ఆందోళనకరంగా, ఈ ప్రతివాదులలో 56% మంది ఉల్లంఘన వారి శ్రేయస్సుపై గణనీయమైన లేదా తీవ్ర ప్రభావాన్ని చూపిందని అంగీకరించారు. దాదాపు 35% మంది ప్రతివాదులు దొంగతనాలు, దోపిడీ మరియు దోపిడీ వంటి సంఘటనలను ఎదుర్కొన్నందున, మెరుగైన భద్రతా దత్తత యొక్క తక్షణ అవసరాన్ని ఈ ఫలితాలు నొక్కి చెబుతున్నా ఈ ఫలితాలపై, గోద్రేజ్ ఎంటర్ ప్రైజ్ గ్రూప్ యొక్క సెక్యూరిటీ సొల్యూషన్స్ బిజినెస్ ఈవిపి మరియు బిజినెస్ హెడ్ శ్రీపుష్కర్ గోఖలే మాట్లాడుతూ, "భద్రత మరియు ఆనందం మధ్య బలమైన సంబంధం మా సర్వే ఫలితాలలో స్పష్టంగా కనిపిస్తుంది. సురక్షితమైన వాతావరణం సంతోషకరమైన మరియు మరింత నమ్మకంగా ఉండే సమాజాన్ని పెంపొందిస్తుంది. భద్రతా సాంకేతికతను ఎక్కువగా స్వీకరించడం అనేది ఒక ధోరణి మాత్రమే కాదు – ఇది జీవిత నాణ్యతను పెంచడానికి అవసరం. గోద్రేజ్‌లో, మేము వ్యక్తులకు అత్యంత ముఖ్య మైన వాటిని రక్షించు కోవడానికి,వారు సంతోషకరమైన,ఆందోళన లేని జీవితాలను గడపడాని కి వీలు కల్పించే పరిష్కారాలను ఆవిష్కరిస్తూ మరియు అందిస్తూనే ఉన్నామన్నారు



## బజాజ్ అలయన్జ్ జనరల్ ఇన్సూరెన్స్‌కు గ్లోబల్ ఇన్సూరెన్స్ ఎక్సలెన్స్ అవార్డ్స్



పూణే: భారతదేశంలోని ప్రముఖ ప్రైవేట్ జనరల్ ఇన్సూరెన్సలో ఒకటైన బజాజ్ అలియాంజ్ జనరల్ ఇన్సూరెన్స్, గ్లోబల్ ఇన్సూరెన్స్ ఎక్సలెన్స్ అవార్డ్స్)ని ప్రకటించినందుకు సంతోషిస్తోంది. పరిశ్రమలో విశ్వసనీయమైన పేరు ఆసియా ఇన్సూరెన్స్ రివ్యూ), 2025 కోసం ప్రతిష్టాత్మక అవార్డులను పర్యవేక్షించడానికి మరియు నిర్వహించడానికి ఎంపిక చేయబడింది, ఈ ఈవెంట్కు మరింత విశ్వసనీయత మరియు అంతర్జాతీయ నైపుణ్యాన్ని జోడిస్తుంది. బజాజ్ అలియాంజ్ జనరల్ ఇన్సూరెన్స్ హోస్ట్ చేసిన ఈ ఈవెంట్, భారతదేశంలోని మరియు అంతర్జాతీయంగా పదకొండు విభిన్న అవార్డు కేటగిరీలలోని బీమా పరిశ్రమ నుండి అసాధారణమైన సలహాదారులను గౌరవిస్తుంది. అవార్డులను అంతర్జాతీయ బీమా పరిశ్రమ నిపుణుల ఆగస్ట్ ప్యానెల్ మూల్యాంకనం చేస్తుంది, లబజాజ్ అలయన్జ్ జనరల్ ఇన్సూరెన్స్ ఎండి & సిఈఓ. తపన్ సింఘేల్ మాట్లాడుతూ, "ఇన్సూరెన్స్ అడ్వైజర్లు పరిశ్రమలో చెప్పుకోదగ్గ హీరోలు, వారి కష్ట సమయాల్లో తమ కస్టమర్లకు అండగా నిలుస్తారు, మార్గదర్శకత్వం, కరుణ మరియు అచంచలమైన మద్దతును అందిస్తారు. గ్లోబల్ ఇన్సూరెన్స్ ఎక్సలెన్స్ అవార్డ్సో వారి అద్భుతమైన ప్రయత్నాలను జరుపుకునే సమయం ఇది GIEA అవార్డ్‌లకు సాటిలేని విశ్వసనీయత, ప్రపంచవ్యాప్తంగా ఉన్న సలహాదారుల అసాధారణమైన సహకారాన్ని గౌరవించడం కోసం మేము ఎదురుచూస్తున్నాము.

## ఎస్ఎంఎఫ్‌జి గిన్నిస్ వరల్డ్ రికార్డ్



దేశంలోని 6 వేదికలలో 517 మంది అభ్యర్థులు పాల్గొనగా "అతిపెద్ద పశువుల సంక్షేమ పాఠం (బహుళ వేదికలు)" కోసం ఎస్ఎంఎఫ్‌జి ఇండియా క్రెడిట్ గిన్నిస్ వరల్డ్ రికార్డ్ను సాధిం చడం ద్వారా చరిత్ర సృష్టించింది. కంపెనీ 7వ ఎడిషన్ పశు వికాస్ డే లో భాగంగా దేశవ్యాప్తంగా నిర్వహించిన అతిపెద్ద ఒకరోజు పశువుల సంరక్షణ శిబిరాలు ద్వారా ఈ మైలురాయిని సాధించారు. ఈ శిబిరాలు 16 రాష్ట్రాలలోని 500 ప్రదేశాలలో ఏకకాలంలో నిర్వహించబడ్డాయి, దీనిద్వారా దాదాపు 1,90,000 మంది లబ్ధిదారులు (1,50,000 పశువులు మరియు 40,000 పశువుల యజమానులు) ప్రయోజనం పొందారు. ఎస్ఎంఎఫ్‌జి ఇండియా క్రెడిట్ 7వ ఎడిషన్ పశు వికాస్ దినోత్సవాన్ని "మేరా పశు మేరా పరివార్" అనే నేపథ్యంతో జరుపుకుంది, ఇది ఈ గ్రామీణ కుటుంబాల జీవితాల్లో పశువుల ప్రాముఖ్యతను పునరుద్ఘాటించింది. ఎస్ఎంఎఫ్‌జి ఇండియా క్రెడిట్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ శంతను మిత్రా మాట్లాడుతూ, "ఎస్ఎంఎఫ్‌జి ఇండియా క్రెడిట్ వద్ద, అర్థవంతమైన ప్రభావాన్ని సృష్టించే సామాజిక కార్యక్రమాలను ప్రోత్సహించడం పట్ల మేము స్థిరంగా మా నిబద్ధత వెల్లడిస్తున్నాము. భారతదేశ వ్యాప్తంగా 1000ం శాఖల నిర్వహణతో, మా ప్రాథమిక దృష్టి టైర్-2+ ప్రాంతాలపై నిలిచింది, మా శాఖలలో దాదాపు 90% ఈ ప్రాంతాలలో వ్యూహాత్మకంగా ఏర్పాటు చేయబడ్డాయి. వాస్తవానికి, గత రెండు సంవత్సరాలలో, మేము దాదాపు 300 శాఖలను జోడించాము, అన్నీ టైర్-2+ భౌగోళిక ప్రాంతాలలో ఉన్నాయి. సరైన ఉత్పత్తులు మరియు ఆర్థిక పరిష్కారాలను అందించడం ద్వారా ఆర్థిక చేరికను ప్రోత్సహించడం మా లక్ష్యం, అది కమ్యూనిటీలకు వారి జీవిత చక్రంలోని ప్రతి దశలో వారికి సేవ చేయడానికి మాకు వీలు కల్పిస్తుందన్నారు.

## డెన్వర్ కొత్త ప్రకటనలో సూపర్ స్టార్ మహేష్ బాబు




ఢిల్లీ : భారతదేశంలోని ప్రముఖ పురుషుల సువాసన బ్రాండ్ అయిన డెన్వర్, దాని ఐకానిక్ "విజయం అనేది మీ తలకెక్క కూడదు, మీ హృదయాన్ని చేరుకోవాలి" అనే ప్రచారానికి స్ఫూర్తిదాయకమైన కొనసాగింపును ప్రారంభించింది, ఇందులో గాంభీర్యం మరియు వినయాలకు ప్రతిరూపమైన సూపర్ స్టార్ మహేష్ బాబు తప్ప మరెవరూ లేరు. ఈ టీవీసీలో, "ప్రిన్స్" మరియు "బాస్ ఆఫ్ బ్లాక్ బస్టర్స్" అని ముద్దుగా పిలువబడే మహేష్ బాబు, నాయకత్వం వహించడం అంటే ఏమిటో వివరిస్తారు. లక్షలాది మందికి స్ఫూర్తినిచ్చే మైలురాళ్లతో నిండిన తన కెరీర్తో, వినయపూర్వకమైన ప్రారంభం నుండి సినిమాటిక్ రాచరికం వరకు అయన ప్రయాణం పురుషుల వస్త్రధారణ రంగంలో డెన్వర్ యొక్క ట్రైల్ బ్లేజర్ గా ఎదుగుదలను ప్రతిబింబిస్తుంది. మహేష్ యొక్క సమతుల్య ప్రవర్తన వలె, డెన్వర్ సువాసనలు నటనను మించిన ప్రామాణికత మరియు కరిష్మాతో అందరి దృష్టిని ఆకర్షిస్తాయి.

## టయోటా కిర్లోస్కర్ మోటార్ ల్యాండ్ క్రూయిజర్ 300 బుకింగ్‌ల ప్రారంభం



బెంగళూరు - టయోటా కిర్లోస్కర్ మోటార్ ల్యాండ్ క్రూయిజర్ 300 బుకింగ్లను ప్రారంభించినట్లు ప్రకటించింది, ఇది ప్రతిష్ట, శక్తి మరియు దృఢమైన సామర్థ్యానికి చిహ్నం. 70 సంవత్సరాలకు పైగా వారసత్వంపై నిర్మించబడిన ల్యాండ్ క్రూయిజర్ 300 అనేది టయోటా యొక్క ఇంజనీరింగ్ శ్రేష్ఠతకు అంతిమ వ్యక్తీకరణ, ఇది లగ్జరీ అన్వేషకులు మరియు ఆఫ్-రోడ్ ఔత్సాహికుల అంచనాలను తీర్చడానికి రూపొందించబడింది.

టయోటా కిర్లోస్కర్ మోటార్ సేల్స్-సర్వీస్-యూజ్డ్ కార్ బిజినెస్ వైస్ ప్రెసిడెంట్ వరీందర్ వాధ్వా మాట్లాడుతూ "ల్యాండ్ క్రూయిజర్ 300 బలం, అధునాతనత మరియు ఆఫ్-రోడ్ పరాక్రమం యొక్క అంతిమ వ్యక్తీకరణ. టయోటా యొక్క ప్లాట్ ఫామ్ పై నిర్మించబడిన ఈ మోడల్, శక్తివంతమైన ట్విన్-టర్బో శ6 ఇంజిన్, అత్యాధునిక భద్రతా లక్షణాలు మరియు విలాసవంతమైన కానీ కఠినమైన డిజైన్ తో మెరుగైన డ్రైవింగ్ అనుభవాన్ని అందిస్తుంది. విపరీతమైన భూభాగాలను జయించినా లేదా నగర రోడ్లను నావిగేట్ చేసినా, ఈ ఎస్యువి సౌకర్యం, పనితీరు మరియు సాహసం యొక్క సాటిలేని మిశ్రమాన్ని నిర్ధారిస్తుందన్నారు.

## నాలుగో రోజూ నష్టాలే

### సెన్సెక్స్ 424 పాయింట్లు, నిఫ్టీ 117 పాయింట్లు చొప్పున నష్టం



ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ లో అమ్మకాల ఒత్తిడి కొనసాగింది. ముఖ్యంగా ఆటో స్టాక్స్ లో విక్రయాల కారణంగా సూచీలపై ఒత్తిడి పెరిగింది. మహీంద్రా అండ్ మహీంద్రా 6 శాతం, టాటా మోటార్స్ షేర్లు 2.46 శాతం చొప్పున నష్టపోయాయి. ఈ క్రమంలో స్టాక్ మార్కెట్ బెంచ్ మార్క్ సూచీలైన సెన్సెక్స్, నిఫ్టీ వరుసగా నాలుగో రోజూ నష్టాల్లో ముగిశాయి. నిఫ్టీ 22,800 దిగువకు చేరింది. మిడ్ క్యాప్, స్మాల్ క్యాప్ సూచీల్లోనూ అమ్మకాల ఒత్తిడి కనిపించింది. అటు ప్రపంచ మార్కెట్లలోనూ వాణిజ్య యుద్ధ భయాలు కొనసాగుతున్నాయి. సెన్సెక్స్ ఉదయం 75,612.61 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 75,735.96) నష్టాల్లో ప్రారంభమైంది. రోజంతా అదే ఒరవడి కొనసాగింది. ఇంట్రాడేలో 75,112.41 పాయింట్ల వద్ద కనిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 424.90 పాయింట్ల నష్టంతో 75,311.06 వద్ద స్థిరపడింది. నిఫ్టీ సైతం 117.25 పాయింట్ల నష్టంతో 22,795.90 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 7 పైసలు బలహీనపడి 86.71 వద్ద ముగిసింది. సెన్సెక్స్ 30 సూచీలో మహీంద్రా అండ్ మహీంద్రా, అదానీ పోర్ట్స్, టాటా మోటార్స్, సన్ ఫార్మా, పవర్ గ్రిడ్ కార్పొరేషన్ నష్టపోయాయి. టాటా స్టీల్, ఎల్అండ్టీ, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, ఏషియన్ పెయింట్స్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయంగా బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 75.90 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 2944 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

## మహా కుంభ్‌లో కోకా-కోలా ఇండియా సేవలు



ప్రయాగ్రాజ్: మహా కుంభ్ 2025లో, బాధ్యతాయుతమైన వ్యర్థాల విభజన మరియు రీసైక్లింగ్ పద్ధతులను ప్రోత్సహించడానికి ఇలస్ట్రేటెడ్ కామిక్స్ ఒక డైనమిక్ సాధనంగా అభివృద్ధి చెందుతున్నాయి, అదే సమయంలో పారిశుధ్య కార్మికులు పోషించే కీలక పాత్రను కూడా హైలైట్ చేస్తున్నాయి.

కోకా-కోలా ఇండియా మరియు దాని ఫౌండేషన్ ఆనందన సహకారంతో ముంబైకి చెందిన కమ్యూనిటీ మరియు మీడియా ప్లాట్ ఫామ్ గైసీ ఫ్యామిలీ ద్వారా నిర్వహించబడిన ఈ చొరవ, మైదాన్ సాఫ్ ప్రచారంలో భాగంగా, బహిరంగ ప్రదేశాలను శక్తివంతమైన మరియు ఆకర్షణీయమైన జోక్యాలుగా మార్చే దృశ్యపరంగా ఆకర్షణీయమైన కామిక్ ప్యానెల్‌లను రూపొందించడానికి అరవాణి ఆర్ట్ ప్రాజెక్ట్ మరియు ప్రియాంకర్ గుప్తాతో సహా ప్రముఖ కళాకారులను ఒకచోట చేర్చింది. నదీ ఘాట్ల 12 కిలోమీటర్ల విస్తీర్ణంలో విస్తరించి ఉన్న ఈ ఇలస్ట్రేటెడ్ ప్యానెల్లు రీసైకిల్ చేయబడిన బహుళ-పొరల ప్లాస్టిక్ వ్యర్థాలతో తయారు చేయబడిన మహిళల దుస్తులు మార్చుకునే గదులలో విలీనం చేయబడ్డాయి, పర్యావరణ స్పృహను రోజువారీ పరస్పర చర్యలలో పొందుపరుస్తాయి.

వ్యర్థాల నిర్వహణ భావనలను సరదాగా, అందుబాటులోకి తీసుకురావడం మరియు దృశ్యపరంగా ఆకర్షణీయంగా చేయడం ద్వారా, లక్షలాది మంది కుంభ్ హాజరీలు స్థిరత్వం ఆలోచనతో అర్థవంతమైన రీతిలో కనెక్ట్ అయ్యేలా ప్రచారం నిర్ధారిస్తుంది.

గైసీ ఫ్యామిలీ క్రియేటివ్ డైరెక్టర్ ప్రియా దాలి మాట్లాడుతూ, "దేశంలోని వివిధ ప్రాంతాల నుండి కళాకారులను ఒకచోట చేర్చి, ఈ క్షణాన్ని మార్పు యొక్క అవసరాన్ని మరియు మార్గాన్ని తెలియజేయడానికి ఒక అవకాశంగా గుర్తించడం దీని ఉద్దేశ్యం. విభిన్న నేపథ్యాల నుండి వచ్చిన ప్రజలకు సులభంగా అందుబాటులో ఉండే దృశ్య కథనం మరియు కనీస, సరళమైన కాపీని ఉపయోగించి వ్యర్థాల విభజన మరియు రీసైక్లింగ్ ప్రక్రియను వివరించడం కూడా మాకు చాలా ముఖ్యం" అని అన్నారు. "మహా కుంభ్ లో ఈ కామిక్ లను ఉంచిన విధానం వల్ల ప్రజలు ఇంటికి తిరిగి వచ్చిన తర్వాత కూడా చాలా కాలం పాటు వాటి గురించి ఆలోచించగలరని మేము ఆశిస్తున్నాము." అని అన్నారు.

## 28న ప్రచయ్ క్యాపిటల్ లిమిటెడ్ పబ్లిక్ ఇష్యూ ప్రారంభం



హైదరాబాద్: ఆర్ బిఐ-నమోదిత నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీ - ఇన్వెస్ట్ మెంట్ అండ్ క్రెడిట్ కంపెనీ అయిన ప్రచయ్ క్యాపిటల్ లిమిటెడ్,రూ. 100 కోట్ల వరకు సేకరించడానికి దాని సెక్యూర్డ్, రేటెడ్, రిడీమబుల్ నాన్-కన్వర్టబుల్ డిబెంచర్ల పబ్లిక్ ఇష్యూను ప్రకటించింది.

ఈ ఇష్యూ ఫిబ్రవరి 28, 2025న ప్రారంభమై మార్చి 13, 2025న ముగుస్తుంది. ఈ ఇష్యూ గురించి ప్రచయ్ క్యాపిటల్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ గిరీష్ మురళీధర్ లఖోటియా మాట్లాడుతూ, "ఈ ఎన్ సిడిఇష్యూ ప్రచయ్ క్యాపిటల్ విస్తరణ వ్యూహంలో కీలకమైన అడుగు. నిర్మాణాత్మక కార్పొరేట్ రుణాలు మరియు ప్రైవేట్ రుణ సాధనాలలో పెట్టుబడిపై మా దృష్టితో, బలమైన ఆర్థిక ప్రొఫైల్ను కొనసాగిస్తూనే మా పెట్టుబడిదారులకు బలమైన మరియు స్థిరమైన రాబడిని అందించాలని మేము లక్ష్యంగా పెట్టుకున్నాము.." అని అన్నారు.

"2025 ఆర్థిక సంవత్సరం మొదటి అర్ధభాగంలో, 607 వేర్వేరు ఇష్యూయర్లు కార్పొరేట్ బాండ్ మార్కెట్ ను ఉపయోగించుకున్నారు, మొత్తం రూ. 5.11 లక్షల కోట్ల బాండ్లను జారీ చేశారు.


2025 ఆర్థిక సంవత్సరంలో, కార్పొరేట్ బాండ్ మార్కెట్ 200ం కొత్త ఇష్యూయర్లు ను చూసింది, ఇది డెట్ మార్కెట్లో పెరుగుతున్న విశ్వాసం మరియు భాగస్వామ్యం ప్రతిబింబిస్తుందన్నారు.

## యూరప్‌లో #1 ఐటి సేవల ప్రదాతగా టిసిఎస్‌కు ర్యాంక్

ముంబై, ఫిబ్రవరి 20, 2025: వైట్ లేన్ రీసెర్చ్ నిర్వహించిన స్వతంత్ర సర్వే ప్రకారం,ఐటి సేవలు, కన్సల్టింగ్ మరియు వ్యాపార పరిష్కారాలలో ప్రపంచ అగ్రగామిగా ఉన్న టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్) యూరప్లో కస్టమర్ సంతృప్తి కోసం నంబర్ వన్ స్థానంలో నిలిచింది. వైట్ లేన్ రీసెర్చ్ 2024/2025 ఐటి సోర్సింగ్ అధ్యయనం యూరప్లోని ప్రముఖ సంస్థల నుండి దాదాపు 2,300 మంది పాల్గొనేవారి నుండి అంతర్దృష్టులను సేకరించింది. ఈ అధ్యయనం 6,000 కంటే ఎక్కువ ప్రత్యేకమైన ఐటిసోర్సింగ్ సంబంధాలను మరియు 6,500 కంటే ఎక్కువ క్లౌడ్ ప్లాట్‌ఫామ్ సోర్సింగ్ సంబం ధాలను మూల్యాంకనం చేసింది, ఇది పరిశ్రమలో టిసిఎస్ యొక్క ప్రత్యేక స్థానాన్ని బలోపేతం చేసింది. ఈ సర్వేలో టిసిఎస్ అత్యధిక ర్యాంకింగ్ను కలిగి ఉండటం ఇది వరుసగా 12వ సంవత్సరం. అదనంగా, ఫైనాన్షియల్ సర్వీసెస్ (84% vs పరిశ్రమ సగటు 77%) మరియు ట్రాన్స్పోర్ట్ & లాజిస్టిక్స్ (84% vs పరిశ్రమ సగటు 73%)లలో సాధారణ సంతృప్తి కోసం సంస్థ #1 స్థానాన్ని సంపాదించింది, ఇది విశ్వసనీయ ఐటి భాగస్వామిగా తన స్థానాన్ని మరింత బలోపేతం చేసింది. వైట్ లేన్ రీసెర్చ్ సోర్సింగ్ యూరప్ హెడ్ జెఫ్ లూస్ మాట్లాడుతూ, "12 సంవత్సరాలుగా మొదటి స్థానంలో ఉన్నందుకు టిసిఎస్‌కి అభినందనలు. ఈ ర్యాంకింగ్ను సాధించడం అంత తేలికైన పని కాదు. సంవత్సరాలుగా ఈ స్థాయి స్థిరత్వం TCS యొక్క IT సేవల నాణ్యత మరియు కస్టమర్ దృష్టి గురించి మాట్లాడుతుంది.

ఏఐ మరియు మెషిన్ లెర్నింగ్ సొల్యూషన్స్లో పెట్టుబడి పెరుగుదలతో మనం చూసినట్లుగా, సాంకేతిక అవసరాలు సంవత్సరానికి నాటకీయంగా మారవచ్చు. మారుతున్న అవసరా లకు అనుగుణంగా మరియు అంచనా వేయగల ఐటి సర్వీస్ ప్రొవైడర్ కస్టమర్లకు చాలా అవసరం, మరియు టిసిఎస్ ర్యాంకింగ్ వారికి ఈ సామర్థ్యం ఉందని నిరూపిస్తుంది. అని అన్నారు.

## అసోచమ్ సారథ్యంలో తెలంగాణ ప్రభుత్వం ఏఐ భద్రతా సదస్సు




హైదరాబాద్: అసోసియేటెడ్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఆఫ్ ఇండియా, తెలంగాణ ప్రభుత్వ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఎలక్ట్రానిక్స్ & కమ్యూనికేషన్స్ని భాగంబీ మాత్, T-హబ్ యొక్క సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ బీ డేటా సెక్యూరిటీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (DSCI)బీ మరియు ఐఎస్ఏసిఏ సహకారంతో, హైదరాబాద్లోని నోవోటెల్ లోని హెచ్ ఐసిసిలో "ఇన్నోవేషన్ నెక్సస్ - భద్రత, డేటా రక్షణ & AIపై సమావేశం"ను విజయవంతంగా నిర్వహించింది.

కృత్రిమ మేధస్సు లో ఉద్భవిస్తున్న ధోరణులను, ముఖ్యంగా ఉత్పాదక ఏఐ నమూనాలు మరియు వాటి అనువర్తనాలను అన్వేషించడానికి మరియు సాంకేతిక పురోగతులు పరిశ్రమలను మరియు సమాజాన్ని ఎలా పునర్నిర్మిస్తున్నాయో అంతర్దృష్టులను అందించడానికి ఈ సమావేశం ఒక వేదికగా పనిచేసింది. తెలంగాణ ప్రభుత్వ పరిశ్రమలు & వాణిజ్యం, ఐటి, ఈసీ విభాగం ప్రత్యేక ప్రధాన కార్యదర్శి డాక్టర్ జయేష్ రంజన్, ఐఏఎస్ మాట్లాడుతూ, బలమైన భద్రతా చర్యలు, గోప్యతా ప్రోటోకాల్లు మరియు నైతిక ఏఐవిస్తరణతో సాంకేతిక ఆవిష్కరణలను సమతుల్యం చేయడం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. సాంకేతికత అభివృద్ధి చెందుతున్న కొద్దీ, వ్యాపారాలు, పాలన మరియు దైనందిన జీవితాన్ని మెరుగుపరచడానికి ఏఐ సామర్థ్యాన్ని ఉపయోగించుకుంటూ భద్రతా వ్యూహాలు మరియు డేటా రక్షణ విధానాలను నిరంతరం తిరిగి అంచనా వేయాల్సిన అవసరం ఉందని ఆయన నొక్కి చెప్పారు.

భారత ప్రభుత్వ జాతీయ భద్రతా మండలి సెక్రటేరియట్జా యింట్ సెక్రటరీ శ్రీ జి నరేంద్రనాథ్, జాతీయ భద్రత మరియు సైబర్ భద్రతపై కీలకమైన అంతర్దృష్టులను అందించారు, భారతదేశ డిజిటల్ పర్యావరణ వ్యవస్థను భద్రపరచడంపై వ్యూహాత్మక దృక్పథాన్ని అందించారు.

## ఏఐ అధిక ఆర్ఓఐని ఇస్తుందన్న బి2బి మార్కెటర్లు : లింక్డ్ఇన్

ప్రపంచంలోని అతిపెద్ద ప్రొఫెషనల్ నెట్‌వర్క్ మరియు ప్రముఖ బి2బి ప్రకటనల వేదిక అయిన లింక్డ్ ఇన్ నుండి వచ్చిన కొత్త పరిశోధన ప్రకారం, భారతదేశంలోని దాదాపు సగం మంది బి2బి మార్కెటర్లపై ఒత్తిడి తీవ్రమవుతోంది, ఎందుకంటే వారిలో దాదాపు సగం మంది నెలవారీ ప్రాతిపదికన సి-సూట్ ఎగ్జిక్యూటివ్లకు మార్కెటింగ్ ఖర్చును సమర్థించుకోవాల్సి ఉంటుంది. బి2బి కొనుగోలు సైకిల్స్ నిడివి ఎక్కువవుతున్నందున, బి2బి మార్కెటర్లలో ఎక్కువ మంది (89%) ప్రచారం యొక్క దీర్ఘకాలిక ప్రభావాన్ని కొలవడం కష్టమవుతోందని అంటున్నారు.

యుఎస్, యుకె, ఫ్రాన్స్ మరియు భారతదేశంలోని 1,000 కంటే ఎక్కువ బి2బి మార్కెటర్లను సర్వే చేసిన లింక్డ్ఇన్ యొక్క కొత్త 'బి2బి ఆర్ ఓఐ ఇంపాక్ట్' పరిశోధన, కంపెనీ ఆదాయంపైవారి పని ప్రభావాన్ని ప్రదర్శించడానికి మార్కెటర్లు ఎదుర్కొంటున్న, కొనసాగుతున్న ఒత్తిళ్లను హైలైట్ చేస్తుంది. దేశంలోని 84% బి2బి సీఎంఓలు, గత రెండు సంవత్సరాలలో ప్రచారంలపై పెట్టిన పెట్టుబడి పై రాబడి ఆర్ఓఐ నిరూపించడం చాలా ముఖ్యమైనదని చెబుతు న్నారు. "2025లో భారతీయ బి2బి మార్కెటర్లకు ఆర్ ఓఐ ప్రధాన ప్రాధాన్యతగా నిరూపించబడు తున్నందున, సీనియర్ నాయకులతో వారి సంబం ధం మరింత స్పష్టంగా కనిపిస్తుంది" అని లింక్డ్ ఇన్ మార్కెటింగ్ సొల్యూషన్స్, ఇండియా డైరెక్టర్ సచిన్ శర్మ అన్నారు.

ప్రచార రాబడిని మెరుగుపరచడానికి మరియు ఆర్ఓఐని బాగా కొలవడానికి 10 మందిలో 9 మంది ఇప్పటికే ఏఐ సాధనాలను ఉపయోగిస్తున్నారని వివరించారు.

## పబ్లిక్ లిస్టింగ్ కోసం ఫోన్ పే సన్నాహాలు


ఫోన్ పే తన సంభావ్య ఐపిఓకి సంబంధించి సన్నాహక చర్యలను ప్రారంభిస్తున్నట్లు మరియు భారతీయ ఎక్స్ఛేంజీలలో లిస్ట్ చేయాలని యోచిస్తున్నట్లు ప్రకటించింది. ఈ సంవత్సరం తన 10 సంవత్సరాల వార్షికోత్సవాన్ని జరుపుకోనున్న కంపెనీకి ఇది ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది మరియు వినూత్న ఆర్థిక సేవలు మరియు సాంకేతిక పరిష్కారాలతో వందల మిలియన్ల మంది కస్టమర్లకు సేవలందించేలా అభివృద్ధి చెందింది. భారతదేశ ఫిన్ టెక్ పరిశ్రమలో అగ్రగామిగా ఫోన్ పే ఉండటం డిసెంబర్ 2022లో, ఫోన్ పే సింగపూర్ నుండి భారతదేశానికి తిరిగి మారింది మరియు తదనంతరం, దాని కొత్త నాన్-పేమెంట్ వ్యాపారాలు ప్రతి ఒక్కటి పూర్తిగా యాజమాన్యంలోని అనుబంధ సంస్థలుగా స్పష్టమైన కార్పొరేట్ నిర్మాణాన్ని ఏర్పాటు చేసింది. దాని 2023-24 వార్షిక నివేదికలోలి వివరించిన విధంగా, దాని వైవిధ్యమైన వ్యాపార పోర్ట్ ఫోలియోలో ఫోన్ పే బలమైన టాప్-లైన్ మరియు బాటమ్-లైన్ వృద్ధి, దీనిని పబ్లిక్ లిస్టింగ్ కోసం సిద్ధం కావడానికి సరైన సమయంగా చేస్తుంది.

## వస్త్ర దార్శనికతపై నాయకులతో షాహి చర్చలు



న్యూఢిల్లీ : భారతదేశంలోని ప్రముఖ దుస్తుల తయారీదారులు మరియు ఎగుమతిదారులలో ఒకటైన షాహి ఎక్స్పోర్ట్స్, భారత ప్రభుత్వ విజన్ 2047 యొక్క ప్రాముఖ్యతను గుర్తిస్తుంది. ఈ దార్శనికత దేశాన్ని $600 బిలియన్ల వస్త్ర ఎగుమతులతో ప్రపంచ వస్త్ర శక్తి కేంద్రంగా ఉంచడం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ దార్శనికతకు మద్దతుగా, మారుతున్న ప్రపంచ ప్రమాణాలకు అనుగుణంగా స్థిరమైన తయారీ, ఆవిష్కరణ మరియు శ్రామిక శక్తి అభివృద్ధికి షాహి ప్రాధాన్యత ఇస్తూనే ఉన్నారు. షాహి ఎక్స్ పోర్ట్స్ మేనేజింగ్ డైరెక్టర్ మరియు చైర్ పర్సన్ హరీష్ అహూజా మాట్లాడుతూ, "భారతదేశ వస్త్ర రంగం భవిష్యత్తు సహకారం, ఆవిష్కరణ మరియు స్థిరత్వంలో ఉంది. భారత్ టెక్స్ వంటి వేదికలు పరిశ్రమ మరియు విధాన రూపకర్తలు కలిసి పనిచేయడానికి విలువైన అవకాశాలను అందిస్తాయి. మేము ప్రభుత్వ చొరవలను అభినందిస్తున్నాము మరియు ఈ ఉమ్మడి దార్శనికతకు తోడ్పడటానికి అంకితభావంతో ఉన్నామన్నారు.

## హైదరాబాద్‌లో రూట్ మాటిక్ న్యూ ఏజ్ కమాండ్ సెంటర్



హైదరాబాద్ - ఉద్యోగుల ఫ్లీట్ మేనేజ్ మెంట్ మరియు రవాణా ఆటోమేషన్ సాఫ్ట్ వేర్ సొల్యూషన్స్‌లో అగ్రగామిగా ఉన్న రూట్ మాటిక్, తెలంగాణలోని పోకల్వాడలోని మణికొండలో తన అత్యాధునిక హైదరాబాద్ కమాండ్ సెంటర్ను ప్రారంభించినట్లు గర్వంగా ప్రకటించింది, ఇది సజావుగా, సమర్థవంతంగా, సాంకేతికత ఆధారిత మరియు స్థిరమైన కార్పొరేట్ రవాణా పరిష్కారాలకు తన నిబద్ధతను బలోపేతం చేస్తుంది. బెంగళూరు మరియు పూణే తర్వాత భారతదేశంలో కంపెనీ యొక్క మూడవ కమాండ్ సెంటర్గా, కొత్త కేంద్రం ఫ్లీట్ కార్యకలాపాలను నిర్వహించడానికి మరియు ఆప్టిమైజ్ చేయడానికి ప్రత్యేక కేంద్రంగా పనిచేస్తుంది, కార్పొరేట్ క్లయింట్ల కోసం 24 గంటల సేవా విశ్వసనీయతను నిర్ధారిస్తుంది. ప్రారంభోత్సవంలో మాట్లాడుతూ, రూట్మాటిక్ వ్యవస్థాపకుడు & సిఈఓ శ్రీరామ్ కన్నన్ మాట్లాడుతూ, "హైదరాబాద్ కమాండ్ సెంటర్ ప్రారంభం మాకు ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది. ఇది కేవలం కార్యాచరణ కేంద్రం కంటే ఎక్కువ ప్రాతినిధ్యం వహిస్తుంది – ఇది మా క్లయింట్ లకు సాంకేతికత ఆధారిత, స్థిరమైన, సమర్థవంతమైన మరియు నమ్మదగిన రవాణా పరిష్కారాలను అందించాలనే మా వాగ్దానానికి చిహ్నం. నగరం యొక్క కార్పొరేట్ ప్రకృతి దృశ్యం అభివృద్ధి చెందుతున్నప్పుడు, మేము సజావుగా మరియు భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న మొబిలిటీ పరిష్కారాలను అందించడానికి అంకితభావంతో ఉన్నాము. మా కార్యకలాపాలకు కేంద్ర బిందువుగా కమాండ్ సెంటర్ ఉండటంతో, హైదరాబాద్ మరియు వెలుపల కార్పొరేట్ మొబిలిటీ సామర్థ్యం మరియు కస్టమర్ సంతృప్తిలో రూట్మాటిక్ కొత్త ప్రమాణాలను నెలకొల్పడానికి సిద్ధంగా ఉంది." అన్నారు.

## ఏఐతో క్షయ నిర్ధారణ - ఐఎస్‌బి ఎంఉహెచ్ఎం అధ్యయనం

ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ లోని మాక్స్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హెల్త్కేర్ మేనేజ్మెంట్ పరిశోధకులు చేసిన అధ్యయనం, క్షయ నిర్ధారణలో కృత్రిమ మేధస్సు పట్ల ఆరోగ్య సంరక్షణ ప్రదాతల వైఖరిపై గణనీయమైన అంతర్దృష్టులను వెలికితీసింది, ఇది భారతదేశంలో కృత్రిమ మేధస్సు-ఆధారిత ఆరోగ్య సంరక్షణ పరిష్కారాలను అమలు చేయడంలో అవకాశాలు మరియు సవాళ్లను హైలైట్ చేస్తుంది. 'భారతదేశంలోని అనధికారిక ఆరోగ్య సంరక్షణ రంగంలో కృత్రిమ మేధస్సుపట్ల అండర్స్టాండింగ్ ప్రొవైడర్స్ యాటిట్యూడ్ టువార్డ్: సర్వే స్టడీ' అనే పీర్-రివ్యూడ్ జర్నల్లో ప్రచురించబడిన ఈ అధ్యయనం గుజరాత్ మరియు జార?ండ్లోని 406 ఆయుర్వేద, యోగా మరియు నేచురోపతి, యునాని, సిద్ధ మరియు హోమియోపతి (ఆయుష్) మరియు అనధికారిక ఆరోగ్య సంరక్షణ ప్రదాతలను సర్వే చేసింది. 93.7% ప్రొవైడర్లు కృత్రిమ మేధస్సు టిబి నిర్ధారణ ఖచ్చితత్వాన్ని మెరుగుపరుస్తుందని విశ్వసించినప్పటికీ, 69.4% మంది మాత్రమే ఈ సాంకేతికతను స్వీకరించడానికి సిద్ధంగా ఉన్నారని వారు కనుగొన్నారు.

"కృత్రిమ మేధస్సు సామర్థ్యంపై నమ్మకం మరియు దానిని స్వీకరించడానికి సంసిద్ధత మధ్య అంతరం సాంకేతిక ఆధిపత్యం మాత్రమే విజయవంతమైన అమలుకు హామీ ఇవ్వకపోవచ్చని సూచిస్తుంది" అని ఐఎస్బి ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ మరియు అధ్యయనం యొక్క ప్రధాన రచయిత సుమీత్ కుమార్ అన్నారు.

ప్రాంతీయ తేడాలు మరియు ఇప్పటికే ఉన్న ఆరోగ్య సంరక్షణ మౌలిక సదుపాయాలు సాంకేతికతను స్వీకరించడంలో కీలక పాత్ర పోషిస్తాయని ఆయన అన్నారు.

# భాషను బలవంతంగా రుద్దడం లేదు.. కానీ

## మోదీకి స్టాలిన్ లేఖపై కేంద్రమంత్రి పోస్టు

దిల్లీ: కేంద్ర ప్రభుత్వం ఏ భాషను బలవంతంగా రుద్దడం లేదని కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ స్పష్టం చేశారు. విదేశీ భాషపై అతిగా ఆధారపడటం వల్ల విద్యార్థులు భాషాపరమైన మూలాలను తెలుసుకోకుండా పరిమితం చేసినట్లవుతుందన్నారు. జాతీయ విద్యావిధానం ద్వారా ఈ పరిస్థితిని సరిచేసే ప్రయత్నం జరుగుతోందని మంత్రి ఎక్స్ వేదికగా వెల్లడించారు. తమిళ భాష శాశ్వతమని గతంలో ప్రధాని మోదీ చేసిన వ్యాఖ్యను ప్రస్తావించిన మంత్రి.. తమిళ సంస్కృతి, భాషను విశ్వవ్యాప్తం చేసేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. విద్యను రాజకీయం చేయొద్దని విజ్ఞప్తి చేశారు. మోదీ కి గురువారం తమిళనాడు సీఎం లేఖ రాసిన నేపథ్యంలో మంత్రి నుంచి ఈ స్పందన వచ్చింది సమగ్రశిక్షా పథకం కింద రాష్ట్రానికి రూ.2,152 కోట్ల నిధులను వెంటనే మంజూరు చేయాలని ప్రధాని నరేంద్రమోదీని ముఖ్యమంత్రి స్టాలిన్ కోరారు. ప్రధానికి రాసిన లేఖలో.. జాతీయ విద్యా విధానం-2020ని పూర్తిగా అమలు చేసి త్రిభాషా విధానాన్ని ఆమోదించే వరకు తమిళనాడుకు సమగ్ర శిక్షా పథకం కింద నిధులు మంజూరు చేయబోమని కేంద్ర విద్యాశాఖ మంత్రి ఇటీవల వెల్లడించడంపై ఆవేదన వ్యక్తం చేశారు. ఇది రాష్ట్రంలోని విద్యార్థులు, రాజకీయ పార్టీలు, ప్రజల మధ్య ఆవేదన, ఆక్రోశం కలిగించిందని తెలిపారు. సమగ్ర శిక్షా పథకం కింద నిధులు మంజూరు చేయకపోతే ఉపాధ్యాయులకు వేతనం, విద్యార్థులకు సంక్షేమ పథకాలను ముందుకు తీసుకెళ్లే ప్రయత్నాలు దెబ్బతింటాయన్నారు. 2024-25వ ఏడాదికి రాష్ట్రానికి అందాల్సిన రూ.2,152 కోట్లను వెంటనే మంజూరు చేయడానికి చర్యలు చేపట్టాలని కోరారు.



# ఇకపై మన భారతావని గ్లోబల్ పవర్ హౌస్

- వికసిత భారత్' మిషన్‌లో మరో ముందడుగు సోల్
- దేశ సామాజిక జీవితానికి ఆత్మగా మార్చబోతున్న సోల్
- గొప్ప లక్ష్యాలు సాధించడానికి ఇలాంటి సంస్థలు కావాలి
- ప్రతి రంగంలో ఈ వేగాన్ని అందుకనేంత వేగవంతం
- సోల్ నాయకత్వ సదస్సును ప్రారంభించిన ప్రధాని మోదీ



న్యూఢిల్లీ : సోల్ నాయకత్వ సదస్సు తొలి ఎడిషన్ ను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఢిల్లీలో ప్రారంభించారు. ఈ సంస్థ భారత దేశ సామాజిక జీవితానికి ఆత్మగా మారుతుంది అని మోదీ అన్నారు. ఢిల్లీలోని భారత మండపంలో ఈ కార్యక్రమాన్ని మోదీ ప్రారంభించారు. సోల్.. అంటే.. స్కూల్ ఆఫ్ అల్టిమేట్ లీడర్షిప్ అని అర్థం. దీన్ని భారత దేశ సామాజిక జీవితానికి ఆత్మగా మార్చాలని ప్రధాని మోదీ కలలు కంటున్నారు.
ఈ కార్యక్రమంలో మాట్లాడిన మోదీ.. "కొన్ని వేడుకలు మన హృదయానికి దగ్గరగా ఉంటాయి. ఇవాళ్టి కార్యక్రమం అలాంటి వాటిలో ఒకటి. దేశాన్ని నిర్మించడానికి.. పౌరులు మరింత బెటర్గా అభివృద్ధి చెందడం అత్యవసరం. ఏవైనా గొప్ప లక్ష్యాలు సాధించడానికీ, విస్తారంగాచెయ్యడానికీ, ఇలాంటి సంస్థను తప్పని సరిగా ఏర్పాటు చేసుకోవాలి" అని అన్నారు.
"ప్రతి రంగంలో అసాధారణమైన నాయకుల అభివృద్ధి చాలా కీలకమైనది. కాలానుగుణంగా ఇది అవసరం. అందుకే స్కూల్ ఆఫ్ అల్టిమేట్ లీడర్షిప్ స్థాపన అనేది అభివృద్ధి చెందిన భవిష్యత్తు వైపు భారతదేశ ప్రయాణంలో ఒక ముఖ్యమైన, ప్రధానమైన అడుగు. సోయల్ ' అనే పేరు యాదృచ్ఛికం కాదు. ఈ సంస్థ భారతదేశ సామాజిక జీవితానికి ఆత్మ అవుతుంది" అన్నారు మోదీ.
'వికసిత భారత్' మిషన్లో సోల్ స్థాపన, అభివృద్ధి ఒక ముందడుగు అని ప్రధాని మోదీ తెలిపారు. "భారతదేశం గ్లోబల్ పవర్హౌస్గా ఎదుగుతోంది, ప్రతి రంగంలో ఈ వేగాన్ని వేగవంతం చేయడానికి మనకు ప్రపంచ స్థాయి నాయకులు కావాలి" అని మోదీ కోరారు.
న్యూఢిల్లీలో జరిగిన రెండు రోజుల సమ్మేళనానికి హాజరైన భూటాన్ ప్రధాని షెరింగ్ టోబ్గే ఈ కార్యక్రమంలో ప్రసంగిస్తూ, "నాయకత్వం గురించి నేను నేర్చుకోలేదు. కనీసం దానికి అర్హత కూడా నాకు లేదు. నేను ఇక్కడికి ఓ విద్యార్థిలా వచ్చాను. నేర్చుకోవడానికి వచ్చాను. ఇదే నేను మొదటి నుంచి చెప్పాలనుకుంటున్నది" అని అన్నారు.
ప్రధాని మోదీ నాయకత్వాన్ని మెచ్చుకుంటూ టోగే ఏమన్నారంటే.. "ప్రధాని మోదీ, ఎప్పుడూ నాకు మార్గనిర్దేశం చేస్తారు. సహాయం చేసే అన్నయ్య లాంటి ప్రతిరూపాన్ని నేను మీలో చూస్తున్నాను. ప్రధానమంత్రి, నా అన్నయ్య, మీరు మీ విజ్ఞత, ధైర్యం, దయగల నాయకత్వంతో కేవలం 10 సంవత్సరాలలో భారతదేశాన్ని ప్రగతి పథంలో నడిపించారు" అని మెచ్చుకున్నారు.
ఇలా ఈ సదస్సు ఇప్పుడు ఇండియాలో హాట్ టాపిక్ అయ్యింది. కేంద్ర ప్రభుత్వం ఇక ఈ సోల్ని మరింత ముందుకు తీసుకెళ్తూ.. ముమ్ముందు.. మరిన్ని ఎడిషన్లు నిర్వహించే అవకాశాలు ఉన్నాయి.

# భారత ప్రధాని నాకు పెద్దన్న

- ప్రపంచంలోనే గొప్ప నేత మోదీ
- నరేంద్ర మోదీ నుంచి నాయకత్వ పాఠాలు నేర్చుకునే అవకాశం దొరికింది
- 'సోల్' లీడర్షిప్ కాన్క్లేవ్‌లో భూటాన్ ప్రధాని షెరింగ్ తోబ్గే




డిల్లీ : భారత ప్రధాని నరేంద్ర మోదీ తనకు పెద్దన్న వంటి వారని భూటాన్ ప్రధాని షెరింగ్ తోబ్గే అన్నారు. దిల్లీలో నిర్వహించిన 'సోల్' లీడర్షిప్ కాన్క్లేవ్లో పాల్గొని ప్రసంగించారు. అధికారంలోకి వచ్చిన కొత్తలో నాయకత్వం గురించి ఏమీ తెలిసేది కాదని.. అందుకు తాను అర్హుడిని కాదని అనుకునేవాడినని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం భారత్ పర్యటనకు ఓ విద్యార్థిగా వచ్చానని అన్నారు. దీనిద్వారా ప్రపంచంలోనే గొప్ప నేతగా పేరొందిన నరేంద్రమోదీ నుంచి నాయకత్వ పాఠాలు నేర్చుకొనే అవకాశం కలిగిందని ఆనందం వ్యక్తంచేశారు. ఇది తనకు దొరికిన గొప్ప సదావకాశమని అన్నారు.
ప్రధాని నరేంద్ర మోదీ విజ్ఞత, ధైర్యం, ముందుచూపుతో కేవలం పదేళ్లలో భారతదేశాన్ని ప్రగతిపథంలో నడిపించారని అన్నారు. ప్రస్తుతం ప్రపంచదేశాలు భారత్ వైపు చూస్తున్నాయని పేర్కొన్నారు. నాయకత్వం అనేది కేవలం బిరుదుల్లో ఉండదని.. వారు చూసే దృష్టికోణంలో ఉంటుందని అన్నారు. చరిత్ర కూడా ఇదే చెబుతోందని అన్నారు. ప్రపంచంలో గొప్ప నాయకులుగా పేరుపొందిన వారు కేవలం ఒక సంస్థకు లేదా దేశానికి మాత్రమే నాయకత్వం వహించలేదని.. ఓ విప్లవం, అభివృద్ధికి నాయకత్వం వహించారని అన్నారు. సరైన నాయకులు తమ దేశాన్ని ఉన్న స్థితి నుంచి ఉన్నత స్థితికి తీసకువెళ్లగలరని.. అటువంటి నాయకుడే ప్రధాని మోదీ అని ప్రశంసలు కురిపించారు.
ఈ కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడుతూ.. వికసిత్ భారత్ లక్ష్యాన్ని చేరుకోవడంలో స్కూల్ ఆఫ్ అల్టిమేట్ లీడర్ షిప్ ముఖ్యపాత్ర పోషిస్తుం దని అన్నారు. భారత పాలన, విధాన రూపకల్పనను ప్రపంచస్థాయికి తీసుకువెళ్లడానికి దేశ ప్రజలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. దేశ అభివృద్ధిలో మానవ వనరులు కీలకపాత్ర పోషిస్తాయని తెలిపారు. మన వ్యక్తిగత అభివృద్ధి గురించి ఆలోచిస్తే.. కేవలం మనమే బాగుపడతామని అన్నారు. అదే ఇతరుల గురించి ఆలోచిస్తే దేశానికి ఉపయోగపడే ఎందరో నాయకులను తయారుచేయొచ్చని పేర్కొన్నారు.





# బోలే బాబాకు క్లీన్ చీట్

- తొక్కిసలాటలో 121 మంది మృతి..
- బాబా దోషి కాదన్న జ్యుడిషియల్ కమిషన్
- పోలీసుల నిర్లక్ష్యం కారణంగానే దారుణం
- తప్పునకు బాధ్యత నిర్వహాకులదేనని తేల్చిచెప్పిన కమిషన్



లక్నో, ఫిబ్రవరి 21: ఉత్తరప్రదేశ్ లోని హత్రాస్ లో జరిగిన తొక్కిసలాట ఘటనలో 121 మంది మృతి చెందారు. ఈ ఘటనలో బోలే బాబాకు జ్యుడిషియల్ కమిషన్ క్లీన్ చిట్ ఇచ్చినట్లు తెలుస్తోంది. ఈ తొక్కిసలాట ఘటన పోలీసుల నిర్లక్ష్యం కారణంగా చోటు చేసుకుందని జ్యుడిషియల్ కమిషన్ ఆరోపించింది.

ఈ ఘటనకు బాధ్యులు కార్యక్రమ నిర్వాహకులేనని జ్యుడిషియల్ కమిషన్ స్పష్టం చేసింది. ఇక అదే సమయంలో ఈ తరహా ఘటనలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా ఉండేందుకు పలు కీలక సూచనలు సైతం జ్యుడిషియల్ కమిషన్ చేసింది.
ఇటువంటి కార్యక్రమాలు చేపట్టినప్పుడు ఆ యా వేదికలను పోలీస్ ఉన్నతాధికారులు పరిశీలించాలని స్పష్టం చేసింది.
ఈ తరహా కార్యక్రమాల ఏర్పాటుకు అనుమతి కోరినప్పుడు.. నిర్వహాకులు తప్పని సరిగ్గా నిబంధనలు పాటించేలా చూడాలని పేర్కొంది. తద్వారా ఈ తరహా ఘటనలు నివారించవచ్చని సూచించింది. అదే సమయంలో ఓ వేళ.. నిర్వహాకులు ఉల్లంఘనలకు పాల్పడితే చర్యలు తీసుకునేలా నిబంధనలు ఉండాలని జ్యుడిషియల్ కమిషన్ స్పష్టం చేసింది.
2024, జులై 2వ తేదీన సికంద్రారావులోని ఫుల్లెరాయ్ మొఘుట్ గఢి గ్రామంలో నారాయణ్ సకారి హరి బోలే బాబా అలియాస్ సురజ్ పాల్ సత్సంగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం ముగిసిన అనంతరం ఆయన వెళ్లిపోయే సమయంలో.. బోలే బాబా పాద దూళిని కోసం జనం ఒక్కసారగా పరుగెత్తారు. దీంతో తొక్కిసలాట చోటు చేసుకుంది. ఈ ఘటనలో 121 మంది మరణించారు. ఈ కేసులో 11 మందిని పోలీసులు అరెస్ట్ చేసి.. జైలుకు తరలించారు.
ఈ ఘటనపై యూపీలోకి యోగి ప్రభుత్వం స్పందించింది. ఈ తొక్కిసలాట ఘటన వెనుక ఏమైనా కుట్ర కోణం ఉందా అనే అంశంపై దర్యాప్తు చేపట్టాలంటూ జులై 3వ తేదీన.. ముగ్గురు సభ్యులతో జ్యుడిషియల్ కమిషన్ను ఏర్పాటు చేస్తున్నట్లు యోగి ప్రభుత్వం ప్రకటించింది. మరోవైపు.. ఈ కార్యక్రమం నిర్వహాణలో ముఖ్య సేవాదార్ దేవ్ ప్రకాశ్ మధుకర్తోపాటు పలువురు సేవాదార్లపై వివిధ సెక్షన్ల కింద పోలీసులు పలు కేసులు నమోదు చేశారు.
పశ్చిమ ఉత్తరప్రదేశ్ లోని ప్రముఖ సన్యాసుల్లో సంత్ నారాయణ్ సకారి హరి ఒకరు. నిత్యం తెల్ల దస్తులతోపాటు టై కట్టుకొని సత్సంగ్ కార్యక్రమాల్లో ఆయన ప్రవచనాలు చెబుతుంటారు. ఈ సత్సంగ్ కార్యక్రమాలకు ఆయన తన సతీమణితో కలిసి వస్తారు. ఆయన ప్రవచనాలు చెప్పే సమయంలో.. ఆయన భార్య పక్కనే కూర్చొని ఉంటారు. అయితే సంత్ నారాయణ్ సకారి హరి.. గతంలో ఇతా జిల్లాలోని బహదూర్ నగర్లో పోలీస్ శాఖలో చిన్న స్థాయి ఉద్యోగిగా విధులు నిర్వర్తించే వారు.
1990లో ఆయన ఆ ఉద్యోగానికి రాజీనామా చేసి.. బాబాగా అవతారం ఎత్తారు. అయితే కోవిడ్ సమయంలో.. ఆయన పలు సత్సంగ్లు నిర్వహించే వారు. అలా ఆయన సత్సంగ్ కార్యక్రమాలకు ప్రజాదరణ ఏర్పడింది. ఇంకోవైపు నారాయణ్ హరికి రాజకీయంగా మంచి పలుకుబడి ఉన్నట్లు ఓ ప్రచారం సైతం సాగుతోంది. పలు సందర్భాల్లో ఆయన నిర్వహించిన సత్సంగ్ లకు వారు సైతం ముఖ్య అతిథిగా హాజరైనట్లు ఓ చర్చ సైతం సాగుతోంది

# స్టూడెంట్స్‌కి ఫ్రీ స్కూటీ - యోగీ సర్కార్ సూపర్ స్కీమ్



లక్నో: దాదాపు రూ.8 లక్షల కోట్లతో బడ్జెట్ ప్రవేశపెట్టి ఉత్తర్ ప్రదేశ్ ప్రభుత్వం కీలక కేటాయింపులు చేసింది. వాటిలో చదువులో ప్రతిభావంతులైన విద్యార్థినుల కోసం ఉచిత స్కూటీ పథకానికి కేటాయింపులు చేసింది. దీంతో.. రాష్ట్రంలోని విద్యాసంస్థల్లో చదువుతూ, మంచి మార్కులు సాధించిన విద్యార్థినులకు ప్రభుత్వం ప్రోత్సాహకంగా స్కూటీని అందించనుంది.
2022 లో అసెంబ్లీ ఎన్నికల సమయంలో యోగీ ఆదిత్యానాథ్ నేతృత్వంలోని భారతీయ జనతా పార్టీ అక్కడ ప్రకటించిన ఎన్నికల హామీల్లో ఈ పథకం ఓ భాగం.
దీంతో.. ఎన్నికల హామిని అమలు చేసేందుకు యూపీ సీఎం యోగి అదిత్యానాథ్ నిర్ణయించారు. దాంతో..ఆర్థిక శాఖ మంత్రి సురేష్ ఖన్నా.. తన బడ్జెట్ ప్రతిపాదనలో ఈ స్కూటీ పంపిణీ పథకానికి నిధులు కేటాయింపులు చేశారు.
ఎన్నికల సమయంలో రాష్ట్రంలోని ప్రతిభావంతులైన ఆడపిల్లలు, కాలేజీలకు సులువుగా వెళ్లివచ్చేలా స్కూటీలను అందిస్తామంటూ యోగీ అదిత్యా నాథ్ ప్రకటించారు. ఆమేరుకు ప్రస్తుత బడ్జెట్లో రూ.400 కోట్లు కేటాయింపులు చేశారు. త్వరలోనే రాష్ట్రంలో ఈ పథకాన్ని అమల్లోకి తీసుకు వస్తామని తెలిపిన ప్రభుత్వం.. మెరిటోరియస్ ఆడపిల్లలకు స్కూటీని అందించే పథకానికి మహారాణి లక్ష్మీ బాయి పేరు పెట్టినట్లు వెల్లిడించారు.
2022 ఎన్నికలకు ముందు బీజేపీ ప్రకటించిన లోక్ కళ్యాణ్ సంకల్ప్ పత్రలో ఈ వాగ్దానం చేశారు. ఈ పథకం లక్ష్యం ప్రతిభ చూపే బాలికలు, ముఖ్యంగా ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలు చెందిన ఆడపిల్లలను కాలేజీ చదువులకు ప్రోత్సహించడమే అని యోగీ వెల్లడించారు. ప్రభుత్వం అందించే స్కూటీ కారణంగానైనా.. చదువుల్ని మధ్యలోనే నిలిపివేయకుండా.. ధైర్యంగా కాలేజీలకు వెళ్లివస్తారంటూ పేర్కొన్నారు.

**అర్హతలు ఏంటంటే..**

ఈ స్కూటీ పథకాన్ని అందుకోవాలి అంటే దరఖాస్తు చేసుకునే విద్యార్థి కచ్చితంగా ఉత్తరప్రదేశ్ నివాసి అయి ఉండాలని, ఇంటర్మీడియట్‌లో మంచి మార్కులు సాధించి ఉండాలని అధికారులు తెలిపారు. ఆ మార్కుల మెరిట్ ఆధారంగానే స్కూటీలు అందజేయ నున్నట్లు ప్రకటించారు. అలాగే.. గ్రాడ్యుయే షన్, పోస్ట్ గ్రాడ్యుయేషన్లో మంచి పనితీరు ఆధారంగా ఎంపిక ఉంటుంది.
ఈ పథకానికి దరఖాస్తు చేసుకునే విద్యార్థినిల కుటుంబ వార్షిక ఆదాయం రూ.2.5 లక్షలకు మించకూడదని స్పష్టం చేశారు. అంటే.. మధ్యతరగతి, పేద కుటుంబాల్లోని పిల్లలను ఉన్నత విద్య వైపు ప్రోత్సహించడం, గ్రాడ్యుయే షన్ స్థాయిలో ఉత్తమంగా రాణించేలా ప్రోత్సహిం చేందుకే అని తెలిపుతున్నారు.
ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవడానికి కావాల్సిన పత్రాలపైనా అధికారులు స్పష్టత నిచ్చారు. విద్యార్థునిలు ఆధార్ కార్డు, చిరునామా రుజువు, పాస్ పోర్ట్ సైజు ఫోటోతో పాటుగా వయస్సు ధృవీకరణ పత్రాన్ని సమర్పించాల్సి ఉంటుందని తెలుపుతున్నారు.
అలాగే.. 10వ, 12వ మార్కుల షీటును ఈ పథకం కింద అప్లై చేసుకునేటప్పుడు అధికారులకు అందజేస్తే.. అందులోని మార్కులను నమోదు చేసుకుని, మెరిట్ జాబితాను రూపొందించనున్నట్లు తెలి పారు. అలాగే.. అప్లై చేసే విద్యార్థులంతా తప్పనిసరిగా బ్యాంక్ ఖాతా వివరాలు అందజేయాలని తెలుపుతున్నారు. అధికారులకు దరఖాస్తును సమర్పించి, రసీదును భద్రంగా ఉంచుకోవాలని తెలిపిన అధికారుల.. ప్రభుత్వం డేటా వెరిఫికేషన్ తర్వాత మెరిట్ జాబితాను విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. అందులో పేరున్న ద్యార్థినులకు ఉచితంగా స్కూటీ అందజేయ నున్నట్లు తెలిపారు.

## "భాషా" ప్రాతిపదికన సమాజ విభజన యత్నం


- ప్రతి భాష ఒకదానికొకటి సుసంపన్నం చేసినవే
- 98వ అఖిల భారతీయ మరాఠీ సాహిత్య సమ్మేళన్ ప్రారంభోత్సవ సభలో ప్రధాని మోదీ



న్యూఢిల్లీ: "హిందీ" వివాదంపై కేంద్రం, తమిళనాడు సర్కార్ మధ్య తీవ్ర మాటల యుద్ధం జరుగుతోంది. హిందీని తమపై బలవంతంగా రుద్దే ప్రయత్నం జరుగుతోందని ఆ రాష్ట్ర సీఎం ఎంకే స్టాలిన్, రూలింగ్ పార్టీ డీఎంకే నేతలు ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రధాని నరేంద్రమోడీ సంచలన ప్రకటన చేశారు. "భాషా ప్రాతిపదికన సమాజాన్ని విభజించే ప్రయత్నాలకు దూరంగా ఉండాలి' అని సూచించారు. భారతీయ భాషల మధ్య ఎప్పుడూ శత్రుత్వం లేదని, ప్రతి భాష ఒకదానికొకటి సుసంపన్నం చేసిందని, భాషాశాస్త్రం ఆధారంగా వివక్ష చూపే ప్రయత్నాలకు తగిన సమాధానం ఇచ్చిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శుక్రవారం అన్నారు. 98వ అఖిల భారతీయ మరాఠీ సాహిత్య సమ్మేళన్ ప్రారంభోత్సవంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. మరాఠీ ధైర్యం, సున్నితత్వ, సమానత్వం,అందాన్ని ప్రతిబింబించే పూర్తి భాష అని ప్రశంసించారు. భాషల ఆధారంగా విభజనలు సృష్టించడానికి ప్రయత్నాలు జరిగినప్పుడు, భారతదేశ ఉమ్మడి భాషా వారసత్వం తగిన సమాధానం ఇచ్చిందని ఆయన అన్నారు."దురభిప్రాయాల నుంచి మనల్ని మనం దూరం చేసుకుని, అన్ని భాషల్ని స్వీకరించి, సుసంపన్నం చేసుకోవడం మన సామాజిక బాధ్యత" అని ప్రధాని అన్నారు. భారతదేశం నిరంతరం అభివృద్ధి చెందుతూ, కొత్త ఆలోచనలను స్వీకరించి, కొత్త మార్పులను స్వాగతించడం వల్ల ప్రపంచంలోనే అత్యంత పురాతనమైన నాగరికతలలో ఒకటి అని మోదీ అన్నారు. భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద భాషా వైవిధ్యం కలిగి ఉందనే మాట వాస్తవం దీనికి నిదర్శనమని, భాషా వైవిధ్యం మన ఐక్యతకు అత్యంత ప్రాథమిక ఆధారం అని మోదీ అన్నారు. జాతీయ విద్యా విధానం(NEP) అమలు దేశవ్యాప్తంగా త్రిభాషా సూత్రాన్ని విధించే ప్రయత్నంలో తమపై హిందీని రుద్దే ప్రయత్నం చేస్తున్నారని తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ ఆరోపించిన నేపథ్యంలో ప్రధాని వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. మరాఠీ భాషకు శాస్త్రీయ హోదా వచ్చిన తర్వాత దేశ రాజధానిలో మూడు రోజుల అఖిల భారతీయ మరాఠీ సాహిత్య సమ్మేళనం జరుగుతోంది. ప్రారంభోత్సవ కార్యక్రమానికి శరద్ పవార్, మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ హాజరయ్యారు.

## ఉగ్రవాదానికి భారత్ వ్యతిరేకం

- దేశాల మధ్య వివాదాలు.. విచ్ఛిన్నానికి దారితీయొద్దు
- రాబోయేకాలంలో భౌగోళిక రాజకీయ పరిస్థితులపై కృత్రిమ మేథ ప్రభావం
- కేంద్ర విదేశాంగశాఖ మంత్రి ఎస్. జైశంకర్



న్యూఢిల్లీ : ఏ కోణంలో చూసినా ప్రపంచ రాజకీయ పరిస్థితి సంక్లిష్టంగానే ఉందని విదేశాంగ మంత్రి జైశంకర్ పేర్కొన్నారు. రాబోయే కాలంలో కృత్రిమ మేథ, ఎలక్ట్రిక్ వాహనాలు, అంతరిక్షం, డ్రోన్లు, గ్రీన్ హైడ్రోజన్ వంటి అంశాల్లో భౌగోళిక రాజకీయ పరిస్థితుల ప్రభావం కచ్చితంగా ఉంటుందని అభిప్రాయం వ్యక్తంచేశారు. ప్రస్తుతం సంఘర్షణ పరిస్థితులు, ఆర్థిక ఒత్తిళ్లు, ఆహార భద్రత, కొవిడ్ మహమ్మారి సవాళ్లు, వాతావరణ ఆందోళనలను ప్రపంచ దేశాలు ఎదుర్కొంటున్నాయన్నారు. జీ 20 మన ఆసక్తులు, సంస్కృతులు, దృక్పథాల వైవిధ్యాన్ని సంగ్రహిస్తుందన్నారు. దక్షిణాఫ్రికా పర్యటనలో ఉన్న విదేశాంగ మంత్రి జీ20 విదేశాంగ మంత్రుల సమావేశంలో పాల్గొని ప్రసంగించారు. ఈ సమస్యలను ఎదుర్కోవడంలో, ప్రపంచ దేశాల ఎజెండాను ముందుకు తీసుకువెళ్లడంలో జీ20 కీలకపాత్ర పోషిస్తుందని అన్నారు. ఈ సమాఖ్యను కాపాడుకోవడం ప్రపంచ దేశాల తక్షణ కర్తవ్యమని అన్నారు. ప్రపంచ దేశాల మధ్య విభేదాలు వివాదాలుగా మారి విచ్ఛిన్నానికి దారితీయకూడదని పేర్కొన్నారు. పశ్చిమాసియా ఘర్షణలు, సముద్ర భద్రత, ఉక్రెయిన్ వివాదం, ఇండో-పసిఫిక్, యూఎన్ (UN) సంస్కరణలపై భారతదేశ వైఖరిని జైశంకర్ తెలిపారు. గాజా కాల్పుల విరమణ, బందీల విడుదలను దేశం స్వాగతిస్తోందని అన్నారు. భారత్ ఎప్పుడూ ఉగ్రవాదాన్ని ప్రోత్సహించదని.. మానవతా సహాయానికి మద్దతు ఇస్తుందని పునరుద్ఘాటించారు.

## ఒక్క రోజు కాలేదు.. అప్పుడే విమర్శలా?


# ఢిల్లీ సీఎం రేఖా గుప్తా



దిల్లీ: భాజపా ఎన్నికల వాగ్దానాలను నెరవేర్చలేదంటూ దిల్లీ మాజీ సీఎం ఆతిశీ చేసిన విమర్శలను కొత్త సీఎం రేఖా గుప్తా (Rekha Gupta) తిప్పికొట్టారు. "కాంగ్రెస్ 15 ఏళ్లు, ఆప్ 13 ఏళ్లు దిల్లీని పాలించాయి. ఇన్నేళ్లపాటు మీరేం చేశారో చూసుకోకుండా.. అధికారంలోకి వచ్చి ఒక్కరోజు కూడా కానీ మాపై విమర్శలు చేస్తారా..? మొదటిరోజే మేం క్యాబినెట్ సమావేశం జరిపాం. బాధ్యతలు స్వీకరించిన వెంటనే ఆయుష్మాన్ భారత్ యోజనను అందుబాటులోకి తీసుకువచ్చాం. దాంతో ప్రజలకు రూ.10లక్షల మేర వైద్యసహాయం అందనుంది. ఈ పథకాన్ని ఆప్ అమలు చేయలేదు. మమ్మల్ని ప్రశ్నించే హక్కు వారికి లేదు. ప్రధాని మోదీ నాయకత్వంలో దిల్లీ తన హక్కులన్నీ పొందుతుంది. ముందు మీరు మీ పార్టీ గురించి చూసుకోండి. ఎంతోమంది మీ పార్టీని వీడాలని చూస్తున్నారు. కాగ్ రిపోర్ట్ను అసెంబ్లీలో పెడితే అందరి జాతకాలు బయటపడతాయని ఆందోళన చెందుతున్నారు" అని రేఖ దుయ్యబట్టారు. దిల్లీలో మహిళలకు నెలకు రూ.2,500 ఆర్థికసాయం అందించే పథకాన్ని మొదటి క్యాబినెట్ సమావేశంలో ఆమోదిస్తామని భాజపా హామీ ఇచ్చిందని, కానీ మొదటిరోజే దానిని ఉల్లంఘించిందని ఆతిశీ విమర్శించారు. దీనిపైనే సీఎం స్పందన వచ్చింది. నిన్న రామ్ లీలా మైదానంలో భారీ భద్రతా ఏర్పాట్ల మధ్య వైభవంగా నిర్వహించిన కార్యక్రమంలో దిల్లీ 9వ ముఖ్యమంత్రిగా రేఖాగుప్తా ప్రమాణం చేసిన సంగతి తెలిసిందే. ప్రమాణ కార్యక్రమం ముగిసిన వెంటనే ఆమె సచివాలయానికి వెళ్లి బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడుతూ.. అంతర్జాతీయ మహిళా దినోత్సవం మార్చి 8 నాటికి అర్హులైన మహిళల బ్యాంకు ఖాతాల్లో నెలవారీ ఆర్థిక సహాయం రూ.2,500 జమ చేస్తామని తెలిపారు. దిల్లీ అభివృద్ధి కోసం ఒక్కరోజు కూడా వృథా చేయకుండా శ్రమిస్తామన్నారు. పెండింగ్లో ఉన్న 14 కాగ్ రిపోర్టులను అసెంబ్లీ తొలి సమావేశాల్లోనే సభలో ప్రవేశపెడతామని చెప్పారు. ఆమె అధ్యక్షతన దిల్లీ సచివాలయంలో గురువారం రాత్రి 7 గంటల సమయంలో తొలి మంత్రివర్గ భేటీ జరిగింది. అనంతరం మంత్రులందరితో కలిసి యమునా ఘాట్ వద్దకు వెళ్లి హారతి నిర్వహించారు.

## మిర్చికి రూ.11,600కు పైగా మద్దతు ధర ఇవ్వాలి

### కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌తో కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు భేటీ



దిల్లీ: ఏపీలోని మిర్చి రైతులను ఆదుకోవాలని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్సింగ్ చౌహాన్ను కోరామని కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్నాయుడు తెలిపారు. మిర్చికి రూ.11,600 పైగా మద్దతు ధర ఇవ్వాలని కేంద్రాన్ని విజ్ఞప్తి చేశామన్నారు. దిల్లీలో కేంద్ర వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో జరిగిన కీలక సమావేశం అనంతరం మీడియాతో ఆయన మాట్లాడారు. "మిర్చి ఎగుమ తులు, ఏపీ మిర్చికి అంతర్జాతీయ మార్కెట్ కల్పించే అంశంపై భేటీలో చర్చించాం. సమస్య చెప్పిన వెంటనే కేంద్ర మంత్రి శివరాజ్సింగ్ చౌహాన్ స్పందించారు. ఎగుమతిదారులతో మాట్లాడి నిర్ణయం తీసుకుంటామన్నారు. మార్కెట్ ధర, ఉత్పత్తి ఖర్చుకు మధ్య తేడా పరిశీలిస్తామన్నారు. ఏపీలో మిర్చి రైతులు కష్టాల్లో ఉన్నారని చెప్పాం. రాయలసీమ, గుంటూరు, పల్నాడు జిల్లాల మిర్చి రైతులకు లబ్ధి కలిగేలా అన్ని చర్యలు తీసుకుంటాం" అని రామ్మోహన్ నాయుడు తెలిపారు.



# పోలేపల్లి ఎల్లమ్మ తల్లిని దర్శించుకున్న సీఎం రేవంత్ రెడ్డి

**అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించిన సీఎం రేవంత్ రెడ్డి**

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్(ఫిబ్రవరి 21):వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గం దుద్యాల్ మండలం పోలేపల్లిలో ప్రసిద్ది చెందిన ఎలమ్మ తల్లి దేవాలయాన్ని సీఎం హోదాలో రేవంత్ రెడ్డి మొదటిసారిగా సందర్శించారు.ఎల్లమ్మ దేవాలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం సిడి కార్యక్రమం నిర్వహించారు.సిడి కార్యక్ర మంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొని అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.సీఎం రేవంత్ రెడ్డికి ఆయల పూజారులు వేద పండితులచే ఆశీర్వచనం అందించారు.ఎల్లమ్మ దర్శనం కోసం పోలెపల్లికి విచ్చేసిన రేవంత్ రెడ్డికి జిల్లా అధికారులైన కలెక్టర్ ప్రతీక్ జైన్,అదనపు కలెక్టర్ లింగ్యానాయక్,ఐజి సత్యనారాయణ,ఎస్పీ నారాయణ రెడ్డిలు మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు.ఆలయానికి విచ్చేసిన సీఎం రేవంత్ రెడ్డికి దేవాదాయ కమిషనర్ శ్రీధర్ పుష్ప గుచ్చం అందజేసి వేదపండితులచే పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు దామోదర రాజనర్సింహ, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జూపల్లి కృష్ణారావు,ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి,రాష్ట్ర పోలీస్ కార్పోరేషన్ ఛైర్మెన్ గురునాథ్ రెడ్డి,డిసిసి అధ్యక్షుడు,పరిగి ఎమ్మెల్యే టి.రాంమ్మోహన్ రెడ్డి,తాండూరు,చేవెళ్ల ఎమ్మెల్యేలు బుయ్యని మనోహర్ రెడ్డి,కాలె యాదయ్య,కలెక్టర్ ప్రతీక్ జైన్,సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్,అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్,ఎస్పీ కె.నారాయణ రెడ్డి,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ రాజేష్ రెడ్డి, దేవాలయ చైర్మెన్ జయరామ్, ఇ ఓ రాజేందర్ రెడ్డి,కొడంగల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నందారం ప్రశాంత్,తదితరులు ఉన్నారు.

# ఎన్టీఆర్ వైద్య సేవ స్థానంలో ఇన్సూరెన్స్

- ఒక్కో కుటుంబానికి రూ.25 లక్షల వరకు వైద్య సేవలు
- ఆరు గంటల్లోనే చికిత్సకు అనుమతిచ్చేలా ఏర్పాట్లు
- అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో స్పెషాలిటీ ఆస్పత్రులు
- పీపీపీ పద్ధతిలో మెడికల్ కాలేజీల నిర్వహణ
- కసరత్తు చేస్తున్న కూటమి సర్కారు : మంత్రి సత్యకుమార్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: ఏపీలోని పేదలు అందరికీ ఉచిత ఆరోగ్యబీమా కల్పించేందుకు సర్కారు కసరత్తు చేస్తోంది. ఎన్టీఆర్ వైద్య సేవ స్థానంలో ఒక్కో కుటుం బానికి ఏడాదికి రూ.25 లక్షల విలువైన వైద్యసే వలు అందించేందుకు సిద్ధమవుతోంది. అది కూడా. అస్పత్రిలో చేరిన ఆరుగంటల్లోనే చికిత్సకు అనుమతి లభించనుంది. బీమా నగదు చెల్లింపులు కూడా వేగంగా పూర్తికానున్నాయి. గతేడాది జూన్ లో కూటమి ప్రభుత్వం ఏర్పడింది. అప్పటి నుంచి వైద్య ఆరోగ్య శాఖకు సంబంధించి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పలు సమీక్ష సమావేశాలు నిర్వహించారు. ప్రజలకు మెరుగైన ప్రభుత్వ వైద్య, సేవలు, వైద్య, ఆరోగ్య శాఖ పర్యవేక్షణ, పరిపాలనను పటిష్టం చేయాలనే ఆయన ఆలోచనలకు అనుగుణంగా వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ 30 అంశాలతో కూడిన అజెండాను రూపొం దించారు. వీటిని నిరంతరం పర్యవేక్షిస్తూ, పనితీరు, ఫలితాలను సమీక్ష జరపాలని ఆయన ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎంటీ కృష్ణబాబును ఆదే శించారు. అందులో భాగంగా అన్ని అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాల్లో స్పెషాలిటీ ఆస్పత్రుల నిర్మాణం. హైబ్రిడ్ విధానంలో రూ.25 లక్షల బీమాను డాక్టర్ ఎన్టీఆర్వైద్యసేవ ట్రస్ట్ ద్వారా త్వరలో ప్రవేశపెట్టనున్నారు. విధానంలో 10 ప్రభుత్వ వైద్య కళాశాలల నిర్వహణను చేపట్టనున్నారు.

చంద్రబాబు ఆలోచనలకు అనుగుణంగా...

సీఎం ఆలోచనల మేరకు ఈ అజెండాలో ఇంకా పలు అంశా లను పొందుపరిచారు. ఆరోగ్య రంగానికి సంబంధించి స్వర్ణాంధ్ర-2047 విజన్ పత్రంలోని లక్ష్యాల్ని ప్రజలకు తెలిపి లక్ష్య సాధన ప్రజలను భాగస్వాములుగా చేస్తారు. వాట్సాప్ ద్వారా ప్రజలకు అందించే వైద్య సేవలను గుర్తించి చర్యలను చేపడతారు. త్వరితగతిన నిర్ణయాలను తీసుకునేందుకు అవసరమైన వికేంద్రీకరణ జరగనుంది. వైద్య సేవల్లో కృత్రిమ మేథ పూర్తి వినియోగ అవకాశాల్ని గుర్తింపు, డిజిటల్ వైద్య సేవల్ని విస్తృతం చేస్తారు. వైద్యులు, ఇతర సిబ్బంది ఖాళీలను భర్తీ చేయడం, వివిధ పథకాల కింద కేంద్ర ప్రభుత్వ సాయాన్ని రాబట్టడం, వివిధ విభాగాధిపతులు, వైద్యులు, అధికారుల పనితీరును నిష్పక్షపాత ఫలితాల ప్రాతిపదికన మదింపు చేస్తారు. వివిధ స్థాయిల్లో జవాబుదారీతనం కోసం పటిష్ట చర్యలు, పర్యవేక్షణ చేపట్టనున్నారు. వైద్య ఆరోగ్య రంగంలో అవినీతిని రూపుమాపి, విభాగాధిపతులు, వివిధ పథకాల నోడల్ అధికారులు పథకాల అమలు, పనితీరుపై నెలవారీ నివేదికల్ని అందించాల్సి ఉంటుంది. ప్రజల్లో శుభ్రత, ఆరోగ్య అలవాట్లను పెంచడానికి కార్యాచరణ రూపొందిస్తారు. రాష్ట్రం, దేశ విదేశాల్లో ఆరోగ్య సేవల తీరును మదింపు చేసి సేవల నాణ్యతను పెంచడానికి మంత్రిత్వ శాఖకు సలహాలిచ్చేం దుకు వైద్య, ఆరోగ్య రంగ నిష్ణాతులతో సలహా, సంప్రదింపుల కమిటీ ఏర్పాటు చేయ నున్నారు. ఈ అజెండాలోని అంశాలపై వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ కూడానెల వారీ సమీక్షలు నిర్వహించ నున్నారు. తద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రధాన లక్ష్యమని సత్యకుమార్ తెలిపారు.

## స్పీకర్ ఓం బిర్లాను కలిసిన ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని)



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: పార్లమెంట్ లోక్సభ స్పీకర్ ఓం బిర్లాను విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) శుక్రవారం ఢిల్లీలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా స్పీకర్ ఓం బిర్లాకు పుష్పగుచ్చం అందించటంతో పాటు శ్రీ వెంకటేశ్వర స్వామి ప్రతిమను బహుకరించారు.

# జర్నలిస్టులు దేశాభివృద్ధిలో భాగం కావాలి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి:జర్నలిస్టులో దేశ అభివృద్ధిలో భాగం కావాలని జర్నలిస్టులు ఎప్పుడు నిజాలే చెప్పాలని కేంద్ర హోం సహాయం మంత్రి బండి సంజయ్ అన్నారు తెలంగాణ జర్నలిస్టు యూనియన్ 2025 డైరీ క్యాలెండర్ ను రాష్ట్ర అధ్యక్షులు కప్పర ప్రసాదరావు అందజేశారు ఈ సందర్భంగా మాట్లాడినా ఆయన నిజాలు మాట్లాడిన జర్నలిస్టులను కెసిఆర్ ప్రభుత్వం నిర్బంధించి చిత్రహింసలు పెట్టిన సంగతి గుర్తు చేశారు. తెలంగాణ ఉద్యమంలో కీలకంగా వ్యవహరించిన జర్నలిస్టును అధికారంలోకి రాగనే సహకారంతో కేసీఆర్ మాట్లాడడం వల్లే కెసిఆర్ కు తగిన శాస్తి జరిగిందన్నారు.రేవంత్ ప్రభుత్వం అయినా జర్నలిస్టులకు రావలసిన హక్కులను ప్రభుత్వం కల్పించాలని అన్నారు. భారతీయ జనతా పార్టీ జర్నలిస్టుల పక్షాన పోరాటాలకు సిద్ధంగా ఉందన్నారు. జర్నలిస్టుల క్షేమం కొరకు అనేక సంక్షేమ కార్యక్రమాలు బిజెపి పాలిత ప్రాంతాల్లో చేపట్టినట్లు తెలిపారు. తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కప్పర ప్రసాద్ రావు మాట్లాడుతూ జర్నలిస్టులను ఎన్నికల్లో గెలిచే వరకే రాజకీయ పార్టీలు వాడుకుంటున్నాయని బిజెపి పార్టీ నాయకులు జర్నలిస్టులకు అండగా ఉండి జర్నలిస్టులకు రావలసిన హక్కులతోపాటు జర్నలిస్టుల శ్రేయస్ కొరకు కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. దీనికి సవినయంగా స్పందించిన కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ జర్నలిస్టుల సంక్షేమం కొరకు ఏ పోరాటానికైనా సిద్ధంగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలిశెట్టి రమేష్ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు బర్ల శ్రీనివాస్ బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఏపీలో పెరుగుతున్న జీబీఎస్ కేసులు

## పెరుగుతున్న కేసులు, మరణాలు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్‌లో ఇప్పటి వరకు జీబీఎస్ కేసులతో ముగ్గురు మృతి చెందారు. ప్రస్తుతం కర్నూలులో మరో కేసు నమోదవడం ఆందోళన కలిగిస్తోంది. మరణాలు, కేసులు పెరుగుతుండడంతో ఆందోళన పెరుగుతోంది. మహారాష్ట్ర తెలంగాణ లో విజృంభించిన జీబీఎస్ వ్యాధి ఇప్పుడు ఏపీలో చాప కింద నీరులా వ్యాపిస్తోంది. కేసులు క్రమక్రమంగా పెరుగుతుండడంతో ఆందోళన నెలకొంది. మరోవైపు ప్రభుత్వం కూడా గట్టి చర్యలు చేపట్టింది. ఇంకోవైపు గుంటూరు జీజీహెచ్‌లో నలుగురు చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు జీజీహెచ్‌లో ఇద్దరు మృతి చెందారు. అంతకుముందు ప్రకాశం జిల్లా అలసందలపల్లికి చెందిన కమలమ్మ జీబీఎస్‌తో గుంటూరు సర్వజన ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందింది. దీంతో మొత్తంగా ఏపీలో ఇప్పటి వరకు మూడు మరణాలు నమోదయ్యాయి. అయితే ప్రజలు ఆందోళన చెందవద్దని అధికారులు, వైద్యులు చెబుతున్నా.. కేసులు నమోదుకావడం, మరణాలు ప్రజలను ఆందోళనకు గురి చేస్తున్నాయి.కాగా కర్నూలు జిల్లా వాసులను కొత్త వైరస్ వణికిస్తోంది. మొన్నటి వరకు మహారాష్ట్ర, తెలంగాణల్లో కలకలం రేపిన గులియన్ బారే సిండ్రోమ్ (జీబీఎస్) ప్రస్తుతం రాష్ట్రంలో కూడా చాపకింద నీరులా వ్యాపించింది. జీబీఎస్ లక్షణాలతో 44 ఏళ్ల మహిళ కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో చేరింది. ఆరు రోజుల క్రితం తీవ్ర జ్వరం, కాళ్ల నొప్పులతో బాధపడుతూ ఫీమేల్ మెడికల్ వార్డులో ఆమె అడ్మిట్ అయింది. రోగికి పరీక్షలు నిర్వహించగా.. జీబీఎస్ వ్యాధి ఉన్నట్లు నిర్ధారణ కావడంతో మహిళను ఏఎంసీ వార్డులో ఉంచి వైద్యులు చికిత్స అందిస్తున్నారు. ఈ కేసుతో కర్నూలు జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ కె.వెంకటేశ్వర్లు అప్రమత్తమయ్యారు. గురువారం సూపరింటెండెంట్ చాంబరులో జీబీఎస్ వ్యాధి నివారణపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వ్యాధి కలుషిత ఆహారం వల్ల సోకుతుందని, ముఖ్యంగా పిల్లలు, వృద్ధులపై తీవ్ర ప్రభావం చూపుతుందన్నారు. జీజీహెచ్‌లో చికిత్సకు అవసరమైన ఇమ్యూనోగ్లోబిన్ ఇంజెక్షన్లు అందుబాటులో ఉన్నాయన్నారు. గులియన్‌బారే సిండ్రోమ్‌కు నోడల్ ఆఫీసర్‌గా మెడిసిన్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ దమం శ్రీనివాసులును నియమించారు. ఈ సమావేశంలో సీఎస్ఆర్ఎంవో బి.వెంకటేశ్వర్లు, న్యూరాలజి హెచ్ఓడీ సి.శ్రీనివాసులు, మెడిసిన్ హెచ్ఓడీ ఇక్బాల్ హుశేన్, పీడియాట్రిక్ అసోసియేట్ ప్రొఫెసర్ రవీంద్రనాథ్ రెడ్డి, అడ్మినిస్ట్రేటర్లు శివబాల, కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

జీబీఎస్ లక్షణాలు

జీబీఎస్ వ్యాధి. ఇది ఒక అరుదైన నరాల వ్యాధి. దీన్ని ఆటో ఇమ్యూన్ వ్యాధి అని కూడా అంటారు. శరీరంలోని రోగ నిరోధక వ్యవస్థ, నరాలపై ఈ వైరస్ దాడి చేస్తుంది. ఫలితంగా కండరాల బలహీనత, గొంతునొప్పి, నడవలేని స్థితి, అలిసిపోయినట్లుగా అనిపిస్తుంది.

మొదటి దశలో చికాకు, నడుమునొప్పి ఉంటుంది. పెరాల్సిస్ మాదిరి పాదాలు, చేతులు, ముఖం నిశ్చేష్టంగా ఉంటుంది.

చర్మంలో సూదిగుచ్చినట్లుగా అనిపిస్తుంది. కొన్ని కేసుల్లో కండరాలు పూర్తిగా పని చేయకపోవడం గుండె వేగం మారడం, ఊపిరితిత్తుల సమస్యలు సంభవిస్తాయి. శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది ఎదురై వెంటిలేటర్ అవసరం అవుతుంది. ముఖం, కంటి కండరాలపై ప్రభావం కొన్ని సందర్భాల్లో ముఖ నరాలు ప్రభావితమవుతాయి.

ఎదుర్కొనేందుకు సిద్ధం.. డాక్టర్ కె.వెంకటేశ్వర్లు

ఎలాంటి విపత్కర పరిస్థితులైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామని కర్నూలు జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ కె.వెంకటేశ్వర్లు అన్నారు.

జీబీఎస్ వ్యాధి నివారణ కోసం అన్ని ఏర్పాట్లు చేశామని, ఇమ్యూనోగ్లోబిన్ ఇంజెక్షన్లు మందులు అందుబాటులో ఉంచామని, ప్రత్యేకంగా వైద్యులతో నోడల్ కమిటీని ఏర్పాటు చేశామన్నారు.

ఇది అంటువ్యాధి కాదని, ప్రజలు ఈ వ్యాధిపై అవగాహన కలిగి ఉండాలని ఆయన అన్నారు.

# మార్చి 7 నుంచి వైజాగ్ స్టీల్ ప్లాంట్‌లో సమ్మె

## యాజమాన్యానికి నోటీసు ఇచ్చిన కార్మికులు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : వైజాగ్ స్టీల్ ప్లాంట్ యాజమాన్యానికి కార్మికులు ఇవాళ షాకిచ్చారు. తాము సమ్మెలోకి దిగుతున్నట్లు పేర్కొంటూ అధికారులకు నోటీసు ఇచ్చారు. మార్చి 7వ తేదీ నుంచి సమ్మె చేపట్టనున్నట్లు కార్మిక సంఘాలు ప్రకటించాయి. ఈ మేరకు యాజమాన్యానికి నోటీసులు ఇచ్చినట్లు తెలిపాయి. కాంట్రాక్ట్ కార్మికుల తొలగింపు, సకాలంలో జీతాలు చెల్లించకపోవడం వంటి కారణాలతో కార్మికులు సమ్మెకు దిగుతున్నట్లు తెలుస్తోంది. విశాఖ స్టీల్ ప్లాంట్ కు కేంద్రం తాజాగా రూ.10300 కోట్ల సాయాన్ని ప్రకటించింది. ఓవైపు ప్రైవేటీకరణ కత్తి వేలాడుతున్నా కేంద్రం భారీ సాయం ప్రకటించడంతో అంతా సర్దుకున్నట్లే అని భావించారు. అయితే కేంద్రం ప్రకటించిన ప్యాకేజీ సరిపోదంటూ కార్మిక సంఘాలు తమ ఆందోళనలు కొనసాగిస్తూనే ఉన్నాయి. ఈ క్రమంలో కొన్ని నెలలుగా రెగ్యులర్ గా జీతాలు అందడం లేదని ఆరోపిస్తూ వారు సమ్మెకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. విశాఖ స్టీల్ ప్లాంట్ కు సొంతంగా గనులు కేటాయించేందుకు కేంద్రం మొగ్గు చూపడం లేదు.

# కార్పొరేట్ విద్యా సంస్థలను రద్దు చేయాలి

- విద్యార్థుల చావులకు కారణమవుతున్న,శ్రీ చైతన్య తదితర కార్పొరేట్ విద్యాసంస్థలను రద్దు చేయాలి
- రాష్ట్ర బడ్జెట్‌లో 30 శాతం నిధులు కేటాయించాలి
- పిడిఎస్‌యు తెలంగాణ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి ఎస్.వి శ్రీకాంత్, పొడపంగి నాగరాజు




తెలంగాణ బ్యూరో ప్రతినిధి: ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యూ) తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సమావేశం స్థానిక విద్యానగర్ మార్క్స భవన్లో నిర్వహించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు ఎస్.వి శ్రీకాంత్, పొడపంగి నాగరాజు లు మాట్లాడుతూ ఈరోజు ఉదయం ఖమ్మం శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో యోగా నందిని విద్యార్థిని ఆత్మహత్య చేసుకోవడం జరిగింది ఈ ఆత్మహత్యకు కారకులైన ప్రతి ఒక్కరిని కఠినంగా శిక్షించాలని బాధిత కుటుంబానికి 50 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేస్తున్నాం. తెలంగాణ రాష్ట్రంలో శ్రీ చైతన్య తదితర కార్పొరేట్ విద్యాసంస్థలు విద్యార్థుల ఆత్మహత్యలకు నిలయాలుగా మారాయి విద్యార్థులు పిట్టల్లా రాలిపోతున్న రాష్ట్ర ప్రభుత్వానికి కనువిప్పు కావడం లేదు ఈ ఆత్మహత్యలపైన మాట్లాడలేని పరిస్థితిలో ప్రభుత్వము ఉంది తక్షణమే కార్పొరేట్ విద్యాసంస్థలలో విద్యార్థుల మరణాలపైన హైకోర్టు సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించి తగిన న్యాయం చేయాలని, విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి వివిధ రకాల కోర్సుల పేరుతో లక్షల రూపాయలు వసూలు చేస్తున్న తెలంగాణ రాష్ట్రంలో ఉన్న కార్పొరేట్ విద్య సంస్థలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టబోయే బడ్జెట్లో విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించాలని, విశ్వవిద్యాలయాలకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలి, అందరికీ నాణ్యమైన విద్యను అందించాలి ప్రభుత్వ విద్యా సంస్థలలో మౌలిక వసతులు కల్పించాలి.కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన యూజీసీ నూతన నిబంధనలను వ్యతిరేకిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేయాలని ఈ యు జి సి నూతన నిబంధనల వల్ల యూనివర్సిటీల స్వయం ప్రాతిపది దెబ్బతింటుంది విసి నియామకం కేంద్ర ప్రభుత్వం చేతిలోకి వెళ్తుంది దీనివల్ల కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన అధికారులను విద్యారంగానికి సంబంధం లేనటువంటి వాళ్లను యూనివర్సిటీలకు విసిగా నియమించి విద్యను మరింత కాషాయకరణ చేసే కుట్రలో భాగంగా ఈ నూతన నిబంధనాలను తీసుకొచ్చింది కావున వ్యతిరేకించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు . రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.మహేష్, భువనగిరి మధు, డి.శ్రీకాంత్, జె.రాజేశ్వర్, మంద నవీన్,సంతోష్, రాష్ట్ర సహాయ కార్యదర్శులు జే.తిరుపతి, జీ.మస్తాన్, డి.ప్రణయ్, కే.శ్రీనివాస్, గుర్రం అజయ్.కోశాధికారి రాణా ప్రతాప్.కార్యవర్గ సభ్యులు తీగల శ్యామ్, గౌతమ్, ఆసిఫ్ ఝూన్సీ, సింహాద్రి, శ్రీను, గణేష్, సందీప్, ప్రిన్స్, చంద్రరావు,మహేష్,రాజేష్, ఉదయ్, వెంకటేష్,గ్యార గణేష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# హైడ్రాను రద్దు చేస్తాం: హైకోర్టు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: చట్టప్రకారం కూల్చివేతలు చేపట్టాలని ఎన్నిసార్లు చెప్పినా ఉల్లంఘిస్తున్నారని హైడ్రాపై హైకోర్టు సీరియస్ అయ్యింది. జీవో నం.99కు విరుద్ధంగా వెళ్తే దానిని రద్దు చేసి హైడ్రాను మూసివేస్తామని హెచ్చరించింది. సంగారెడ్డి పటాన్చెరులో అక్రమంగా షెడ్ కూల్చివేశారని దాఖలైన పిటిషన్ పై జస్టిస్ కె. లక్ష్మణ్ విచారణ చేపట్టారు. ఆధారాలు లేకుండా చర్యలు తీసుకోవద్దని తెలిపింది. తదుపరి విచారణ మార్చి 5కి వాయిదా పడింది.



# రంగరాజన్‌పై దాడి కేసు.. కోర్టుకు వీరరాఘవరెడ్డి

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: అర్చకులు రంగరాజన్పై దాడి కేసులో అరెస్ట్ అయిన వీరరాఘవరెడ్డి కస్టడీ ముగియడంతో రాజేంద్రనగర్ కోర్టులో హాజరుపర్చారు పోలీసులు. విచారణలో పలు కీలక అంశాలు వెలుగులోకి వచ్చాయి. చిలుకూరు దేవాలయం ప్రధాన అర్చకులు రంగరాజన్పై దాడి కేసులో ప్రధాన నిందితుడు వీర రాఘవరెడ్డిని పోలీసులు రాజేంద్రనగర్ కోర్టులో హాజరుపరిచారు. మూడు రోజులపాటు కస్టడీలో వీర రాఘవరెడ్డిని పోలీసులు విచారించారు. కస్టడీ ముగియడంతో రాజేంద్రనగర్ కోర్టులో హాజరుపరిచి ఆ తరువాత వీర రాఘవరెడ్డిని చంచల్గూడా జైలుకు తరలించనున్నారు. వీర రాఘవరెడ్డి తెలుగు రాష్ట్రాల్లోని ఆరు ప్రధాన ఆలయాలకు వెళ్లినట్టు పోలీసులు గుర్తించారు. పలుచోట్ల రామరాజ్య స్థాపన కోసం ఫండ్స్ వసూలు చేసినట్టు విచారణలో బయటపడింది. వీర రాఘవరెడ్డికి సంబంధించిన బ్యాంక్ స్టేట్మెంట్ కోసం బ్యాంక్కు మొయినాబాద్ పోలీసులు లేఖ రాశారు. ఎప్పటి నుంచి విరాళాలు సేకరించారనే దానిపై వివరాలు రాబట్టారు పోలీసులు. ప్రస్తుతం వీర రాఘవరెడ్డి బ్యాంక్ అకౌంట్లో 20,000 మాత్రమే ఉన్నట్టు గుర్తించారు. ఈ కేసులో మొత్తం 20 మందిని ఇప్పటి వరకు అరెస్టు చేసి రిమాండ్ తరలించారు. మరో నలుగురు పరారీలో ఉండగా... వారి కోసం మొయినాబాద్ పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. మూడు రోజుల పాటు వీరరాఘవరెడ్డిని పోలీసులు విచారించిన సమయంలో కీలక అంశాలు వెలుగులోకి వచ్చాయి. రామరాజ్య స్థాపన కోసం ఫండ్స్ ఇవ్వాలంటూ పలు ప్రాంతాల్లో ఒత్తిళ్లకు గురిచేసినట్లు పోలీసులు గుర్తించారు. బ్యాంక్ స్టేట్మెంట్లను వీరరాఘవరెడ్డి ముందు పెట్టి మరీ పోలీసులు విచారించారు. ఏపీ, తెలంగాణలో ఏయే ప్రాంతాల్లో డబ్బులు వసూలు చేశారనే అంశానికి సంబంధించి ఆరా తీశారు. ఎప్పటి నుంచి విరాళాలు సేకరించారు అనే దానిపై కూడా కాప్స్ విచారించారు. అతడి బ్యాంకులో కేవలం 20 వేలు ఉన్నట్లు గుర్తించిన పోలీసులు... అరెస్ట్ కాక ముందే నగదు మొత్తాన్ని డ్రా చేసినట్లు అనుమానిస్తున్నారు. వీరరాఘవరెడ్డి ఓ వెబ్సైట్ను ఏర్పాటు చేసి ఏపీ, తెలంగాణలో చాలా మందిని ఆకర్షించినట్లు తెలుస్తోంది. మండల స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు కూడా రామరాజ్యం పేరుతో వారందరికీ పదువులు ఇచ్చి రిక్యూట్ చేయాలని ఆదేశాలిచ్చి డబ్బులు వసూలు చేసినట్లు తెలుస్తోంది. అందులో భాగంగానే చిలుకూరు బాలాజీ ఆలయ అర్చుకుడిపై కూడా దాడి చేసినట్లు సమాచారం. కస్టడీలో అనేక విషయాలను రాబట్టిన పోలీసులు అనంతరం వీరరాఘవరెడ్డిని రాజేంద్రనగర్ కోర్టులో హాజరుపర్చారు.

# ధనస్వామ్య రాజకీయాలను ఓడించండి

- ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారానికి నిబద్ధతో కృషి చేస్తాను
- టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి వై.అశోక్ కుమార్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: అధ్యాపక సంఘాలు బలపరిచిన కరీంనగర్ నియోజకవర్గ టిపిటిఎఫ్ టీచర్లఎమ్మెల్సీ అభ్యర్థి వై అశోక్ కుమార్ గెలుపు కోసం జగిత్యాల లో ఎస్ పి ఎల్ ఆర గార్డెన్ లో భారీసంఖ్యలో మద్దతుదారులతో సమావేశం జరిగింది. కరీంనగర్ నియోజకవర్గ టీచర్ ఎమ్మెల్సీ టిపిటిఎఫ్ అభ్యర్థి వై అశోక్ కుమార్ గారు మాట్లాడుతూ విద్యార్థులందరికీ సమానమైన నాణ్యమైన శాస్త్రీయమైన విద్య అందేలా ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణకు పోరాడుతానని అన్నారు విద్యారంగానికి ప్రభుత్వం బడ్జెట్లో 20% నిధులు కేటాయించేలా ఉద్యమిస్తానన్నారు అపరిష్కృతంగా ఉన్న ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం చట్టసభలలో ప్రశ్నించే గొంతుకగా ఉంటానన్నారు విద్యారంగంలో కాంట్రాక్టు వ్యవస్థ రద్దు కోసం కేజీబీవీ టీచర్ల రెగ్యులరైజేషన్ కోసం గురుకుల మోడల్ స్కూల్ టీచర్ల సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తానని ఏ రాజకీయ పార్టీ కండువా కప్పుకోకుండా విద్యారంగం ఉపాధ్యాయుల యజెండాగా పని చేస్తానని ఉపాధ్యాయులు మొదటి ప్రాధాన్యత ఓటుతో గెలిపించాలని కోరారు. టిపిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ అనిల్ కుమార్ , ఎస్ సి ఎస్ టి ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొండల వెంకట్ గార్లు మాట్లాడుతూ విద్యా వ్యాపారం చేస్తూ కార్పొరేట్ శక్తిగా ఎదిగినటువంటి వ్యాపారులను ఉపాధ్యాయులు తిరస్కరించి, ఉపాధ్యాయులకు,సామాన్య ప్రజానీకానికి అనుబంధంగా పనిచేస్తూ ఉద్యమాలలో కొనసాగుతున్న ఉద్యమకారుడైన వై అశోక్ కుమార్ ఉపాధ్యాయులు బీసీ ప్రతినిధిగా ఓటు వేసే గెలిపించాల్సినటువంటి సామాజిక అవసరాన్ని గుర్తించాలని కోరారు. గతంలో కరీంనగర్ టీచర్ ఎమ్మెల్సీలుగా గెలిచినవారు ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీకి తొత్తులుగా మారి ఉపాధ్యాయులకు మోసం చేస్తున్నారన్నారు ఈ నియోజకవర్గంలో ఉన్న కొన్ని ఉపాధ్యాయ సంఘాలు రియల్ ఎస్టేట్ వ్యాపారులకు విద్య వ్యాపారులకు టికెట్లు ఇచ్చి డబ్బుతో ఓట్లు కొందామని వస్తున్నారని ఉపాధ్యాయులు వారికి ఈసారి బుద్ధి చెప్పాలన్నారు కరీంనగర్ నియోజకవర్గంలో వై అశోక్ కుమార్ గారి గెలుపు విద్యార్థిలకు ఉపాధ్యాయులకు విద్యారంగానికి అనివార్యత అని తెలిపారు. టీపీటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నన్నెబోయిన తిరుపతి మాట్లాడుతూ విద్యారంగం మీద,ఉపాధ్యాయుల సమస్యల మీద అవగాహన ఉన్న వ్యక్తులను చట్టసభలకు పంపాలని ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు . నల్గొండ నియోజకవర్గంలో గత ఆరేండ్లుగా టీచర్ల, విద్యారంగ సమస్యల మీద పోరాడానని,నల్గొండలో మరొక మారు నేను గెలుస్తున్నానని నాకు తోడుగా గత 30 ఏళ్లుగా నిజాయితీగా నీతిగా ఉపాధ్యాయ విద్యారంగా సమస్యలపై పోరాడిన వై అశోక్ కుమార్ ను గెలిపించాలని కోరారు. ధనస్వామ్య రాజకీయాలను ఓడించండి ఉపాధ్యాయ ఉద్యమ నాయకుడు అశోకుని గెలిపించాలని ఉపాధ్యాయులకు పిలువునిచ్చారు. సీనియర్ ఉపాధ్యాయ నాయకులు సూద రాజేందర్, కిషన్ రావు,గుంటి ఎల్లయ్య సోదర సంఘాల బాధ్యులు అంబటి భూమేశ్వర్ శ్యాంసుందర్,రామిరెడ్డి,నరేందర్, శంకర్ బాబు,జి జగపతిరావు, రాష్ట్ర కార్యదర్శి బోగ రమేష్,ఆడిట్ కమిటీ కన్వీనర్ రఘుపతి యాదవ్ జగిత్యాల జిల్లా టిపిటిఎఫ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కొక్కుల రామచంద్రం, ఎడ్ల గోవర్ధన్, జిల్లా నాయకులు గండి రాజయ్య,రాచమల్ల మహేష్, గొల్లపల్లి సత్యనారాయణ, పి శ్రీనివాస్ జె మనోహర్ వేముల సుధాకర్, డి అశోక్, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


# చట్టసభలలో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలి

- ఓబీసీలకు కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలి
- మార్చ్ 12, 13 తేదీల్లో చలో ఢిల్లీ
- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: జాతీయ బీసీ సంక్షేమ సంఘం, ఆంధ్రప్రదేశ్ బీసీ సంఘం ,దక్షిణాది రాష్ట్రాల ఓబీసీ సంఘం ఆధ్వర్యంలో బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో కుల సంఘాల సమావేశం జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య హాజరైనారు ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఎన్ మారేష్ మాట్లాడుతూ ఓబీసీ డిమాండ్ల సాధన కోసం మార్చి 12 13వ తేదీల్లో చలో ఢిల్లీ ఏపీ భవన్ లోని అంబేద్కర్ ఆడిటోరియంలో ఓబిసి డిమాండ్లపై మేధావుల సదస్సు నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కేంద్ర మంత్రులు, పార్లమెంట్ సభ్యులు హాజరవుతున్నారు ఆంధ్రప్రదేశ్ తెలంగాణ దక్షిణాది రాష్ట్రాల నుండి పెద్ద ఎత్తున 100కు పైగా కుల సంఘాలు ,విద్యార్థి సంఘాలు, మహిళా సంఘాలు ,ఉద్యోగ సంఘాలు హాజరు కాబోతున్నారని తెలియజేస్తున్నాము స్వతంత్రం వచ్చి 76 సంవత్సరాలు దాటుతున్న ఓబీసీలకు రాజకీయ స్వతంత్రం రాలేదని పార్లమెంట్లో బీసీ బిల్లు సాధించడం ద్వారా మాత్రమే బీసీలకు బీసీలకు రాజ్యాధికారం దక్కుతుందని తెలియజేశారు. దేశవ్యాప్తంగా కుల గణన జరగవలసిన చారిత్రాత్మక ఆవశ్యకత ఎంతైనా ఉందని కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా ఓ బీసీల సమస్యలపై స్పందించాలని బిజెపి రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య గారు చొరవ తీసుకొని ప్రధాని నరేంద్ర మోడీని ఒప్పించి ఓబిసి డిమాండ్లు పరిష్కారానికి కృషి చేయాలని యావత్ దేశం మొత్తం బీసీ బిల్లు కోసం ఎదురుచూస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన దక్షిణాది రాష్ట్రాల ఓబీసీ సంఘం అధ్యక్షులు జబ్బుల శ్రీనివాస్ మాట్లాడుతూ చలో ఢిల్లీ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని పిలువునిచ్చారు పార్లమెంట్లో బీసీ బిల్లు సాధనకు ఇది సరైన సమయం అని గల్లి నుండి ఢిల్లీ వరకు ఓబీసీలందరూ ఏకతాటిపైకి వచ్చి ఓబీసీలు హక్కుల కోసం రాజీలేని పోరాటం చేయాలని పిలువునిచ్చారు. దక్షిణాది రాష్ట్రాల నుండి పెద్ద ఎత్తున చలో ఢిల్లీ ప్రోగ్రాం కి హాజరవుతున్నారని తెలియజేశారు గ్రేటర్ హైదరాబాద్ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు సాగర్ మాట్లాడుతూ చలో ఢిల్లీ ఓ బి సి డిమాండ్ల సాధనకై మేధావుల సదస్సును విజయవంతం చేయాలని ఆర్ కృష్ణయ్య గారి 40 సంవత్సరాల ఉద్యమ ఫలితం నేడు కీలక దశ్శకు చేరుకున్నదని పార్లమెంట్లో బీసీ బిల్లు పెట్టి ఓబిసిడి డిమాండ్లు సాధనకు ఇది సరైన సమయం అని ఆర్ కృష్ణయ్య గారి ఉద్యమానికి ప్రతి ఒక్క బీసీ సోదరుడు అండగా పిలువునిచ్చారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బిజెపి రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య గారు మాట్లాడుతూ ఓబిసి డిమాండ్ సాధనకు దేశవ్యాప్తంగా ఉద్యమించాలని ప్రతి ఒక్క ఓబీసీ సోదరుడు తన ఆత్మ గౌరవాన్ని కాపాడడం కోసం జాతి కోసం ఉద్యమించాలని కేంద్ర ప్రభుత్వం నేడు ఓబీసీల మీద దృష్టి సారించిందని ప్రధాని నరేంద్ర మోడీ ఓ బీసీల పక్షపాతని మోడీతోనే ఓబీసీలకు న్యాయం జరుగుతుందని నేడు ఉద్యమం పతాక స్థాయికి చేరిందని ఈ దశలో ఉద్యమాన్ని దేశవ్యాప్తంగా ఉధృతం చేయాలని పిలువునిచ్చారు మార్చి 12 13 వ తేదీల్లో చలో ఢిల్లీ బీసీ మేధావుల సదస్సును పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని పిలువునిచ్చారు ఓబీసీ డిమాండ్ల గురించి మాట్లాడుతూ పార్లమెంటులో బి.సి. బిల్లు ప్రవేశపెట్టి, చట్ట సభల్లో బీసీ లకు 50 శాతం రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని. బి.సి ఉద్యోగులకు ప్రమోషన్లను రిజర్వేషన్లు కల్పించాలి. ఇందుకు రాజ్యాంగ సవరణ చేయాలని, కేంద్ర విద్యా, ఉద్యోగ రిజర్వేషన్లు బి.సి.ల జనాభా ప్రసాదం 27శాతం నుండి 56 శాతంకు పెంచాలని కోరారు. పంచాయతీరాజ్ సంస్థలో బి.సి. రిజర్వేషన్లను 22 శాతం నుంచి 50 శాతంకు పెంచాలి. ఈ రిజర్వేషన్లకు రాజ్యాంగ భద్రత కల్పించాలని కోరారు.బి.సి.ల విద్యా, ఉద్యోగ, రిజర్వేషన్ల పై ఉన్న క్రిమి లేయర్ను తొలగించాలని, బి.సి.లకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలి. బీసీల అభివృద్ధికి ప్రత్యేక స్కీములను రూపొందించాలని, ఎస్సీ /ఎస్టీ అట్రా సిటీ యాక్ట్ మాదిరిగా బి.సి.లకు సామాజిక రక్షణ, భద్రత కల్పించడానికి బి.సి. యాక్టు తీసుకురావాలని, ప్రపంచీకరణ సరళీకృత, ఆర్థిక విధానాలు రావడం పారిశ్రామికీకరణ వేగవంతంగా జరగడం ప్రైవేటు రంగంలో పెద్ద ఎత్తున పరిశ్రమలు వచ్చాయి. అందుకే ఎస్సీ/ఎస్టీ /బి.సి.లకు ప్రైవేటు రంగంలో రిజర్వేషన్లు పెట్టాలని కోరారు. సుప్రీం కోర్టు– హై కోర్టు జడ్జీల నియామకాలలో ఎస్సీ/ ఎస్టీ బి.సి.లకు రిజర్వేషన్లు పెట్టాలని, కేంద్రంలో బి.సి.లకు పోస్ట్ మెట్రిక్స్ స్కాలర్ షిప్ మరియు ఫీజు రియంబర్స్మెంట్ స్కీము విధానం సాచురేషన్ పద్ధతిలో ప్రవేశపెట్టాలి. రాష్ట్రాలకు 80 మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వాలని, కేంద్ర ప్రభుత్వ శాఖలలో, ప్రభుత్వ రంగ సంస్థలలో ఖాళీగా ఉన్న 16 లక్షల ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయాలని కోరారు.కేంద్ర స్థాయిలో 2 లక్షల కోట్ల బడ్జెట్ బి.సి సబ్ ప్లాన్ ఏర్పాటు చేయాలని, జనాభా లెక్కల లో బి.సి. కులాల వాది లెక్కలు సేకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చలో ఢిల్లీ పోస్టర్ రిలీజ్ ని చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో రాజేందర్, పీతాను ప్రసాద్, నడిపిన శ్రీనివాస్ రావు, నీలం వెంకటేష్, రాజశేఖర్, అనంతయ్య, చల్లా వరుణ్, లక్ష్మణరావు దాదాపు 40 పైగా కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు

# భారత్ అమెరికాను మించిపోనుందా?



## ట్రంప్ వ్యాఖ్యల వెనకాల అసలు అర్థం ఏంటి?

**భారత ప్రజలన్నా, ఆ దేశ ప్రధాని అన్న తనకు గౌరవమని, కానీ వారి ఓటర్ల సంఖ్యను పెంచేందుకు 21 మిలియన్ డాలర్లు ఇవ్వాలా? అంటూ ప్రశ్నిస్తూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేసిన ఈ వ్యాఖ్యలు కొత్త చర్చకు దారి తీశాయి. భారత్ ఆర్థికంగా బలోపేతమవుతోందన్న కారణంతోనే ట్రంప్ ఇలా అన్నారా.? లేదా అమెరికా ఫస్ట్ అనే నినాదాన్ని అక్కడి ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లేందుకే ఇలాంటి వ్యాఖ్యలు చేశారా అన్న దానిపై చర్చ నడుస్తోంది. మరి ఈ నేపథ్యంలో అసలు భారత్ ఆర్థికంగా అమెరికాకు పోటీనివ్వ ఉందా.? భవిష్యత్తులో భారత ఆర్థిక వ్యవస్థ ఎలా ఉండనుంది.? లాంటి అంశాలను ఓసారి పరిశీలిద్దాం..**

అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ రోజుకో వివాదంతో వార్తల్లో నిలుస్తున్నారు. ఈ క్రమంలోనే తాజాగా భారత్కు సంబంధించి కీలక వ్యాఖ్యలు చేశారు. భారత్లో జరిగే ఎన్నికల్లో ఓటర్ల సంఖ్యను పెంచేందుకు అందించే 21 మిలియన్ డాలర్ల ఫండ్ను రద్దు చేస్తు నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. అమెరికా ప్రభుత్వ వ్యవస్థలో వృథా వ్యయం కట్టడి కోసం రూపొందించిన డోజ్ ఈ నిర్ణయాన్ని తీసుకుంది. ఇదిలా ఉంటే ఈ రద్దుకు సంబంధించి ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఫ్లోరిడాలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. అమెరికన్లు చెల్లిస్తున్న పన్ను డబ్బులను భారత్కు ఎందుకు ఇవ్వాలని ప్రశ్నించారు. భారత్ వద్దే చాలా డబ్బు ఉంది. ప్రపంచంలోనే అత్యధిక పన్నులు వసూలు చేస్తున్న దేశాల్లో అది ఒకటని, వారు విధించే సుంకాలు కూడా చాలా ఎక్కువ. ఈ విషయంలో అమెరికా ఎన్నడూ భారత్ను చేరుకోలేదు అంటూ ట్రంప్ వ్యాఖ్యానించారు.

### భవిష్యత్తులో భారత ఆర్థిక వ్యవస్థ ఎలా ఉండనుంది.?

ఆర్థికరంగ నిపుణుల అభిప్రాయం ప్రకారం 2027 నాటికి భారతదేశంలో జర్మనీని అధిగమించి నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారే అవకాశం ఉందని అంటున్నారు. ఇక 2030 నాటికి జపాన్ను దాటి మూడో స్థానానికి చేరుకోవడం ఖాయమనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. మొత్తం మీద 2050 నాటికి అమెరికా, చైనాల తర్వాత భారత్ అత్యంత సంపన్నమైన దేశంగా మారడం ఖాయమని అంచనా వేస్తున్నారు. ప్రపంచంలో అతి పెద్ద యువ జనాభా కలిగిన దేశంగా భారత్ నిలవనుంది. ఇదే మన దేశానికి కలిసొచ్చే అంశంగా చెబుతున్నారు. అలాగే భారత్ టెక్నాలజీ రంగంలో కూడా శరవేగంగా దూసుకుపోతోంది. మేక్ ఇన్ ఇండియా, స్టార్టప్ వంటి పథకాలు దేశంలో ఉత్పాదకత పెరగడానికి కారణమవుతున్నాయి. అదే విధంగా మధ్య తరగతి కుటుంబాల వినియోగ శక్తి కూడా పెరగడం దేశ ఆర్థిక వ్యవస్థకు ఊతమిస్తోంది. స్థానికంగా వస్తువుల తయారీ పెరగడం, దిగుమతులపై తక్కువ ఆధారపడడంతో, ఎగుమతులు పెరుగుతుండడం భారత ఆర్థిక వ్యవస్థకు ఊతమిచ్చే అంశాలుగా చెప్పొచ్చు. ఇక భారత్ ఫారిన్ ఎక్స్ఛేంజ్ రిజర్వ్లు కూడా దూసుకుపోతోంది. ప్రస్తుతం రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా దగ్గర 600క బిలియన్ డాలర్లకుపైగా విదేశీ మారక నిల్వలు ఉన్నాయి. ప్రపంచంలో టాప్ 5 ఫారెక్స్ రిజర్వ్ కలిగిన దేశాల్లో భారత్ ఒకటి కావడం విశేషం. ఐటీ, ఫార్మా రంగాల్లో కూడా భారత్ శరవేగంగా విస్తరిస్తోంది.

### భారత్కు ఉన్న సవాళ్లు..

భారత్ ఆర్థికంగా ఎదుగుతున్న తరుణంలో కొన్ని సవాళ్లను సైతం ఎదుర్కోవాల్సి వస్తోంది. వీటిలో ప్రధానమైంది. ఆదాయాల్లో అసమానతలు. దేశంలో ఇంకా నిరూపేద వర్గానికి చెందిన వారు చాలా మంది ఉండడం. వీరికోసం ప్రభుత్వాలు సంక్షేమ పథకాలు అందించాల్సి రావడం. అలాగే రోజురోజుకీ పడిపోతున్న రూపాయి పతనం కూడా భారత ఆర్థిక వ్యవస్థపై ప్రభావం చూపుతోంది. అలాగే దేశంలో ఉద్యోగాల కొరత కూడా సమస్యగా చెప్పొచ్చు.

### భారత్ ఎక్కువ పన్నులు వసూలు చేస్తుందని ట్రంప్ ఎందుకన్నారు.?

అమెరికా ఉత్పత్తులపై భారత్ అధిక టారిఫ్లు వేస్తోందని ఇప్పటికే ట్రంప్ చాలా సార్లు విమర్శించారు. హార్లే డేవిడ్సన్ బైకులపై భారత ప్రభుత్వం ఎక్కువ మొత్తంలో కస్టమ్ డ్యూటీ వసూలు చేస్తోందన్న ట్రంప్ 2018లో భారత్పై ఈ విషయం బాగా ఒత్తిడి తీసుకొచ్చారు. ఆ సమయంలో ఏకంగా కస్టమ్ డ్యూటీని 50 శాతం తగ్గేలా చేశారు. అలాగే అమెరికా నుంచి దిగుమతి అయ్యే ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్స్, మొబైల్ ఫోన్స్తో పాటు ఇతర మెడికల్ పరికరాలపై టారిఫ్లు ఎక్కువగా ఉన్నాయని ట్రంప్ పలుసార్లు ఆరోపించారు. వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకొని ట్రంప్ భారత్కు 21 మిలియన్ డాలర్ల ఫండ్ను రద్దు చేసినట్లు నిపుణులు అభిప్రాయపడుతున్నారు.



### అవి ఏమూలకు

2024 లోక్ సభ ఎన్నికల్లో భారత్ ఏకంగా 1.35 లక్షల కోట్లు ఖర్చు చేసినట్లు నివేదికలు ఉన్నాయి. అమెరికా అధ్యక్ష ఎన్నికల కంటే కూడా ఎక్కువ. అ లక్షా 35 వేల కోట్ల రుపాయాల్లో ఎన్నికల నిర్వహణ కోసం(పోలింగ్ సామాగ్రి, సిబ్బంది జీతాలు, సెక్యూరిటీ, ఓట్ వేయాలని ఓటర్లకు కల్పించే అవగాహన కార్యక్రమాలు) ఎన్నికల కమీషన్ పెట్టే ఖర్చు, పోటీలో ఉన్న అభ్యర్థులు పెట్టే ఖర్చు మొత్తం కలిపి ఉంటుంది. ఇంత భారీగా ఖర్చు పెట్టే ఇండియాకు ఈ 21 మిలియన్ డాలర్లు అంటే మన కరెన్సీలో 182 కోట్లు ఏ మూలన సరిపోతాయంటూ కొంతమంది ప్రశ్నిస్తున్నారు. లక్షన్నర కోట్లు ఖర్చు పెట్టే దేశంలో 182 కోట్లతో ఫలితాలను తారుమారు చేసే అవకాశం ఉందా అని కూడా ప్రశ్నిస్తున్నారు. అయితే దీనిపై బీజేపీ జాతీయ అధికార ప్రతినిధి అజిత్ మాలవీయ స్పందిస్తూ.. "ఓటర్ల సంఖ్య పెంచేందుకు 21 మిలియన్ డాలర్లా? ఇది భారత ఎన్నికల్లో జోక్యం చేసుకోవడమే అవుతుంది. దీని వల్ల ఎవరు లాభపడ్డారు? కచ్చితంగా రూలింగ్ పార్టీ అయితే కాదు" అని పేర్కొన్నారు. కాగా, అసలు ఈ "ఫండ్ టూ బూస్ట్ ఓటర్ టర్న్" అంటే ఇండియా ఎన్నికల్లో ఓటర్ల భాగస్వామ్యం పెంచేందుకు అమెరికా ఎప్పటి నుంచి డబ్బులు ఇవ్వడం ప్రారంభించింది? ఇప్పటి వరకు ఎన్నిసార్లు ఇచ్చిది? అనే ప్రశ్నలకు మాత్రం సమాధానం లేదు.

### బిజేపి- కాంగ్రెస్ సవాళ్లు

భారత్లో ఎన్నికలను ప్రభావితం చేసేందుకు బైడెన్ ప్రభుత్వం ప్రయత్నించిన ఉండొచ్చంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అనుమానాలు వ్యక్తం చేయడంభారత్లో సంచలనానికి దారి తీసింది. అధికార బీజేపీ, ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ మధ్య మరో వివాదాన్ని రాజేసింది. విదేశీ నిధులతో కాంగెస్ 2014 నాటి ఎన్నికల్లో ప్రధాని మోదీ ఎన్నికను అడ్డుకునేందుకు ప్రయత్నించిందంటూ బీజేపీ ఆరోపించింది. అయితే, ట్రంప్ వాదనలు అర్థరహితమన్న కాంగ్రెస్.. విదేశీ నిధులపై ప్రభుత్వమే శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేసింది. కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీఏ హయాంలో ప్రభుత్వానికి 204.28 మిలియన్ డాలర్ల నిధులు అందాయని, ఇక దేశంలోని ఎన్జీఓలకు 2114.96 మిలియన్ డాలర్లు నిధులు అందాయని బీజేపీ వర్గాలు పేర్కొంటున్నాయి. అయితే, ఎన్డీయే అధికారంలోకి వచ్చాక నిధుల రాకడ తగ్గిందని చెబుతున్నాయి. 2015 నాటికి ప్రభుత్వానికి అందిన నిధులు 1 మిలియన్ డాలర్లకు పడిపోయాయని, కానీ ఎన్జీఓలకు నిధులు మాత్రం 2579.73 డాలర్లు చేరాయని బీజేపీ వర్గాలు చెబుతున్నాయి. "మోదీ ప్రధాని అయ్యాక, భారత్లోని ఎన్జీఓలకు, ఇతర వేదికలకు విదేశీ నిధుల రాకడ భారీగా పెరిగింది. నేరుగా ప్రభుత్వాన్ని ప్రభావితం చేసే బదులు భారత వ్యతిరేక జాతీ వ్యతిరేక వేదికలకు నిధుల రాకడ పెరిగింది" అని బీజేపీ వర్గాలు ఆరోపించాయి.కాగా, ఈ వాదనను కాంగ్రెస్ సీనియర్ నేత జయరామ్ రమేశ్ కొట్టిపారేశారు. "ఈ మధ్య కాలంలో యూఎస్ఏఐడీ వార్తల్లో ఎక్కువగా కనిపిస్తోంది. 1961 నవంబర్ 3న ఈ సంస్థను ఏర్పాటు చేశారు. ఇక ట్రంప్ చేసిన ఆరోపణలు అర్థరహితం. అయినా కూడా ప్రభుత్వం.. యూఎస్ఏఐడీ నిధులు ఎవరెవరికీ అందాయనే వివరాలతో శ్వేత పత్రం విడుదల చేయాలి" అని ఎక్స్ వేదికగా జైరామ్రమేశ్ డిమాండ్ చేశారు.ఫబ్రవరి 16న అమెరికా డోజ్ శాఖ ప్రకటనతో యూఎస్ఐఐడీ నిధుల అంశం తెరపైకి వచ్చిన విషయం తెలిసిందే. పొదుపు చర్యల్లో భాగంగా భారత్లో ఓటింగ్ శాతం పెంచేందుకు ఉద్దేశించిన 21 మిలియన్ డాలర్ల నిధులను రద్దు చేస్తున్నట్టు డోజ్ శాఖ పేర్కొంది. దీంతో, ఈ నిధులు భారత్లో ఎవరికి చేరాయో తేలాలన్న డిమాండ్లు ఊపందుకున్నాయి,




## అమెరికా డోజ్ వివరాల ప్రకారం

తాజాగా ఇండియాకు ఫండ్ టూ బూస్ట్ ఓటర్ టర్న్ అవుట్ను ఇటీవలె డోజ్ రద్దు చేసింది. అంటే ఇండియాలో ఓటర్ల సంఖ్యను పెంచేందుకు, వారిని ఓటింగ్లో పాల్గొనేలా చేసేందు కోసం అమెరికా 21 మిలియన్ డాలర్ల ఫండ్ ఇస్తుందని, ఇది అమెరికాకు అనవసరపు ఖర్చు, దీన్ని రద్దు చేయాలంటూ అమెరికా డోజ్ (డిపార్ట్మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫిషియన్సీ) విభాగం సూచించింది. ఈ డోజ్ ఎలన్ మస్క్ ఆధ్వర్యంలో నడుస్తున్న విషయం తెలిసిందే.అయితే.. డోజ్ సూచనను ప్రెసిడెంట్ ట్రంప్ సమర్థించారు. అసలు అమెరికా ఎందుకు భారత దేశంలో ఓటర్లు ఓటింగ్లో పాల్గొనేలా అవగాహన కల్పించేందుకు నిధులు ఇవ్వాలి? అమెరికాలో ఎంత మంది ఓటర్లు ఓటింగ్ వేస్తున్నారు? అంటూ ప్రశ్నించారు. భారతదేశం దగ్గర కూడా బాగానే డబ్బులున్నాయి. ప్రపంచంలోనే అత్యధికంగా పన్నులు విధించే దేశాల్లో ఇండియా ఒకటి, అలాగే ఆ దేశం సుంకాలు కూడా అధికంగానే విధిస్తూ ఉంటుంది. అలాంటప్పుడు అమెరికా ఎందుకు వాళ్లకు నిధులు ఇవ్వాలి. భారత ఎన్నికల్లో జోక్యం చేసుకోవడానికా? లేక అక్కడ మరెవరినో గెలిపించేందుకు ప్రయత్నాలు చేశారా అంటూ అమెరికా మాజీ అధ్యక్షుడు జో బైడెన్ను పరోక్షంగా ఉద్దేశిస్తూ ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం భారత్ ప్రపంచంలో ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉంది. 2022లో యూకేను అధిగమించి ఈ స్థానానికి చేరుకుంది. జీడీపీ పరంగా అమెరికా, చైనా, జపాన్, జర్మనీ తర్వాత భారత్ నిలిచింది. ప్రస్తుతం భారత నామినల్ జీడీపీ సుమారు 3.7 ట్రిలియన్ డాలర్లుగా ఉంది. ఇదే సమయంలో జీడీపీ వృద్ధిరేటు 6 నుంచి 7 శాతంగా ఉంది. అలాగే భారత స్టాక్ మార్కెట్ సైతం ప్రపంచంలో అత్యంత వేగంగా ఎదుగుతోన్న మార్కెట్లలో ఒకటిగా ఉంది.

## రంజీ ట్రోఫీలో కేరళ సంచలనం

రంజీ ట్రోఫీ 2024-25లో కేరళ సంచలనం సృష్టించింది. 68 ఏళ్లలో తొలిసారి రంజీ ట్రోఫీ ఫైనల్కు దూసుకెళ్లింది కేరళ. ఫేవరెట్లలో ఒకటైన గుజరాత్ టీమ్తో జరిగిన సెమీఫైనల్ మ్యాచ్లో కేరళ 2 పరుగుల స్వల్ప ఆధిక్యాన్ని సాధించి ఫైనల్స్ బెర్తు ఖాయం చేసుకుంది. ఈ మ్యాచ్లో మొదట బ్యాటింగ్ చేసిన కేరళ ఫస్ట్ ఇన్నింగ్స్లో 457 పరుగులు చేసింది. ఆ తర్వాత బ్యాటింగ్కు దిగిన గుజరాత్ 455 పరుగులకు ఆలౌట్ అయింది. అనంతరం సెకండ్ ఇన్నింగ్స్ స్టార్ట్ చేసిన కేరళ 4 వికెట్లకు 114 పరుగులు చేసింది.
**హిస్టరీలో ఫస్ట్ టైమ్! :** కేరళ-గుజరాత్ మ్యాచ్లో రిజల్ట్ రావడం అసాధ్యంగా మారడంతో రూల్స్ కీలకంగా మారాయి. రంజీల్లో మ్యాచ్ డ్రాగా ముగిసిన పక్షంలో మొదటి ఇన్నింగ్స్లో లీగ్ సాధించిన టీమ్ను విన్నర్గా అనౌన్స్ చేస్తారు. తాజా మ్యాచ్లో ఫలితం కష్టమవడంతో ఫస్ట్ ఇన్నింగ్స్లో 2 పరుగులతో ఆధిక్యంలో ఉన్న కేరళను విజేతగా ప్రకటించారు. 68 ఏళ్ల కింద రంజీల్లో ఎంట్రీ ఇచ్చిన కేరళ జట్టు.. టోర్నీ తుదిపోరుకు అర్హత సాధించడం ఇదే ఫస్ట్ టైమ్ అని చెప్పాలి. రంజీ ట్రోఫీ హిస్టరీలో ఒక జట్టు 2 పరుగుల స్వల్ప తేడాతో ఫైనల్కు చేరుకోవడం కూడా ఇదే మొదటిసారి. అలా ఎన్నో ఊహకందని ఫీట్లకు ఈ మ్యాచ్ వేదికగా నిలిచింది. మరోవైపు రెండో సెమీస్లో ముంబైకి షాకిచ్చిన విదర్భ.. ఫైనల్స్లో కేరళతో అమీతుమీ తేల్చుకోనుంది. మరి.. ఈ రెండు జట్లలో ఎవరు చాంపియన్గా నిలుస్తారో చూడాలి




## బుమ్రా స్థానంలో షమీ విజృంభణ



మహ్మద్ షమి . భారత జట్టులో కీలక పేసర్! 2023 వన్డే ప్రపంచకప్లో అదిరే ప్రదర్శనతో జట్టు ఫైనల్ చేరడంలో ప్రధాన పాత్ర పోషించాడు. కానీ.. గాయం అతడిని చాలా నెలలు టీమ్ఇండియాకు దూరం చేసింది. ఇటీవలే ఇంగ్లాండ్తో సిరీస్లో పునరాగమనం చేశాడు. అయితే అతడికి అసలైన గ్రాండ్ ఎంట్రీ ఛాంపియన్స్ ట్రోఫీతోనే లభించింది. బంగ్లాదేశ్తో తొలి పోరులో అదిరే బౌలింగ్తో అయిదు వికెట్ల ప్రదర్శన చేశాడీ పేసర్. ఐసీసీ టోర్నీలు తనకు మ-రోసారి కలిసొస్తాయని నిరూపించుకున్నాడు. ముఖ్యంగా వన్డేల్లో తన సత్తాను మరోసారి నిరూపించుకున్నాడు.

**అదే పేస్.. అదే పదును** ఐసీసీ టోర్నమెంట్ అంటేనే చాలా ఒత్తిడి ఉంటుంది. కానీ షమి మాత్రం ఎలాంటి ఒత్తిడికి లోను కాకుండా చాలా తేలిగ్గా వికెట్లు పడగొడతాడు. ముఖ్యంగా పవర్ప్లేలో అతడు బంతిని బ్యాక్ ఆఫ్ లెంగ్త్, షార్ట్ లెంగ్త్ వేస్తూ బ్యాటర్లను బుట్టలో వేస్తున్నాడు. ఛాంపియన్స్ ట్రోఫీలో బంగ్లాదేశ్తో మ్యాచ్లో షమి ఇదే సూత్రాన్ని ఉపయోగించాడు. వికెట్ టు వికెట్ బౌలింగ్తో బంగ్లా బ్యాటర్లను కట్టడి చేశాడు. షాట్ కొట్టేలా ప్రేరేపించి బ్యాటర్లు తప్పు చేసేలా చేశాడు. గాయం తర్వాత లైన్ అండ్ లెంగ్త్ను కాస్త సర్దుకోవడం కూడా అతడికి కలిసొచ్చింది. మరోసారి ఐసీసీ టోర్నీల్లో అయిదు వికెట్ల ఘనత సాధించాడు. ఐసీసీ వన్డే టోర్నీల్లో 60 వికెట్లు తీసిన అతడు జహీరా న్ను దాటి అత్యధిక వికెట్లు తీసిన భారత బౌలర్గా నిలిచాడు. ఇదే మ్యాచ్లో వన్డే ఫార్మాట్లో 200 వికెట్లు సాధించి మరో మైలురాయి అందుకున్నాడు. విజ్డన్ ప్రకారం 50 ఓవర్ల ప్రపంచకప్, ఛాంపియన్స్ ట్రోఫీలో ఉత్తమ సగటు, ఉత్తమ వికెట్ టేకింగ్ స్ట్రైక్రేట్ కూడా షమి పేరిటే నమోదైంది. ఐసీసీ వన్డే ఈవెంట్లలో షమి పేరిట అయిదు అయిదు వికెట్ల ప్రదర్శనలు ఉన్నాయంటే అతడి స్థిరత్వాన్ని ఊహించొచ్చు. మెక్గ్రాత్, షేన్వార్న్, ముత్తయ్య మురళీధరన్ లాంటి దిగ్గజాల కంటే ఉత్తమైన స్ట్రైక్రేట్ షమిదే కావడం విశేషం.

**బుమ్రాకు బదులు..** జస్ప్రీత్ బుమ్రా గత కొంతకాలంగా భారత బౌలింగ్కు చుక్కానిగా ఉన్నాడు. ఎన్నో మ్యాచ్లో ఒంటి చేత్తో టీమ్ఇండియాను గెలిపించాడు. కానీ బోర్డర్-గావస్కర్ ట్రోఫీలో అయిన గాయం అతడిని మైదానానికి దూరం చేసింది. స్వదేశంలో ఇంగ్లాండ్తో సిరీస్ ఆడలేకపోవడంతో పాటు ఛాంపియన్స్ ట్రోఫీ నుంచి కూడా తప్పుకొన్నాడు. దీంతో పునరాగమనం చేసిన షమిపై పెద్ద భారం పడింది. ఒకవైపు సత్తా చాటాలి.. ఇంకోవైపు యువ బౌలర్లతో కూడిన పేస్ దళాన్ని నడిపించాలనే బాధ్యతతో ఈ బెంగాల్ బౌలర్ బరిలో దిగాడు. తొలి మ్యాచ్లోనే అతడు తన బాధ్యతను గొప్పగా నిర్వర్తించాడు. ఒకవైపు అదిరే బౌలింగ్తో ప్రత్యర్థి ఇన్నింగ్స్ను కకావికలం చేయడమే కాక.. యువ పేసర్ హర్షిత్ రాణాకు స్ఫూర్తినిచ్చి అతడూ చెలరేగేలా చేశాడు. దీంతో బుమ్రా లేని లోటు అభిమానులకు తెలియలేదు. అయితే షమి పని ఇక్కడితో అయిపోలేదు. ముందుంది అసలు సవాల్! ఆదివారం చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్పై అతడు ఇదే జోరును ప్రదర్శించాల్సి ఉంది. టోర్నీ ఆసాంతం బౌలింగ్ దళాన్ని ముందుకు తీసుకెళ్లాల్సి ఉంది. మరి ఈ పరీక్షలో అతడు ఎంతవరకు సఫలం అవుతాడో చూడాలి.

## ముంబైపై ప్రతీకారం తీర్చుకున్న విదర్భ



రంజీ ట్రోఫీ 2024-25 చివరి అంకానికి చేరింది. ఈ సీజన్లో తొలి ఫైనల్ బెర్త్ అధికారికంగా ఖరారైంది. రెండో సెమీఫైనల్లో ముంబైని ఓడించి విదర్భ వరుసగా రెండో సీజన్లో ఫైనల్కు చేరింది. గత సీజన్ ఫైనల్లో ముంబై చేతిలో ఎదురైన పరాభవానికి విదర్భ ఈ సీజన్ సెమీస్లో ప్రతీకారం తీర్చుకుంది. నాగ్పూర్లోని విదర్భ క్రికెట్ అసోసియేషన్ మైదానంలో జరిగిన సెమీ ఫైనల్లో ముంబైపై విదర్భ 80 పరుగుల తేడాతో గెలుపొందింది. విదర్భ నిర్దేశించిన 406 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో ముంబై 325 పరుగులకు ఆలౌటైంది. హర్ష్ దూబే 5, యశ్ ఠాకూర్, పార్థ్ రేఖడే తలో రెండు వికెట్లు తీసి ముంబైని దెబ్బకొట్టారు. ముంబై ఇన్నింగ్స్లో ఎవ్వరూ భారీ స్కోర్లు చేయలేదు

# పాకిస్థాన్తో మ్యాచ్కు టీమిండియాలో కీలక మార్పులు..



తౌహీద్ హృదయ్ ఈ లైఫ్ను పూర్తిగా సద్వినియోగం చేసుకుని సెంచరీ సాధించాడు. పాకిస్తాన్ లాంటి పెద్ద జట్టుతో ఆడితే, ఇలాంటి తప్పులు మళ్ళీ జరగకుండా ఉండాలంటే టీం ఇండియాకు చురుకైన వికెట్ కీపర్ అవసరం. ఇటువంటి పరిస్థితిలో, రిషబ్ పంత్ను ప్లేయింగ్ 11లో చేర్చవచ్చు. పంత్ వేగంగా పరుగులు సాధించగల సమర్థుడు కూడా. ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో తన తొలి మ్యాచ్లో రోహిత్ శర్మ సేన బంగ్లాదేశ్ను 6 వికెట్ల తేడాతో ఓడించింది. ఈ విధంగా, టీమ్ ఇండియా మెగా ఈవెంట్లో తన ప్రచారాన్ని విజయంతో ప్రారంభించింది. భారతదేశం తరపున ఈ విజయానికి హీరోలు శుభ్మాన్ గిల్, మహమ్మద్ షమీ అనే సంగతి తెలిసిందే. కుడిచేతి వాటం పేసర్ షమీ 5 వికెట్లు పడగొట్టగా, గిల్ అజేయ సెంచరీతో కీలకంగా వ్యవహరించాడు.

ఇప్పుడు ఛాంపియన్స్ ట్రోఫీలో, భారత జట్టు ఫిబ్రవరి 23న పాకిస్థాన్తో తన రెండవ మ్యాచ్ ఆడనుంది. పాకిస్తాన్ ఒక మ్యాచ్ ఓడిపోయింది. కాబట్టి, పాక్ జట్టుపై చాలా ఒత్తిడి ఉంటుంది. అదే సమయంలో, పాకిస్తాన్పై కూడా తన విజయ పరంపరను కొనసాగించాలనే ఉద్దేశ్యంతో టీమ్ ఇండియా రంగంలోకి దిగుతుంది. ఇటువంటి పరిస్థితిలో, టీమిండియా ప్లేయింగ్ 11 లో కొన్ని మార్పులు కనిపించే అవకాశం ఉంది. పాకిస్థాన్తో జరిగే మ్యాచ్లో భారత జట్టు ప్లేయింగ్ 11 నుంచి తొలగించబడే ముగ్గురు ఆటగాళ్ల గురించి ఇప్పుడు తెలుసుకుందాం..

కేఎల్ రాహుల్: ఈ మ్యాచ్లో బ్యాటింగ్ చేస్తున్నప్పుడు కేఎల్ రాహుల్ 47 బంతుల్లో 41లి పరుగులతో కీలక ఇన్నింగ్స్ ఆడినప్పటికీ, వికెట్ కీపింగ్లో తన మ్యాజిక్ను ప్రదర్శించడంలో అతను విఫలమయ్యాడని నిరూపితమైంది. అతను చేసిన ఒక్క తప్పుకు మొత్తం జట్టు పరిణామాలు అనుభవించాల్సి వచ్చింది. బంగ్లాదేశ్ ఇన్నింగ్స్ 23వ ఓవర్లో తౌహీద్ హిర్దున్ని స్టంప్ చేసే చాలా సులభమైన అవకాశాన్ని రాహుల్ మిస్ చేసుకున్నాడు. రాహుల్ బంతిని సేకరించలేకపోయాడు. ఈ కారణంగా విరాట్ కోహ్లీ కూడా చాలా కోపంగా కనిపించాడు.

హర్షిత్ రాణా: రెండో మ్యాచ్లో యువ ఫాస్ట్ బౌలర్ హర్షిత్ రాణాను కూడా ప్లేయింగ్ 11 నుంచి తొలగించే అవకాశం ఉంది. బంగ్లాదేశ్తో జరిగిన మ్యాచ్లో, హర్షిత్ రాణా తొలి ఓవర్లలో ఒకే ఒక వికెట్ తీయగలిగాడు. అతను షమీకి బాగా మద్దతు ఇచ్చి ఉంటే, బహుశా బంగ్లాదేశ్ జట్టు 100 కంటే తక్కువ పరుగులకే పరిమితం అయ్యేది. ఇటువంటి పరిస్థితిలో, పాకిస్థాన్తో జరిగే రెండవ మ్యాచ్లో రాణాను బెంచ్పై ఉంచడం ద్వారా అర్ష్దీప్ సింగ్ను ప్లేయింగ్ 11లో చేర్చవచ్చు. 2024 టీ20 ప్రపంచ కప్లో ఫాస్ట్ బౌలింగ్ దాడిలో జస్ప్రీత్ బుమ్రాకు మద్దతు ఇవ్వడంలో అర్ష్దీప్ సింగ్ అద్భుతమైన పాత్ర పోషించాడు.

కుల్దీప్ యాదవ్: బంగ్లాదేశ్తో జరిగిన మ్యాచ్లో చైనామన్ బౌలర్ కుల్దీప్ యాదవ్ ఒక్క వికెట్ కూడా తీయలేకపోయాడు. అతని నుంచి ఇంతటి ప్రదర్శనను జట్టు, అభిమానులు అస్సలు ఊహించలేదు. కుల్దీప్ తన 10 ఓవర్లలో 43 పరుగులు ఇచ్చాడు. కుల్దీప్ ప్రదర్శన చూస్తుంటే, పాకిస్తాన్తో జరగనున్న మ్యాచ్లో అతను ఆడకపోవడమే అనిపిస్తోంది. అతని స్థానంలో, వరుణ్ చక్రవర్తిని ప్లేయింగ్ 11 లో భాగం చేయవచ్చు.

# ఆదివారమే దాయాదుల పోరు

ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ లో భారత్ విజయంతో బోణీ కొట్టగా.. పాకిస్థాన్ ఓటమితో ఆరంభించింది. డిఫెండింగ్ ఛాంపియన్గా బరిలోకి దిగిన పాక్కు కివీస్ చేతిలో పరాభవం ఎదురైంది. అలాగే ఓపెనర్ ఫకర్ జమాన్ గాయం కారణంగా దూరం కావడం ఆ జట్టుకు మరో దెబ్బ. ఇలాంటి పరిస్థితుల్లో టీమ్ఇండియాను ఢీకొట్టేందుకు పాక్ సిద్ధమవుతోంది. ఆదివారం భారత్ - పాక్ మ్యాచ్ జరగనుంది. దాయాదుల పోరంటే సర్వత్రా ఆసక్తి ఉంటుందని తెలుసు కదా. ఇప్పటి వరకు చాలా మ్యాచుల్లో ఇరు జట్లు తలపడగా.. వివాదస్పదంగా మారిన సందర్భాలూ ఉన్నాయి. వాటిల్లో కొన్నింటి గురించి తెలుసుకుందాం..




**జావెద్ మియాందాద్ - కిరణ్ మోరె:** వన్డే ప్రపంచ కప్ 1992లో భారత్ - పాకిస్థాన్ తలపడ్డాయి. వికెట్ల వెనుక టీమ్ఇండియా కీపర్ కిరణ్ మోరె మాట్లాడుతుంటే జావెద్ మియాందాద్కు ఆగ్రహం వచ్చింది. కిరణ్తో జావెద్ ఏదో వ్యాఖ్యలు చేశాడు. ఆ తర్వాత కిరణ్ మోరెను అనుకరిస్తూ కంగారూల మాదిరి జావెద్ మియాందాద్ వ్యవహరించిన తీరు భారత సారథి అజారుద్దీన్కు కోపం తెప్పించింది.

**వెంకటేశ్ ప్రసాద్పై స్లెడ్జింగ్:** బౌలర్పై స్లెడ్జింగ్ చేస్తే ఎంతటి ప్రమాదకరమో 1996 వన్డే ప్రపంచ కప్లో పాక్కు తెలుసొచ్చింది. అప్పటి వరకు దూకుడుగా సాగుతున్న ఇన్నింగ్స్కు తెరపడేలా చేసింది. భారత బౌలర్ వెంకటేశ్ ప్రసాద్ బౌలింగ్లో పాక్ బ్యాటర్ ఆమిర్ సోహైల్ బౌండరీ కొట్టాడు. తన షాట్ను చూపిస్తూ వెంకటేశ్పై సోహైల్ స్లెడ్జింగ్ చేశాడు. అయితే, ఆ తర్వాత బంతికే సోహైల్ను ఔట్ చేసిన ప్రసాద్ పాక్కు షాక్ ఇచ్చాడు.

**ఇంజమామ్ను 'ఆలూ' అంటూ:** సాధారణంగా పాక్ మాజీ కెప్టెన్ ఇంజామమ్ ఉల్ హక్ మైదానంలో కాస్త కూల్గానే ఉంటాడు. అయితే, 1997లో జరిగిన ఓ మ్యాచ్ సమయంలో ఇంజామామ్కు కోపం వచ్చింది. దానికి కారణం ఓ అభిమాని పదేపదే.. లావుగా ఉండే ఇంజమామ్ను టార్గెట్ చేస్తూ చేసిన వ్యాఖ్యలే. బౌండరీ లైన్ వద్ద ఫీల్డింగ్ చేస్తుండగా.. ఆలూ అంటూ ఓ ఫ్యాన్ అరిచాడు. అదంతా మైక్రోఫోన్లలో రికార్డైంది. దీంతో వెంటనే డ్రెస్సింగ్ రూమ్ వైపు చూసి.. బ్యాట్ను తెప్పించాడు. ప్రేక్షకుల దిశగా చూసి ఇప్పుడు అనండంటూ బ్యాట్ను చూపించాడు. సెక్యూరిటీ సిబ్బంది వచ్చి పరిస్థితిని చక్కదిద్దారు. అతడిని ఐసీసీ మందలించింది. అయితే, వ్యక్తిగత దూషణలకు దిగడంతోనే అలా ప్రవర్తించినట్లు ఆ తర్వాత ఇంజమామ్ వెల్లడించాడు.

**గంభీర్ - షాహిద్ అఫ్రిది వాగ్వాదం:** భారత ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ క్రికెటర్గా చాలా దూకుడుగా ఉండేవాడు. పాకిస్థాన్ మాజీ కెప్టెన్ షాహిద్ అఫ్రిది ప్రవర్తనా ఇలానే ఉంటుంది. 2007లో మ్యాచ్ సమయంలో అఫ్రిది బౌలింగ్లో గంభీర్ బౌండరీ కొట్టాడు. దీంతో వీరిద్దరి మధ్య స్వల్పంగా మాటల యుద్ధం మొదలైంది. ఇద్దరూ వెనక్కి తగ్గకపోవడంతో వాగ్వాదం కాస్త పెద్దదిగా మారే క్రమంలో ఫీల్డ్ అంపైర్ కలగజేసుకొని పరిస్థితిని అదుపులోకి తెచ్చాడు. వీరిద్దరూ ఆటకు వీడ్కోలు పలికిన తర్వాత కూడానూ సోషల్ మీడియా వేదికగా చాన్నాళ్లపాటు క్రికెట్, రాజకీయాలపై మాటల యుద్ధం కొనసాగించడం గమనార్హం.

**అక్తర్కు హర్భజన్ 'సిక్స్' సంబరాలు:** భారత మాజీ స్పిన్నర్ హర్భజన్ సింగ్, పాకిస్థాన్ మాజీ పేసర్ షోయబ్ అక్తర్ ఇప్పుడు ఛాంపియన్స్ ట్రోఫీలో కామెంటేటర్లుగా సందడి చేస్తున్నారు. వీరిద్దరూ కలిసి హాయ్ భాయ్ అంటూ వీడియోలు పెట్టారు. కానీ, క్రికెట్ ఆడే రోజుల్లో మాత్రం చాలా దూకుడుగా ఉండేవారు. అందుకు 2010 ఆసియా కప్లో హర్భజన్ - అక్తర్ మధ్య జరిగిన ఘటనే ఉదాహరణ. భజ్జీ బ్యాటింగ్ చేస్తుండగా అక్తర్ డాట్ బాల్స్ వేసి కట్టడి చేశాడు. ఆ సమయంలో స్లెడ్జింగ్ చేయడంతో హర్భజన్కు కోపం వచ్చింది. చివరి ఓవర్లో ఆమిర్ వేసిన బంతిని సిక్స్గా మలిచిన హర్భజన్ భారత్ను గెలిపించాడు. వెంటనే అక్తర్ వద్దకు వెళ్లి పెద్ద ఎత్తున సంబరాలు చేసుకోవడం మొదలుపెట్టాడు. అప్పుడు అది పెద్ద హాట్ టాపిక్గా మారిపోయింది.

## సౌరవ్ గంగూలీకి రోడ్డు ప్రమాదం



టీమిండియా మాజీ క్రికెటర్ సౌరవ్ గంగూలీ కారు ప్రమాదానికి గురైంది. దుర్గాపూర్ ఎక్స్ప్రెస్వే మీదుగా తన కాన్వాయ్తో బుర్ద్వాన్ కు వెళుతుండగా ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదం నుంచి సౌరవ్ గంగూలీ తృటిలో తప్పించుకుని ప్రాణాలతో బయటపడ్డారు. మీడియా నివేదికల ప్రకారం, అతని కాన్వాయ్ మధ్యలో ఒక లారీ వచ్చింది, దాని కారణంగా కార్లు సడెన్ బ్రేకులు వేయాల్సి వచ్చింది. దీంతో ప్రమాదం జరిగింది. అయితే, ఈ ప్రమాదంలో గంగూలీ గాయపడలేదని సమాచారం.

**కాన్వాయ్ కార్లు ఢీకొన్నాయి :** లారీ మధ్యలోకి రాగానే, గంగూలీ డ్రైవర్ వెంటనే బ్రేక్ వేశాడు, కానీ కాన్వాయ్ వెనుక ఉన్న వాహనాలు ఢీకొన్నాయి. అయితే, ఎవరికీ ఎటువంటి ప్రమాదం జరగలేదు. ఈ ప్రమాదంలో దాదా, అతని కారుకు ఎటువంటి నష్టం జరగలేదని దాద్పూర్ పోలీస్ స్టేషన్ అధికారి ఒకరు తెలిపారు. దాదా బుర్ద్వాన్ విశ్వవిద్యాలయానికి వెళ్తున్నారు.ప్రమాదం తర్వాత, దాదా చాలా సమయం రోడ్డుపై వేచి ఉండాల్సి వచ్చింది. ఆ తర్వాత ఆయన కార్యక్రమానికి వెళ్లిపోయారు. గంగూలీ బుర్ద్వాన్ విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి హాజరు కావడానికి వెళ్తున్నాడు.

## మా జట్టుకు ఆడే అర్హతే లేదు

### పాక్ మాజీ వికెట్ కీపర్ కమ్రాన్ అక్మల్




స్వదేశంలో జరుగుతున్న ఛాంపియన్స్ ట్రోఫీని పాకిస్థాన్ ఘోర పరాభవంతో ప్రారంభించింది. న్యూజిలాండ్తో జరిగిన మొదటి మ్యాచ్లో 60 పరుగుల తేడాతో ఓటమి చవిచూసింది. దీంతో ఆ జట్టుపై మాజీ క్రికెటర్ల నుంచి తీవ్రస్థాయిలో విమర్శలు వచ్చాయి. పాక్ మాజీ వికెట్ కీపర్ కమ్రాన్ అక్మల్ మరో అడుగు ముందుకేసి.. జింబాబ్వే-ఐర్లాండ్తో సిరీసుల్లో ఆడుకోవాలని వ్యాఖ్యానించాడు. అక్కడ గెలిచి ఛాంపియన్స్ ట్రోఫీలోకి రావాలని కెప్టెన్ మహమ్మద్ రిజ్వాన్కు అక్మల్ చురకలంటించాడు.

"ప్రతిష్ఠాత్మక ఛాంపియన్స్ ట్రోఫీ నుంచి పాకిస్థాన్ జట్టు వైదొలగాలి. జింబాబ్వే, ఐర్లాండ్ల మధ్య జరుగుతోన్న సిరీస్లో పాల్గొనాలి. అందులో విజయం సాధిస్తేనే మా టీంకు ఛాంపియన్స్ ట్రోఫీలో పోటీపడే అర్హత ఉన్నట్లు. ఇలా అనడానికి కారణం ఉంది. మా జట్టు ఆటతీరు ఇలానే ఉంది. గత ఆరేడేళ్ల నుంచి మా జట్టు క్రికెట్ ప్రమాణాలు అతి ఘోరంగా పడిపోయాయి' అని కమ్రాన్ అక్మల్ వ్యాఖ్యానించాడు.

**కివీస్ను చూసి నేర్చుకోండి :** "పాకిస్థాన్తో మ్యాచ్లో కివీస్ నిలకడైన ఆటతీరును ప్రదర్శించింది. మూడు వికెట్లు కోల్పోయినా స్ట్రైక్ను రొటేట్ చేస్తూ ఆ జట్టు బ్యాటర్లు పరుగులు రాబట్టారు. తొలుత నెమ్మదిగా ఆడి.. మ్యాచ్ తమ నియంత్రణలోకి వచ్చిందని భావించాక దూకుడు పెంచారు. పరిణితి చెందిన జట్టు చేసే పని అదే. కనీసం కివీస్ను చూసైనా పాక్ నేర్చుకోవాలి. విల్ యంగ్, టామ్ లేథమ్ నిలకడగా ఆడి సెంచరీ సాధించారు" అని కమ్రాన్ అక్మల్ తెలిపాడు. మొదట బ్యాటింగ్ చేసిన కివీస్ పాకిస్థాన్ ముందు 320 పరుగుల భారీ లక్ష్యాన్ని నిర్దేశించింది. తర్వాత ఛేజింగ్లో పాక్ విఫలమైంది. కివీస్ బౌలర్ల దెబ్బకు పాక్ జట్టు కేవలం 260 పరుగులకే పరిమితమైంది.

## ‘ఓ భామ అయ్యో రామ’ తో అతిథి పాత్రలో మెరవనున్న హరీష్ శంకర్

వైవిధ్యమైన చిత్రాలతో ప్రేక్షకులను అలరిస్తున్న యువ కథానాయకుడు సుహాస్, మరో అందమైన ప్రేమ కథా చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి సిద్ధంగా ఉన్నాడు. ఈ చిత్రంలో ప్రతి ఫ్రేమ్‌లో ఎంటర్‌టైన్‌మెంట్ అందిస్తూ అందరిని అలరించడానికి సిద్ధమయ్యాడు హీరో సుహాస్ ‘ఓ భామ అయ్యో రామ’ అనే ఈ ప్రేమకథలో మలయాళ నటి మాళవిక మనోజ్ (జో ఫేమ్) కథానాయికగా పరిచయమవుతోంది. ఈ సినిమాను రామ్ గోధల తన తొలి ప్రయత్నంగా దర్శకత్వం చేస్తున్నారు,వీ ఆర్ట్స్ పతాకంపై హరీష్



నల్ల ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రముఖ కథానాయకుడు రానా దగ్గుబాటి స్పిరిట్ మీడియా ఈ చిత్రాన్ని విడుదల చేయనుంది. కాగా ఈ చిత్రంలో ప్రముఖ మాస్ దర్శకుడు హరీష్ శంకర్ ఓ అతిథి పాత్రలో కనిపించబోతున్నాడు. సినిమాలో ఆయన గెస్ట్ రోల్ అందరిని సర్‌ప్రైజ్ చేస్తుంది. ఈ పాత్ర ఆయన చేస్తేనే బాగుంటుందని భావించిన మేకర్స్ హరీష్ శంకర్‌ను ఒప్పించి ఆయన పాత్రకు సంబంధించిన షూటింగ్‌ను ఇటీవల పూర్తిచేశారు. నిర్మాత మాట్లాడుతూ " సుహాస్ కెరీర్‌కు మైలురాయిగా నిలిచే చిత్రంగా ఇది ఉంటుంది. ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా ఓ బెస్ట్ క్వాలిటీ సినిమాను అందించబోతున్నాం. ఈ చిత్రంలో సున్నితమైన ప్రేమ భావోద్వేగాలతో పాటు అంతకు మించిన ఫన్ ఉంటుంది. ఈ చిత్రంలోని వినోదం ఆడియన్స్‌ను ఎంతో ఎంటర్‌టైన్ చేస్తుందనే నమ్మకం వుంది. హరీష్‌శంకర్ అడ్గగానే మా చిత్రంలో అతిథి పాత్రను చేసినందుకు ఆయన కృతజ్ఞతలు. ఈ వేసవిలో ఓ భామ అయ్యో రామ బెస్ట్ ఎంటర్ టైనర్ చిత్రంగా నిలుస్తుందనే నమ్మకం ఉంది’ అన్నారు.

## ఎర్రచీర - ది బిగినింగ్" గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్

బేబి డమరి సమర్పణలో శ్రీ పద్మాయల ఎంటర్టైన్మెంట్స్ -శ్రీ సుమన్ వెంకటాద్రి ప్రొడక్షన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం "ఎర్రచీర - ది బిగినింగ్". ఈ సినిమాలో నటుడు రాజేంద్రప్రసాద్ ముద్దుల మనవరాలు బేబీ సాయి తేజస్విని నటిస్తోంది. "ఎర్రచీర - ది బిగినింగ్" మూవీకి సుమన్ బాబు స్వీయ దర్శకత్వం వహిస్తూ ఒక ముఖ్య పాత్ర పోషించారు. మదర్ సెంటిమెంట్, హార్రర్, యాక్షన్ కథతో ఈ



సినిమా తెరకెక్కింది. శివరాత్రి కానుకగా "ఎర్రచీర - ది బిగినింగ్" గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కావలసి ఉంది. అయితే టెక్నికల్ కారణాలతో సినిమా రిలీజ్ వాయిదా వేశారు. వేసవి కానుకగా ఈ సినిమాని ఏప్రిల్ నెలలో ప్రేక్షకుల ముందుకు తీసుకువచ్చేందుకు ప్లాన్ చేస్తున్నారు. ఈ సందర్భంగా దర్శకుడు సుమన్ బాబు మాట్లాడుతూ సినిమా చూసిన వారందరూ అద్భుతంగా ఉందని కొనియాడారని అన్నారు. సినిమా ఆలస్యం కావచ్చు కానీ కంటెంట్ మాత్రం కంటెంట్ ఖతర్నాక్ గా ఉందని చూసినవారు అందరూ అంటున్నారు అని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## "డ్యాన్స్ ఐకాన్ 2 - వైల్డ్ ఫైర్" కోసం భారీ ప్రమోషన్


డ్యాన్స్ లవర్స్ ను మెస్మరైజ్ చేసిన డ్యాన్స్ ఐకాన్ సీజన్ 1కు కొనసాగింపుగా "డ్యాన్స్ ఐకాన్ సీజన్ 2 వైల్డ్ ఫైర్" ఆహా ఓటీటీలో సెన్సేషన్ క్రియేట్ చేస్తోంది. ఈ షో కు ఓంకార్, హీరోయిన్ ఫరియా అబ్దుల్లా, శేఖర్ మాస్టర్ హోస్ట్ లు గా వ్యవహరిస్తున్నారు. డ్యాన్స్ ఐకాన్ 2 వైల్డ్ ఫైర్ కార్యక్రమంలో దేశవ్యాప్తంగా కంటెస్టెంట్స్ పాల్గొంటున్నారు. పంచభూతాల్లాంటి ఐదుగురు కంటెస్టెంట్స్ తమ పర్ ఫార్మెన్స్ లతో మెస్మరైజ్ చేస్తున్నారు. "డ్యాన్స్ ఐకాన్ సీజన్ 2 వైల్డ్ ఫైర్" కోసం భారీ ప్రమోషన్ చేస్తోంది ఆహా ఓటీటీ. హుస్సేన్ సాగర్ మధ్యలో 5 టన్నుల హ్యూజ్ హోర్డింగ్ ఏర్పాటు చేశారు. హుస్సేన్ సాగర్ కు వచ్చే పర్యాటకులను నీటిలో తేలియాడే ఈ హోర్డింగ్ ఆకట్టుకుంటోంది. ఈ సందర్భంగా ఆహా ఓటీటీ చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ విపిన్ ఉన్ని మాట్లాడుతూ - "డ్యాన్స్ ఐకాన్ సీజన్ 2 వైల్డ్ ఫైర్" షోకు హ్యూజ్ రెస్పాన్స్ రావడం హ్యాపీగా ఉంది.




ప్రేక్షకులు "డ్యాన్స్ ఐకాన్ సీజన్ 2 వైల్డ్ ఫైర్" ను బాగా ఎంజాయ్ చేస్తున్నారు. ఈ షోకు మరింత ప్రమోషన్ కల్పించేందుకు హుస్సేన్ సాగర్ మధ్యలో 5 టన్నుల హ్యూజ్ హోర్డింగ్ ఏర్పాటు చేశాం. ఇలాంటి హోర్డింగ్ ఏర్పాటు చేయడం ఇదే మొదటి సారి. హుస్సేన్ సాగర్ కు వచ్చే పర్యాటకులను నీటిలో తేలియాడే ఈ హోర్డింగ్ విశేషంగా ఆకట్టుకుంటోంది అన్నారు.

## "మార్కో", ఆకట్టుకుంటున్న కొత్త ట్రైలర్

ఉన్ని ముకుందన్ బ్లాక్ బస్టర్ యాక్షన్ థ్రిల్లర్ మూవీ "మార్కో" ఆహా ఓటీటీలో స్ట్రీమింగ్ కు రెడీ అవుతోంది. ఈ సినిమా రేపటి నుంచి ఆహాలో స్ట్రీమింగ్ కానుంది. ఈ చిత్రాన్ని దర్శకుడు హనీఫ్ అదేని రూపొందించారు. క్యూబ్ ఎంటర్ టైన్ మెంట్స్, ఉన్ని ముకుందన్ ఫిలింస్ సంయుక్తంగా నిర్మించాయి. మార్కో కొత్త ట్రైలర్ రిలీజ్ చేశారు. ఈ ట్రైలర్ థ్రిల్లింగ్ యాక్షన్ ఎపిసోడ్స్, ఎమోషన్ తో ఆకట్టుకుంటోంది. తను ఎంతో ప్రేమించే సోదరుడు విక్టర్ ను చంపిన వారిపై మార్కో పగ తీర్చుకునే తీరు హై ఎండ్ యాక్షన్ సీక్వెన్సులతో ఇంప్రెస్ చేసింది. ఈ చిత్రంలో ఉన్ని ముకుందన్ తో పాటు సిద్ధిక్, జగదీష్, అభిమన్యు ఎస్ తిలకన్, కబీర్ దుహాన్ సింగ్, అన్సన్ పాల్, యుక్తి తరేజా కీలక పాత్రల్లో నటించారు. గతేడాది డిసెంబర్ 20న వరల్డ్ వైడ్ రిలీజ్ మలయాళ చిత్ర పరిశ్రమలో అత్యధిక వసూళ్లు సాధించింది. మార్కో తెలుగులోనూ రిలీజై ఘన విజయాన్ని అందుకుంది. ఆహా ఓటీటీ ద్వారా మార్కో సినిమా మరింతమంది మూవీ లవర్స్ కు రీచ్ కానుంది.





## చిరుతో రాణి

మెగాస్టార్ చిరంజీవి, శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో ఓ కొత్త చిత్రం వస్తున్న సంగతి తెలిసిందే. మెగాస్టార్‌లో రౌద్రాన్ని మరోసారి వెండి తెరపై ఆవిష్కరించబోతున్నాడు. భారీ యాక్షన్ థ్రిల్లర్ చిత్రమిది. 30 ఏళ్ల క్రితం నాటి మెగాస్టార్ ని మళ్లీ చూపించబోతున్నాడు. భారీ మాస్ చిత్రమని ఇప్పటికే ప్రకటన కూడా వచ్చేసింది. చిరంజీవి నుంచి ఇలాంటి సీరియస్ యాక్షన్ థ్రిల్లర్ లు చాలా కాలమవుతుంది. దీంతో శ్రీకాంత్ మార్క్ యాక్షన్ ఎంటర్ టైనర్ అని తేలిపోయింది. ‘దసరా’తో తానెంత మాస్ డైరెక్టర్ అన్నది ప్రూవ్ అయింది. ఈ నేపథ్యంలో 158పై అంచనాలు ఇప్పటి నుంచి పీక్స్‌కి చేరుతున్నాయి. ప్రస్తుతం శ్రీకాంత్ ప్రీ ప్రొడక్షన్ పనుల్లో బిజీగా ఉన్నాడు. సినిమాకు ఎలాంటి నటీనటులని ఎంపిక చేయాలి? టెక్ని కల్ టీమ్ ఎలాంటిదై ఉండాలి? తన కాన్సెప్ట్ కి పాన్ ఇండియా అప్పిరియన్స్ రావాలంటే ఏం చేయాలి? అన్న దానిపై సీరియస్ గా వర్క్ చేస్తున్నాడు. ఈ నేపథ్యంలోనే ఓ మెగా లీక్ అందింది. ఇందులో హీరోయిన్ గా ఎవర్ని ఎంపిక చేయాలి? అన్న అంశంపై మెగాస్టార్‌తో చర్చకు రాగా... బాలీవుడ్ నటి రాణీ ముఖర్జీ అయితే బాగుంటుందని సూచించారట. రాణీ ముఖర్జీ అయితే చిరంజీవి ఏజ్ ని కూడా బ్యాలెన్స్ చేస్తుంది. చిరంజీవి ఇప్పటికే 70 దగ్గర ఉన్న సంగతి తెలిసిందే. రాణీ ముఖర్జీకి 46. ఈ జోడీ తెరపై బ్యూటీఫుల్‌గా ఉంటుంది. అందులో ఎలాంటి డౌట్ లేదు. ఈ నేపథ్యంలోనే డైరెక్టర్ రాణీ పేరు సూచించగానే చిరంజీవి ఒకే చేసినట్లు లీకులందుతున్నాయి. అయితే ఈ ప్రాజెక్ట్‌కి రాణీ ముఖర్జీ ఒకే చెప్పాలి. ఈ ప్రపోజల్ ఇంకా హైదరాబాద్ లోనే ఉంది.

## ఫిబ్రవరి 24న HIT: ది 3rd కేస్ ఇంటెన్స్ టీజర్



నేచురల్ స్టార్ నాని హైలీ యాంటిసిపేటెడ్ క్రైమ్ థ్రిల్లర్ HIT: ది 3rd కేస్, ట్యాలెంటెడ్ డైరెక్టర్ శైలేష్ కొలను దర్శకత్వంలో HIT సిరీస్‌లో మూడవ భాగంగా రాబోతున్న ఈ చిత్రం ఇప్పటికే గ్లింప్స్, పోస్టర్‌లకు అద్భుతమైన స్పందనతో భారీ అంచనాలను నెలకొల్పింది. వాల్ పోస్టర్ సినిమా బ్యానర్‌పై ప్రశాంతి తిపిర్నేని, నాని యూనిమస్ ప్రొడక్షన్స్‌తో కలిసి నిర్మించిన ఈ చిత్రం షూటింగ్ వేగంగా జరుగుతోంది. ఈ చిత్ర టీజర్‌కు సంబంధించిన అప్‌డేట్‌తో మేకర్స్ వచ్చారు. ఈ చిత్రం ఇంటెన్స్ టీజర్‌ను ఫిబ్రవరి 24న నాని పుట్టినరోజు సందర్భంగా విడుదల చేయనున్నారు. ఈ చిత్ర ప్రధాన కథాంశం, నాని పోషిస్తున్న ఫెరోషియస్ అర్జున్ సర్కార్ క్యారెక్టర్ తో పాటు మిగతా పాత్రల గురించి కీలక వివరాలను ఆవిష్కరించడానికి టీం సిద్ధంగా ఉంది. టీజర్ పోస్టర్ లో నాని చేతిలో గొడ్డలి పట్టుకొని, తన పాదాల దగ్గర పడిపోయిన మనుషులతో కమాండింగ్ పోజిషన్‌లో కనిపిస్తున్నారు. ఈ బోల్డ్ ఇమేజ్ అతని పాత్ర యొక్క ఫెరోషియస్ అండ్ ఇంటెన్స్ నేచర్ ని తెలియజేస్తోంది. ఈ చిత్రంలో నానికి జోడిడా శ్రీనిధి శెట్టి కథానాయిక పాత్రలో నటించింది. ఈ మూవీకి ట్యాలెంటెడ్ టెక్నికల్ టీం వర్క్ చేస్తున్నారు. సాను జాన్ వర్గీస్ డీవోపీ, మిక్కీ జె. మేయర్ సంగీతం అందిస్తున్నారు, కార్తీక శ్రీనివాస్ ఆర్ ఎడిటర్, శ్రీ నాగేంద్ర తంగల ప్రొడక్షన్ డిజైనర్.

## ‘మజాకా’ నుంచి ‘సొమ్మసిల్లి పోతున్నావే’ సాంగ్

ప్రీపుల్స్ స్టార్ సందీప్ కిషన్ మోస్ట్ ఎవైటెడ్ 30వ మూవీ మజాకా, త్రినాధ రావు నక్కిన దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం విడుదలకు ముందే సంచలనం సృష్టిస్తోంది. టీజర్, విడుదలైన పాటలు ఇప్పటికే అంచనాలను రేకెత్తించాయి, ప్రేక్షకులను అలరించే హిలేరియస్ ఎంటర్‌టైనర్‌గా సినిమా ఉండబోతున్నాయని ప్రామిస్ చేశాయి. ఎకె ఎంటర్‌టైన్‌మెంట్స్, హాస్య మూవీస్, జీ స్టూడియోస్ బ్యానర్‌లపై రాజేష్ దండా, ఉమేష్ కెఆర్ బన్సల్ నిర్మిస్తున్నారు. సహ నిర్మాత బాలాజీ గుత్తా. నిర్మాతలు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఫోక్ సాంగ్ సోమ్మసిల్లి పోతున్నావే రిలీజ్ చేశారు. ప్రైవేట్ ఆల్బమ్ ద్వారా తొలిసారిగా ప్రజాదరణ పొందిన సొమ్మసిల్లి పోతున్నావే ఇప్పుడు న్యూ జనరేషన్ శ్రోతలను అలరించడానికి రీఇన్వెంట్ చేశారు. ఇప్పటికే అద్భుతమైన విజయాన్ని సాధించిన ఈ జానపద పాటకు కొత్త ట్విస్ట్ ఇస్తూ హై ఎనర్జీ చార్మ్ ని తిరిగి పరిచయం చేశారు. లియోన్ జేమ్స్ స్వరపరిచిన ఈ ట్రాక్, మోడరన్ బీట్‌లను సాంప్రదాయ జానపద సౌండ్స్ బ్లెండ్ చేసి, ప్రేక్షకులను అలరిస్తుంది. పవర్ ఫుల్ రీమిక్స్ ఎనర్జీని పెంచుతుంది, ప్రతి ఒక్కరినీ కదిలించేలా వైరల్ సాంగ్ గా మారింది. రాము రాథోడ్, ప్రసన్న కుమార్ బెజవాడ రాసిన ఈ పాట సాహిత్యం రస్టిక్ పదాలతో ఆకట్టుకుంది.




## ఆకట్టుకుంటోన్న దండోర ఫస్ట్‌బీట్



నేషనల్ అవార్డ్ గెలుచుకున్న చిత్రం ‘కలర్ ఫోటో’..బ్లాక్‌బస్టర్ మూవీ ‘బెదురులంక 2012’ చిత్రాలను నిర్మించి అందరి దృష్టిని ఆకర్షించిన లౌక్య ఎంటర్‌టైన్‌మెంట్స్ అధినేత రవీంద్ర బెనర్జీ ముప్పానేని రూపొందిస్తోన్న తాజా చిత్రం ‘దండోరా’. మురళీకాంత్ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న ఈ మూవీ నుంచి మేకర్స్ ఫస్ట్ బీట్ పేరుతో వీడియో గ్లింప్స్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఫస్ట్ బీట్ వీడియోను గమనిస్తే.. అగ్ర వర్ణాలకు చెందిన అమ్మాయిల ప్రేమించి పెళ్లి చేసుకున్న, అగ్ర వర్ణాలకు ఎదురు తిరిగినా ఎలాంటి దౌర్జన్యకాండ జరుగుతున్నాయనే అంశాన్ని ఆధారంగా చేసుకుని దండోరా సినిమాను తెరకెక్కించారు. టెక్నాలజీ పరంగా ఎన్నో మలుపులు తీసుకుని ముందుకెళుతోన్న నేటి సమాజంలో ఇప్పటికీ ఇలాంటి దురాగతాలు జరుగుతున్నాయా? అని ఫస్ట్ బీట్ వీడియోను గమనిస్తుంటే ఆశ్చర్యమిస్తోంది. తెలంగాణ గ్రామీణ నేపథ్యంలో మన పురాతన ఆచారాలు, సాంప్రదాయాలను ఆవిష్కరిస్తూనే వ్యంగ్యం, చక్కటి హాస్యం, హృదయాన్ని హత్తుకునే భావోద్వేగాల కలయికగా ఈ సినిమాను ఆవిష్కరిస్తున్నారు. విలక్షణ నటుడు శివాజీతో పాటు నవదీప్, నందు, రవికృష్ణ, మనీక చిక్కాల, అనూష తదితరులు ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు.


## నవీన్ చంద్ర ‘లెవెన్’ నుంచి ఆండ్రియా జర్మియా పాట



నవీన్ చంద్ర హీరోగా లోకేశ్ అజ్ల్స్ దర్శకత్వంలో రూపొందిన రేసీ ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ ‘లెవెన్’. ఎఆర్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్ పై అజ్మల్ ఖాన్, రేయా హరి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ మూవీని తెలుగు, తమిళ భాషల్లో ఏకకాలంలో రూపొందించారు. ఇప్పటికే విడుదలైన ఈ మూవీ టీజర్‌కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. శ్రుతిహాసన్ పాడిన ‘ది డెవిల్ ఈజ్ వెయిటింగ్’ సాంగ్ సెన్సేషన్ క్రియేట్ చేసింది. తాజాగా మేకర్స్ ఈ మూవీ నుంచి ఇక్కడ రా సాంగ్ రిలీజ్ చేశారు. డి. ఇమ్మాన్ ఈ సాంగ్‌ని ఫుట్ ట్యాపింగ్ డ్యాన్స్ నెంబర్‌గా కంపోజ్ చేశారు. రాకేందు మౌళి రాసిన లిరిక్స్ క్యాచిగా వున్నాయి. ఈ పాటని ఆండ్రియా జెరెమియా పాడటంతో పాటు పెర్ఫార్మ్ చేయడం విశేషం. ఈ సాంగ్ లో ఆండ్రియా డ్యాన్స్ మూమెంట్స్ ఆకట్టుకున్నాయి. సిల నెరంగళిల్ సిల మణిధర్గళ్’ చిత్రంలో నటించిన రేయా హరి కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో ‘విరుమండి’ ఫేమ్ అభిరామి, ‘వత్తికూచి’ ఫేమ్ దిలీపన్, ‘మద్రాస్’ ఫేమ్ రిత్విక కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

## విజయకృష్ణా సిల్వర్ క్రౌన్ అవార్డ్ తీసుకోవడం గర్వంగా ఫీలౌతున్నాను

విజయకృష్ణా సిల్వర్ క్రౌన్ అవార్డ్ తీసుకోవడం చాలా సంతోషంగా వుంది. కృష్ణ రియల్ సూపర్ స్టార్. విజయ నిర్మల ఆడపులి. వారి పేరు మీద ఈ అవార్డ్‌ని తీసుకోవడం గర్వంగా ఫీలౌతున్నాను’అన్నారు బ్లాక్ బస్టర్ డైరెక్టర్ అనిల్ రావిపూడి. శ్రుతిలయ సీల్ వెల్ కార్పోరేషన్- కళాకారుల ఐక్యవేదిక సమక్షంలో ప్రముఖ నటీమణి, దర్శకురాలు విజయ నిర్మల జయంతి సందర్భంగా ప్రముఖ రచయిత దర్శకులు జంధ్యాల 75 సం.ల వజ్రోత్సవ సంచిక ఆవిష్కరణ తో పాటు బ్లాక్ బస్టర్ డైరెక్టర్ అనిల్ రావిపూడికి విజయకృష్ణా సిల్వర్ క్రౌన్ అవార్డ్ 2025ని బహూకరించారు. నవరసరాయ డాక్టర్ నరేష్ వికె సమక్షంలో అత్యంత వైభవంగా జరిగిన ఈ వేడుకకు తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ ముఖ్య అతిథిగా




జహాజరయ్యారు. హీరో మంచు విష్ణు, శివబాలాజీ, పవిత్ర లోకేష్, జంధ్యాల అన్నపూర్ణ, శ్రీలక్ష్మీ, ప్రదీప్, సాయినాథ్ తో పాటు అనేక మంది ప్రముఖులు ఈ వేడుకలో పాల్గొనారు. విజయకృష్ణా సిల్వర్ క్రౌన్ అవార్డ్ గ్రహీత డైరెక్టర్ అనిల్ రావిపూడి మాట్లాడుతూ.. సభకు నమస్కారం. జంధ్యాల పుస్తక ఆవిష్కరణలో పాల్గోవడం చాలా ఆనందంగా వుంది. అలాగే నేను విజయకృష్ణా సిల్వర్ క్రౌన్ అవార్డ్ తీసుకోవడం చాలా సంతోషంగా వుంది. కృష్ణ రియల్ సూపర్ స్టార్. విజయ నిర్మల ఆడపులి. అత్యధిక సినిమాలు తీసిన మహిళా దర్శకురాలిగా రికార్డ్ సృష్టించారు. వారి పేరు మీద ఈ అవార్డ్ ని తీసుకోవడం గర్వంగా ఫీలౌతున్నాను. ఇలాంటి అవార్డ్ నాకు అందించిన నరేష్ ధన్యవాదాలు. నరేష్ గ్రేట్ సన్, వారి అమ్మగారి పేరు మీద ఈ అవార్డ్ ని కొనసాగించడం చాలా ఆనందంగా వుంది. జంధ్యాలకి నేను ఏకలవ్య శిష్యుడిని. ఆయన సినిమాలు చూస్తూ కామెడీ టైమింగ్ నేర్చుకున్నాను. నేను కామెడీ పండిస్తున్నానంటే ఆ క్రెడిట్ జంధ్యాలకి దక్కుతుంది. నవ్వు ద్వారా ప్రజలు దగ్గరైనందుకు గర్వంగా ఫీలౌతున్నాను. వరుస హిట్స్ కొడుతున్నాను. ఇంకా పీక్స్ రాలేదని భావిస్తున్న తరుణంలో 2025 లో సంక్రాంతి వస్తున్నాం లాంటి ఓ హాస్య ప్రధానమైన సినిమాతో దేవుడు ఓ అద్భుతమైన సినిమా ఇచ్చాడు. నరేష్ గ్రేట్ పర్సన్. ఆయనతో సంక్రాంతికి వస్తున్నాం సినిమా చేయడం ఆనందంగా వుంది. మళ్ళీ ఆయనతో కలసి పని చేయాలని కోరుకుంటున్నాను. అందరికీ థాంక్ యూ’అన్నారు.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044